తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం : fb.com/vaartha
PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
6-10-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 247 పేజీలు : 10+4 వెల : 6.50










## బడి పిల్లల భవితకు వరం..
## బలవర్ధకమైన ఉపాహారం..

మరో మానవీయ పథకానికి నేటి నుంచే శ్రీకారం

**1 నుంచి 10వ తరగతి వరకు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని 20 లక్షల మంది పిల్లలకు ఉదయం పూట ఉపాహారం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం**

ప్రియమైన ప్రజలారా..

తెలంగాణ ప్రభుత్వం మీ పిల్లల చదువుతోపాటు, వారి శ్రేయస్సు గురించి చాలా శ్రద్ధ వహిస్తున్నది. 'తొలిమెట్టు', 'ఉన్నతి', 'లక్ష్య' వంటి ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తూ విద్యాశాఖ విద్యాప్రమాణాలను గణనీయంగా మెరుగుపరుస్తున్నది. అద్భుతమైన ఫలితాలను సాధిస్తున్నది. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్, వర్కుబుక్స్, నోట్‌బుక్స్‌ను కూడా అందజేస్తున్నది.

**ఉదయం చక్కని ఉపాహారం..**
**మధ్యాహ్నం సన్నబియ్యం అన్నం..**

తెలంగాణ ప్రభుత్వం కడుపునింపే ప్రభుత్వం. పిల్లల కడుపు నిండితేనే మేధస్సు చురుకుగా ఉంటుంది, చదువు చక్కగా మనసున పడుతుంది. పుష్టికరమైన ఆహారం లభించడం వల్ల వారి శారీరక, మానసిక ఎదుగుదల సక్రమంగా జరుగుతుంది. అందుకనే ప్రభుత్వం బడులలో, హాస్టళ్లలో చదివే విద్యార్థులకు సన్నబియ్యంతో మంచి ఆహారం పెడుతున్నది. ఇప్పుడు దానికి తోడుగా 1వ తరగతి నుంచి, 10వ తరగతి వరకు విద్యార్థులందరికీ ఉదయం బడికి రాగానే పుష్టికరమైన ఉపాహారాన్ని అందిస్తూ.. శక్తిమంతమైన భవిష్యత్ తరాన్ని తయారుచేస్తున్నదని తెలియజేయడానికి నేను ఎంతగానో సంతోషిస్తున్నాను.

**రాష్ట్రంలోని 20 లక్షల మంది పిల్లలకు ప్రయోజనం..**

సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న 20 లక్షల మంది విద్యార్థినీ విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుంది. వారిలో పౌష్టికాహార లోపాలు తొలగిపోవడంతోపాటు, డ్రాపౌట్స్ సమస్యను తగ్గిస్తుంది. పిల్లలకు చదువులో ఏకాగ్రత పెరుగుతుంది. ప్రతి ఉషోదయం వారి అందమైన చిరునవ్వులతో వికసిస్తుంది.

శుభాభినందనలతో...

మీ...

K.Ch

కె.చంద్రశేఖర్‌రావు
ముఖ్యమంత్రి, తెలంగాణ రాష్ట్రం






**పథకం ముఖ్యఉద్దేశాలు**

| పౌష్టికాహారలోపాన్ని నిర్మూలించడం | బడిపిల్లల హాజరును మెరుగుపరచడం | డ్రాపౌట్స్‌ను తగ్గించడం | పిల్లల సామర్థ్యాన్ని మెరుగుపరచడం |
|---|---|---|---|

- విద్య, పంచాయతీరాజ్, మహిళా, శిశుసంక్షేమం, ఆరోగ్యశాఖల సమన్వయం
- మొబైల్ యాప్, ఆన్‌లైన్ సాఫ్ట్‌వేర్ ద్వారా పర్యవేక్షణ, ట్రాకింగ్

విద్యాశాఖ, తెలంగాణ ప్రభుత్వం

**తెలంగాణ ఆచరిస్తున్నది... దేశం అనుసరిస్తున్నది**

జారీ చేసినవారు స్పెషల్ కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం




గురువారం మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో వీరాంగన రాణి విగ్రహానికి నివాళులర్పిస్తున్న ప్రధాని మోదీ

## కేంద్ర విద్యుత్ మంత్రితో ఎపి సిఎం జగన్ భేటీ

**విజయవాడ,అక్టోబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** ఢిల్లీ పర్యటనలో ఉన్న ఏపీ సీఎం జగన్ గురువారం రాత్రి కేంద్ర విద్యుత్తు శాఖా మంత్రి ఆర్కే సింగ్‌ను కలుసుకుఉన్నారు. విద్యుత్తురంగంలో రాష్ట్రంలో తీసుకుని వచ్చిన సంస్కరణలను గురించి సీఎం జగన్ కేంద్ర మంత్రి ఆర్కేసింగ్‌కు వివరించారు. ఆర్డీఎస్ఎస్ రీవ్యాంప్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్‌పై సీఎం జగన్ కేంద్రమంత్రి ఆర్కేసింగ్‌తో సీఎం జగన్ చర్చించారు. ఈ పథకానికి కేంద్రం తగిన రీతిలో నిధులు ఇస్తోందని ఆర్కేసింగ్ తెలిపారు. తెలంగాణా నుంచి రాష్ట్రానికి విద్యుత్తు బకాయిల గురించి సీఎం జగన్ ఆర్కే సింగ్‌తో చర్చించారు. ఈ విషయంలో కేంద్రం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అన్ని విధాలుగా సహకరిస్తోందని కేంద్ర మంత్రి ఆర్కే సింగ్ స్పష్టం చేసారు.

# బిందు సేద్యానికి గ్రహణం

### ప్రోత్సాహం కరవు
### వెనక్కిపోతున్న కేంద్ర నిధులు
### వాటా సొమ్ము విడుదల చేయని ఉద్యాన శాఖ

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో తక్కువ నీటితో పంటలు పండించేందుకు అమలు చేస్తున్న బిందు సేద్యానికి గ్రహణం పట్టింది. ఈ పథకానికి బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ ఏటా నిధులు కేటాయిస్తున్నా తమ వంతు వాటా సొమ్మును విడుదల చేయడంలో ఉద్యాన శాఖ అధికారులు వ్యవహరిస్తున్న తీరుతో కేంద్రం నుండి వచ్చే నిధులు వెనుక్కి పోతున్నాయి. దీంతో తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి సాధించాలనే లక్ష్యంతో చేపట్టిన బిందు సేద్యం రాష్ట్రంలో వెనుకబడిపోతోంది. బిందు సేద్యం నిమిత్తం 2015-16లో 308 కోట్ల రూపాయలు, 2016-17లో 302.50 కోట్ల రూపాయలు, 2017-18లో కేంద్ర ప్రభుత్వ సహకారంతో కలిపి 287.24 కోట్ల రూపాయలను కేటాయించారు. ఇక 2018-19 బడ్జెట్‌లో 127 కోట్ల రూపాయలు, 2020-21లో 600 కోట్ల రూపాయలతో బిందు సేద్యాన్ని అమలు చేయాలని నిర్ణయించినా అధికారుల తీరుతో అది కార్యరూపం దాల్చలేదు. బిందు సేద్యం ద్వారా ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాలు, తెగలకు చెందిన రైతులకు 100 శాతం రాయితీ, వెనుకబడిన తరగతులు, సన్న, చిన్నకారు రైతులకు 90 శాతం రాయితీ, ఇతర రైతులకు 80 శాతం రాయితీని అధికారులు ఇస్తున్నారు. తెలంగాణ ఏర్పాటుకు ముందుకు ఒక ఎకరానికి లక్ష రూపాయల మేర సబ్సిడీ వచ్చేది. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ 10 జిల్లాల్లోకేవలం 12 లక్షల ఎకరాల విస్తీర్ణంలో బిందు సేద్యాన్ని సాగులోకి తీసుకొచ్చింది. గత మూడేళ్లుగా ప్రోత్సాహం లేక బిందు సేద్యం గణనీయంగా తగ్గిపోయింది. తెలంగాణలో గరిష్టంగా 12.5 ఎకరాలకు 6 లక్షల రూపాయల మేర సబ్సిడీ అందించాలని నిర్ణయించారు. దీని కోసం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ నిధులకు తోడుగా నాబార్డ్ నుండి 874 కోట్ల రూపాయలు కలిపి మొత్తం 1,092 కోట్ల రూపాయల వ్యయంతో బిందు సేద్యం పనులు చేయాలని అధికారులు నిర్ణయించినా అది మొక్కుబడిగానే అమలయింది. మరోపక్క కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తున్నా అధికారులు తమ వంతు వాటా సొమ్మును విడుదల చెల్లించకపోవడంతో బిందు సేద్యానికి తీవ్ర విఘాతం ఏర్పడి ఈ పథకం అమలు దాదాపు నిలిచిపోయింది. ఈ మూడు సంవత్సరాల్లో బిందు సేద్యానికి ఇచ్చే సబ్సిడీని అధికారులు పూర్తిగా నిలిపివేశారు. రాష్ట్రంలోని 25 లక్షల ఎకరాలను బిందు, తుంపర సేద్యం కిందకు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నా అది నెరవేర లేదు. తెలంగాణ ఏర్పాటుకు ముందుకు 2003 నుండి 2013 వరకూ మొత్తం 23 జిల్లాల్లో 12 లక్షల ఎకరాల్లో 2,074 కోట్ల రూపాయ ఖర్చుతో డ్రిప్, స్ప్రింక్లర్ విధానంలో సాగు చేశారు. తెలంగాణ ఏర్పడి నప్పటి నుండి ఇప్పటి వరకూ 6.6 లక్షల ఎకరాల్లో బిందు సేద్యం పద్దతిన సాగు చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. రాష్ట్రం మొత్తం మీద 56 లక్షల మంది రైతులు ఉండగా, కేవలం 2.40 లక్షల మంది మాత్రమే బిందు సేద్యం కింద సాగు చేస్తున్నారు. తెలంగాణ ఏర్పడిన తదుపరి 2015-16లో 99,643 ఎకరాలు, 2016-17లో 1,54,956 ఎకరాలు, 2017-18లో 2,23,565 ఎకరాలకు బిందు సేద్యాన్ని విస్తరించారు. అయితే తదుపరి 2018 నుండి బిందు సేద్యం తెలంగాణలో చదికిలపడింది. రాష్ట్రంలో బిందు, తుంపర సేద్యానికి అధికారులు సబ్సిడీని పూర్తిగా నిలిపివేసినట్లు రైతులు చెబుతున్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి తెలతంగాణకు 2019-20 సంవత్సరంలో 294.39 కోట్ల రూపాయలు, 2020-21లో 88 కోట్ల రూపాయలు, 2021-22 సంవత్సరంలో బడ్జెట్‌లో 75 కోట్ల రూపాయలను కేటాయించినా, రాష్ట్రం నుండి తమ వాటా నిధులను అధికారులు విడుదల చేయకపోవడంతో కేంద్ర నిధులు వెనుక్కిపోతున్నాయి.

**SINGAM KUIL VIOLET THURSDAY**
DrawDate on:05/10/23

DAY - SINGAM SERIES Dr No:207
1st Prize Rs.100000/- 947138
2nd Prize Rs.7000/- 43977
3rd Prize Rs.3500/-
08560 19032 24071 27482 29562
37810 63326 67059 69994 88688
4th Prize Rs.200/-
2235 2855 3040 3494 3700 4596 5175
8411 8733 9648
5th Prize Rs.100/-
0832 1037 1643 3541 4732 6570 7266
7978 9419 9931
6th Prize Rs.50/-
0152 2056 3214 4293 6304 7984 9252
0237 2160 3281 4392 6318 8070 9319
0380 2211 3522 4689 6501 8314 9385
0500 2229 3524 4788 6687 8405 9423
0751 2366 3621 5034 6744 8437 9439
0774 2439 3655 5051 6751 8486 9504
0997 2474 3694 5295 6798 8489 9564
1076 2543 3704 5410 7007 8679 9629
1361 2636 3819 5532 7049 8683 9673
1581 2644 3870 5588 7097 8699 9775
1781 2727 3897 5855 7127 8713
1851 2854 3940 6033 7173 8728
1882 2989 3990 6160 7293 8843
1887 3133 4030 6257 7460 8848
1993 3193 4267 6302 7770 9070

DAY - KUIL SERIES Dr No:207
1st Prize Rs.100000/- 615415
2nd Prize Rs.7000/- 90633
3rd Prize Rs.3500/-
10614 19878 24014 55406 59542
59873 71438 89556 91623 97940
4th Prize Rs.200/-
0003 0332 0997 1576 3035 4131 4186
6995 7088 9151
5th Prize Rs.100/-
0031 2555 3925 4216 4518 5631 6763
6990 7272 9350
6th Prize Rs.50/-
0094 1194 2521 3874 6007 7315 9114
0187 1434 2640 3880 6027 7407 9139
0206 1494 2726 3901 6098 7429 9256
0246 1522 2867 3974 6209 7484 9261
0271 1572 3003 4182 6322 7517 9480
0382 1638 3038 4191 6478 7638 9545
0444 1654 3049 4425 6480 7730 9576
0586 1810 3076 4729 6635 7809 9622
0640 1908 3156 4943 6696 8053 9667
0708 1919 3248 4967 6713 8062 9763
0857 1946 3283 5383 6953 8524
0987 2106 3297 5503 7066 8577
1056 2355 3481 5691 7090 8851
1061 2397 3739 5886 7139 8976
1119 2454 3841 5913 7142 9095

**ROSA DEAR PLATINUM THURSDAY**
DrawDate on:05/10/23

DAY - ROSA SERIES Dr No:207
1st Prize Rs.100000/- 821580
2nd Prize Rs.7000/- 13426
3rd Prize Rs.3500/-
06575 09750 10375 32988 35820
41473 66758 72570 78438 96833
4th Prize Rs.200/-
3185 5209 5659 5912 6240 7379 7673
8091 8155 9711
5th Prize Rs.100/-
0029 1150 1859 4859 5075 5097 5207
5418 8411 9518
6th Prize Rs.50/-
0086 1215 2704 3945 5296 6723 9014
0144 1594 2705 4029 5500 6947 9229
0160 1639 2833 4079 5532 6993 9329
0184 1680 2946 4121 5557 7296 9392
0234 1776 2974 4135 5608 7615 9404
0333 1792 2984 4385 5736 7779 9582
0338 1824 3091 4492 5945 7817 9669
0350 1999 3161 4538 5977 7868 9701
0398 2182 3215 4589 5983 7931 9871
0493 2455 3309 4633 6089 8484 9942
0584 2459 3314 4892 6178 8591
0614 2585 3412 4924 6179 8684
0672 2656 3546 5077 6506 8765
0920 2695 3696 5144 6564 8848
1136 2697 3848 5230 6690 8862

DAY - DEAR SERIES Dr No:207
1st Prize Rs.100000/- 154271
2nd Prize Rs.7000/- 23991
3rd Prize Rs.3500/-
12230 20273 39939 51525 52912
53768 55549 60174 72518 86552
4th Prize Rs.200/-
0314 0726 0846 0866 4249 4848 5987
7708 8778 9585
5th Prize Rs.100/-
0315 0883 1628 2311 3788 4370 4609
6715 7810 7860
6th Prize Rs.50/-
0065 2841 3858 5349 6918 7958 8638
0196 3005 3925 5410 6920 8002 8776
0233 3083 3926 5427 6978 8034 8887
0269 3126 3938 5563 7053 8060 8923
0287 3138 4168 5605 7080 8061 9045
0590 3245 4278 5670 7160 8062 9283
0817 3303 4322 5756 7275 8093 9455
1033 3366 4350 5841 7283 8112 9551
1088 3392 4525 5934 7370 8121 9632
1288 3448 4581 6058 7403 8150 9807
1328 3480 4913 6468 7455 8180
1455 3523 4935 6514 7457 8271
2607 3568 4949 6711 7548 8312
2721 3766 5138 6725 7585 8343
2776 3836 5207 6812 7787 8358

**THANGAM VAIRAM GAME THURSDAY**
DrawDate on:05/10/23

DAY - THANGAM SERIES Dr No:207
1st Prize Rs.100000/- 467305
2nd Prize Rs.7000/- 54523
3rd Prize Rs.3500/-
05792 15001 17039 23153 26831
53869 64552 87616 89189 98184
4th Prize Rs.200/-
0433 0461 2384 3236 4918 4919 8137
9095 9372 9963
5th Prize Rs.100/-
0785 1079 1951 2881 3146 3923 6518
6746 6976 7577
6th Prize Rs.50/-
0049 2149 3231 4546 5716 7030 8581
0121 2286 3251 4559 5890 7064 8691
0240 2319 3314 4597 5904 7204 8782
0264 2370 3388 4770 5995 7214 8962
0302 2400 3486 4810 5997 7217 8969
0528 2414 3533 4830 6101 7284 9093
0730 2512 3754 5002 6144 7289 9199
0919 2648 3864 5196 6232 7333 9460
1210 2778 4032 5248 6280 7478 9592
1261 2848 4181 5275 6321 7661 9805
1425 2865 4309 5341 6542 8192
1516 3033 4314 5353 6680 8345
1808 3069 4518 5481 6695 8384
1876 3124 4526 5486 6797 8441
2044 3172 4534 5701 6936 8463

DAY - VAIRAM SERIES Dr No:66
1st Prize Rs.50000/- 214853
2nd Prize Rs.7000/- 23926
3rd Prize Rs.3500/-
04610 12760 22317 23900 27366
42933 49415 63650 74293 83808
4th Prize Rs.200/-
0409 1762 2840 3894 6153 6527 6962
7630 7959 9273
5th Prize Rs.100/-
0105 0554 1749 2039 2697 3506 3971
4015 5009 5018
6th Prize Rs.50/-
0095 1871 3174 4715 6092 7283 8867
0271 1926 3219 5064 6121 7345 9145
0294 1953 3225 5173 6211 7372 9473
0383 2000 3250 5281 6232 7414 9543
0559 2145 3358 5284 6350 7530 9712
0639 2252 3436 5377 6454 7576 9718
0834 2293 3440 5391 6612 7590 9764
0843 2318 3457 5506 6743 7762 9793
0986 2341 3970 5632 6849 8022 9925
1047 2356 4014 5638 6860 8173 9946
1052 2358 4046 5659 6876 8409
1220 2638 4132 5726 7149 8554
1334 2992 4381 5807 7151 8706
1372 3127 4649 5876 7193 8710
1550 3170 4708 5927 7232 8765

**NALLANERAM MANI GAME THURSDAY**
DrawDate on:05/10/23

DAY - NALLANERAM SERIES Dr No:207
1st Prize Rs.50000/- 792313
2nd Prize Rs.7000/- 89201
3rd Prize Rs.3500/-
19333 30665 40794 48320 50643
55326 70578 73433 78661 84760
4th Prize Rs.200/-
0098 0892 3002 3179 3254 7329 8125
8905 9231 9503
5th Prize Rs.100/-
2057 2304 2644 5074 5551 6045 7285
7463 8693 9305
6th Prize Rs.50/-
0005 0867 2666 3794 5404 6883 8339
0047 1090 2671 3807 5485 6985 8622
0117 1121 2941 3856 5623 7046 8738
0145 1263 2985 4114 5699 7188 9137
0199 1267 3017 4210 5747 7189 9374
0220 1518 3104 4332 6008 7277 9385
0297 1643 3231 4455 6084 7284 9459
0384 1883 3248 4519 6329 7370 9468
0391 2002 3256 4546 6396 7386 9605
0410 2131 3284 4634 6549 7629 9772
0493 2153 3352 4880 6600 7806
0531 2163 3418 5136 6676 7862
0635 2476 3449 5138 6691 7954
0810 2532 3563 5335 6705 8254
0861 2607 3726 5392 6723 8327

DAY - MANI SERIES Dr No:66
1st Prize Rs.50000/- 347935
2nd Prize Rs.7000/- 21502
3rd Prize Rs.3500/-
01073 24207 24877 29497 71946
77018 81240 83654 84875 87926
4th Prize Rs.200/-
0035 2669 3606 4100 4519 7761 8544
8600 8729 9100
5th Prize Rs.100/-
0279 0507 1699 3625 4011 4104 4537
5435 7657 8777
6th Prize Rs.50/-
0241 1599 3047 4471 5808 7736 8954
0256 1622 3136 4606 6007 7832 8968
0357 1767 3175 4769 6180 7968 9133
0360 1857 3222 4821 6238 8013 9146
0391 1891 3421 4860 6268 8152 9358
0574 2134 3476 4912 6269 8177 9584
0615 2195 3520 5087 6294 8206 9835
0703 2199 3608 5152 6959 8316 9942
0977 2201 3638 5162 7102 8434 9962
1143 2343 3664 5196 7205 8438 9984
1232 2527 3686 5210 7293 8464
1348 2833 4356 5528 7308 8543
1507 2846 4396 5537 7405 8652
1508 2887 4447 5606 7604 8727
1510 2964 4452 5749 7630 8815

**KUMARAN VISHNU FIRE THURSDAY**
DrawDate on:05/10/23

DAY - KUMARAN SERIES Dr No:207
1st Prize Rs.50000/- 928118
2nd Prize Rs.7000/- 53210
3rd Prize Rs.3500/-
06229 19271 22096 35982 41603
48773 61477 67587 73886 98916
4th Prize Rs.200/-
0208 0290 0479 3039 5064 6167 6283
7671 7999 8665
5th Prize Rs.100/-
0148 1955 2807 5537 5653 5749 6122
7564 8548 8615
6th Prize Rs.50/-
0021 1175 2580 3854 6025 7760 9458
0073 1195 2738 3868 6082 7840 9474
0195 1241 2981 4300 6248 7979 9516
0198 1278 3060 4352 6403 8078 9608
0405 1475 3072 4615 6444 8192 9624
0484 1494 3177 4800 6737 8299 9652
0529 1593 3208 4809 6835 8334 9654
0572 1820 3334 4881 7105 8367 9763
0580 1918 3390 5036 7119 8379 9802
0814 2072 3425 5067 7313 8500 9959
0825 2187 3587 5209 7400 8542
0908 2215 3595 5280 7404 8728
0912 2228 3681 5520 7420 8871
0968 2347 3808 5790 7643 9093
1104 2398 3812 5958 7673 9160

DAY - VISHNU SERIES Dr No:207
1st Prize Rs.50000/- 137549
2nd Prize Rs.7000/- 62406
3rd Prize Rs.3500/-
16280 20091 30042 44614 57553
61031 69806 81138 90274 99968
4th Prize Rs.200/-
0418 2393 3507 6364 6489 7492 8396
8682 9084 9452
5th Prize Rs.100/-
2846 4423 4991 5035 7077 7392 7913
8366 8519 9659
6th Prize Rs.50/-
0211 1764 3148 5128 6515 7397 9142
0533 1856 3251 5266 6688 7548 9202
0554 1994 3431 5313 6802 7673 9362
1023 2019 3477 5444 6840 7733 9504
1091 2028 3553 5456 6849 8318 9580
1145 2083 3608 5595 6887 8410 9676
1177 2111 3886 5756 6915 8525 9699
1218 2151 3925 5880 6916 8635 9791
1257 2168 4062 5895 6921 8672 9972
1370 2381 4146 5932 6967 8721 9989
1382 2550 4207 5998 7063 8809
1463 2691 4314 6001 7166 8851
1530 2727 4693 6204 7286 8880
1639 2817 4826 6233 7383 9000
1720 2932 5104 6366 7394 9031

**SWARNALAXMI LION SILVER THURSDAY**
DrawDate on:05/10/23

SWARNALAXMI SERIES Dr No:207
1st Prize Rs.50000/- 315823
2nd Prize Rs.7000/- 72712
3rd Prize Rs.3500/-
15136 26371 37735 48534 59270
59539 61211 72238 83438 94419
4th Prize Rs.200/-
0069 0164 1360 2889 3134 3217 4439
5055 6440 7577
5th Prize Rs.100/-
0484 1623 3635 5092 7383 7805 8598
8710 9115 9402
6th Prize Rs.50/-
0017 1784 3189 4151 6165 7711 8957
0318 1800 3202 4169 6307 7745 9166
0346 1842 3259 4186 6699 7770 9201
0564 1866 3433 4225 6728 7823 9251
0579 1981 3489 4408 6764 7956 9600
0637 1997 3559 4586 6800 8007 9660
0826 2031 3579 4864 6880 8220 9662
0866 2128 3588 4949 6888 8236 9756
0945 2205 3678 5027 7063 8431 9814
0950 2486 3760 5160 7326 8442 9844
1158 2636 3793 5345 7339 8608
1193 2685 3856 5398 7395 8682
1389 2741 3882 5594 7464 8816
1487 2995 4031 5602 7603 8820
1779 3029 4076 6131 7685 8918

DAY - LION SERIES Dr No:66
1st Prize Rs.50000/- 836202
2nd Prize Rs.7000/- 14895
3rd Prize Rs.3500/-
14448 25782 36522 47560 58435
58887 69938 71565 82544 93108
4th Prize Rs.200/-
0570 0675 3335 3662 4585 4636 5381
6083 7661 7841
5th Prize Rs.100/-
0638 1431 1444 1826 4867 5139 6827
7058 8549 9934
6th Prize Rs.50/-
0112 1238 3147 4361 6860 7811 8769
0137 1270 3396 4573 6861 7822 8788
0140 1580 3434 4651 6877 7840 8907
0283 1587 3532 4707 7119 7938 9207
0299 1685 3651 4804 7129 7984 9245
0334 1726 3691 4863 7150 8017 9417
0410 1878 3854 4916 7166 8047 9500
0594 2042 3906 5124 7345 8124 9715
0614 2171 3907 5163 7440 8203 9735
0679 2208 4001 5201 7553 8364 9759
0765 2220 4029 5238 7663 8392
0769 2369 4129 6283 7720 8399
0810 2524 4133 6471 7724 8641
1121 2845 4339 6674 7731 8683
1155 3099 4344 6724 7745 8752

# ప్రలోభాలపై గట్టి నిఘా

>> వివరించారు. వీటిని ఏకపక్షంగా తొలగించలేదని, ఫామ్ అందిన తర్వాతే తొలిగించినట్లు స్పష్టం చేశారు. బుధవారం రాష్ట్ర వ్యాప్త ఓటర్ల జాబితాను విడుదల చేసినట్లు వెల్లడించారు. సమాజంలోని అన్ని వర్గాలను ఓటింగ్‌లో భాగస్వామ్యం చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో యువ ఓటర్ల సంఖ్య 8లక్షలు దాటడం ప్రశంసనీయమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నాలుగు గిరిజన తెగల్లో నూరు శాతం ఓటర్లు నమోదు జరిగిందని కేంద్ర ఎన్నికల కమిషనర్ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం పోలీస్ స్టేషన్లు 35,356 ఉన్నాయని, సగటున ఒక్కో పోలింగ్ స్టేషన్ పరిధిలో ఓటర్ల సంఖ్య 897గా ఉన్నట్లు తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో అన్ని పార్టీల ప్రజాప్రతినిధులతో సమావేశమయ్యారని... ఎన్నికల్లో ధనం,మద్యం ప్రభావంపై కొన్ని పార్టీలు ఆందోళన వెలిబుచ్చాయన్నారు. ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగినట్లు అనుమానం వ్యక్తం చేశాయన్నారు. అర్బన్ ఏరియాలో మైక్రో అబ్జర్వర్లను పెట్టాలని కోరారని, అన్నింటిని పరిశీలించి తగు నిర్ణయాలు తీసుకుంటామన్నారు.

జూలై తర్వాత దరఖాస్తు చేసుకున్న 2.21 లక్షల యువతకు ఓటు హక్కు కల్పించినట్లు తెలిపారు. 18-19 ఏళ్ల యువ మహిళా ఓటర్లు 3.45 లక్షల మంది ఉన్నారని, 66 నియోజకవర్గాల్లో పురుషుల కంటే స్త్రీ ఓటర్లే ఎక్కువ సంఖ్యలో ఉన్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో ఎన్నికలు స్వేచ్ఛగా, పారదర్శకంగా జరిపేందుకు ఈసీ చిత్తశుద్ధితో ఉన్నట్లు రాజీవ్‌కుమార్ స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు తమ ఓటు హక్కును అధిక సంఖ్యలో వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. డబ్బు పంపిణీ, మద్యం,కానుకల ప్రభావంపై స్పెషల్ రాడార్ ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నికల వేళ అధికారులు పటిష్ఠంగా పని చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. డబ్బులు పంచేవారిపై చట్టపరంగా చర్యలు తీసుకోనున్నట్లు ఎన్నికల కమిషనర్ హెచ్చరించారు. ఇటీవలి ఉప ఎన్నికల్లో డబ్బు కోసం ఓటర్లు ధర్నా చేసిన అంశం తమ దృష్టికి వచ్చినట్లు గుర్తు చేశారు. ఎన్నికల వేళ అక్రమాలపై ఫిర్యాదు స్వీకరణ కోసం సీ విజిల్ యాప్ అందుబాటులోకి తేనున్నట్ల పేర్కొన్నారు. ఫిర్యాదు అందిన 100 నిమిషాల్లో చర్యలు తీసుకునేలా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పౌరులకు ఎలాంటి అక్రమాలు దృష్టికి వచ్చినా ఫిర్యాదు చేయవచ్చని రాజీవ్‌కుమార్ స్పష్టం చేశారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంటాయని, ఓటర్లకు సాయం చేసేందుకు ఓటర్ హెల్ప్ లైన్ యాప్ అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. తప్పుడు అఫిడవిట్‌ల విషయంలో చట్ట ప్రకారం ముందుకెళ్లనున్నట్లు వెల్లడించారు. అభ్యర్థుల పూర్తి అఫిడవిట్‌ను వెబ్‌సైట్‌లో పొందుపరుచనున్నట్లు పేర్కొన్నారు. అన్ని అంశాలకు సంబంధించి న్యాయపరంగా ముందుకు వెళ్లన్నుట్లు స్పష్టం చేశారు.

119 సెగ్మెంట్లలో 88 జనరల్,ఎస్టీ-12,ఎస్సీ-19 ఉన్నాయని తెలిపారు. 80 ఏళ్లకు పైబడిన వాళ్ల 4.43లక్షలు,100 ఏళ్లకు పైబడిన వాళ్ల 7,689 మంది ఉన్నారని రాజీవ్‌కుమార్ వివరించారు. ఈసారి 8.11 లక్షల మొదటిసారి ఓటర్స్‌ను నమోదు చేశామని ఆయన పేర్కొన్నారు. యువత-మహిళా ఓట్లను పెంచేందుకు ఎంతగానో కృషి చేశామని... సక్సెస్ అయ్యామని పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణ సంసిద్ధత కోసం ప్రక్రియను ఎంతో పారదర్శకంగా జరిగిందని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయ పార్టీలతో దాదాపు వెయ్యి సమావేశాలు నిర్వహించామని, థర్డ్ జెండర్స్‌లో సమావేశాలు పెట్టామని ఆయన వెల్లడించారు. సువిధ పోర్టల్ ప్రతీ అభ్యర్థి డౌన్‌లోడ్ చేసుకోవాలని, సమాచారం తెలుసుకోవచ్చునని తెలిపారు. కెవైసి అంటే నో యువర్ క్యాండేట్ క్రిమినల్ బ్యాగ్రౌండ్ చెక్ చేసుకోవచ్చునని చెప్పారు.ఓటుకు నోటు అనేది ఒకటి ఇవ్వడం... మరొకటి తీసుకోవడం అని, ఓటుకు నగదు పంపిణీ ఎక్కువ సంఖ్యలో జరుగుతున్నట్లు మా దృష్టికి వచ్చిందని, రాబోయే ఎన్నికల్లో పటిష్టమైన నిఘా పెడుతున్నామన్నారు. చెక్ పోస్ట్‌ల దగ్గర పటిష్టమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేశామని, బార్డర్‌లో 89 చెక్ పోస్టులు, మొదటిసారి ఫారెస్ట్ చెక్‌పోస్టులు కూడా ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. మొత్తం 148 చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామని, ప్రతీ చెక్ పోస్ట్ వద్ద సీసీ టీవీలు ఏర్పాటు చేశామని వివరించారు. అక్రమంగా నగదు-మద్యం సరఫరా చేస్తే కఠినమైన చర్యలు ఉంటాయని, అన్‌లైన్‌లో నగదు బదిలీలపై ఈసీ నిఘా ఉంటుందని తెలిపారు. ఎలిప్యాడ్స్,ఎయిర్‌పోర్ట్స్‌లో ప్రత్యేక నిఘా ఉంటుందని, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు ప్రతీవారానికి ఒకసారి రిపోర్ట్ చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ఆరోపణలు (ఫిర్యాదులు) వచ్చిన ప్రతి నాయకులు సమాధానం చెప్పాలని ఆయన పేర్కొన్నారు. పత్రికా ప్రకటనలు,సోషల్ మీడియాలో నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.



ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్‌లో గురువారం స్టేట్‌లెవల్ యూత్ ఫెస్టివల్‌ను ప్రారంభించిన అనంతరం అక్కడి గిరిజనులతో కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్

## బిఆర్‌ఎస్‌కు రేఖానాయక్ గుడ్‌బై!

>> మారుతారని ప్రచారం జరుగుతోంది. ఆమె కాంగ్రెస్‌లో చేరుతారని, కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం ప్రయత్నించినట్లు వార్తలొచ్చాయి. అయితే టికెట్‌పై హస్తం పార్టీ స్పష్టత ఇవ్వకపోవడంతో ఆమె చేరిక ఆగిపోయినట్లు సమాచారం. ఈ క్రమంలో ఖానాపూర్ నియోజకవర్గంలో ఇండిపెండెంట్‌గా బరిలోకి దిగుతానని ప్రకటించారు. బీఆర్ఎస్ నుంచి టికెట్ రాకపోవడంతో బీఆర్ఎస్ రెబల్ లేదా ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తానని గతంలోనే రేఖానాయక్ చెప్పడం జరిగింది. ఎస్టీ రిజర్వ్ స్థానమైన ఖానాపూర్ నియోజకవర్గానికి గత 9 సంవత్సరాలుగా బీఆర్ఎస్ నేత అజ్మీర రేఖానాయక్ ప్రాతినిధ్యం వహించారు. 2009 రాజకీయ అరంగేట్రం చేసిన ఆమె కాంగ్రెస్ తరపున ఆసిఫాబాద్ జడ్పిటిసిగా విజయం సాధించారు. 2013లో బీఆర్ఎస్‌లో చేరారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో ఖానాపూర్ నుంచి పోటీచేసి టీడీపీ అభ్యర్థి రితేష్ రాథోడ్‌పై 30 వేల ఓట్ల మెజార్టీతో గెలిచారు. 2019 ఎన్నికల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థి రమేష్ రాథోడ్‌పై 24,300 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

## ప్రభుత్వ బడుల్లో నేటినుంచి అల్పాహార పథకం

>> తరగతి నుంచి 8వ తరగతి వరకే అమలు చేస్తుండగా.. రాష్ట్రంలో మాత్రం 9, 10 తరగతుతలకు కూడా అందజేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. ఇందు కోసం అదనంగా రూ. 137 కోట్లు ఖర్చు అవుతుందని తెలిపారు. ఐరన్, సూక్ష్మ పోషకాలతో కూడిన ఆహారాన్ని అందజేయడంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు రూ. 32 కోట్లు వెచ్చించి రాగి జావను అందించడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

## స్టాఫ్ నర్సు కాదు.. నర్సింగ్ ఆఫీసర్

>> యధాతథంగా ఉంచటం జరిగింది. కాగా ప్రభుత్వ నర్సింగ్ సిబ్బందికి వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు శుభాకాంక్షలు తెలిపారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు నర్సింగ్ సిబ్బంది గౌరవాన్ని మరింత పెంచేలా పోస్టుల పేర్లు ఉన్నతీకరిస్తూ తెలంగాణ ప్రభుత్వం గొప్ప నిర్ణయం తీసుకుందన్నారు. ప్రేమ, ఆప్యాయతతో కూడిన వైద్య, సేవలు ప్రజలకు అందించి ప్రభుత్వ ఆసుపత్రులపై ఉన్న నమ్మకాన్ని మరింత పెంపొందించాలని ఆకాంక్షిస్తున్నట్టు మంత్రి తెలిపారు.

## రాష్ట్రానికి పదేళ్లుగా అన్యాయమే

>> నియామకాల విషయంలో తెలంగాణ యువతకు వెన్నుపోటు పొడిచారన్నారు. కృష్ణా వాటర్ ట్రిబ్యునల్‌కు సంబంధించి ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం తరుపున వాదనలు వినిపించి ప్రజలకు న్యాయం చేయాలన్నారు. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తయిపోయి, పొలాలు సస్యశ్యామలైనట్లు బిఆర్ఎస్ ప్రభుత్వం నగరంలో హోర్డింగ్‌లో ప్రచారం చేసుకుంటుందన్నారు. రూ.35వేల కోట్లతో ప్రాజెక్టును పూర్తిచేస్తామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం చేతగానితనం వల్ల రూ.50 వేల కోట్లకు అంచనా వ్యయం పెరిగింది. శుక్రవారం ఘట్‌కేసర్‌లో బిజెపి కౌన్సిల్ సమావేశాలు జరుగుతాయని, ఈసమావేశాని కి 1000 మంది ముఖ్యనాయకులు హాజరు అవుతారన్నారు. జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా సమావేశాల నున ప్రారంభిస్తారన్నారు. పార్టీ కమిటీలు, ఇతర ముఖ్యవిషయాలపై దిశానిర్దేశనం చేయనున్నట్లుతెలిపారు. చర్చలతో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కార్యచరణ ప్రణాళికలు రూపొందించుకుంటామన్నారు. అదేవిధంగా ఈనెల 10వ తేదిన హోంమంత్రి అమిత్ షా ఆదిలాబాద్‌లో బహిరంగ సభలో పాల్గొంటారన్నారు.

## సమాచార శాఖలో 88 పోస్టుల భర్తీకి ఆదేశాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్5:** రాష్ట్రంలోని నిరుద్యోగులకు గుడ్‌న్యూస్... తెలంగాణలోని సమాచార,పౌరసంబంధాల శాఖలో భారీ ఎత్తున పోస్టుల భర్తీకి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి ప్రత్యేక చొరవతో సమాచార శాఖలో 88 పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయా పోస్టులను పొరుగు సేవల(ఔట్ సోర్సింగ్) పద్దతిలో నియమించాలని నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రతి జిల్లాకు ఒక సహాయక పౌర సంబంధాల నియామకం చేపట్టాలని నిర్ణయించారు. అలాగే ప్రతి జిల్లాలో ఇద్దరు పబ్లిసిటీ అసిస్టెంట్లను నియమించాలని నిర్ణయించినట్లు ఆర్థిఖ శాఖ తన నోటిఫికేషన్‌లో పేర్కొంది. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత సమాచార పౌరసంబంధాల శాఖలో పోస్టుల భర్తీచేయడం ఇదే తొలిసారి.

## వారం - వర్జ్యం

తేది : 06-10-2023, శుక్రవారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం, భాద్రపద మాసం, దక్షిణాయనం, వర్షఋతువు, బహుళపక్షం
సప్తమి ఉ.6.35, ఆరుద్ర రా.9.31, వర్జ్యం లేదు. దు.ఉ.8.21-9.09, 2)మ.12.19-1.06
శుభసమయం - లేదు, హస్త కార్తె
రాహుకాలం-ఉ.10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** వృత్తి,ఉద్యోగ వ్యాపారాల పరంగా సందర్భోచితమైన నిర్ణయాలు తీసుకుని లాభపడతారు.

**వృషభం:** కుటుంబ వాతావరణం ఉత్సాహ పూరితంగా ఉంటుంది. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి.

**మిథునం:** దేవాలయ సందర్శనం చేసుకుంటారు. కార్యాలయంలో అధికారుల మెప్పు పొందుతారు.

**కర్కాటకం:** వ్యాపార లావాదేవీలు బాగుంటాయి. పొదుపు పథకాలు ముందడుగులో ఉంటాయి.

**సింహం:** ఓర్పు సహనం అధికంగా కలిగి ఉంటారు. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**కన్య:** సంవృద్ధికరమైన ఆర్థికవనరులు సంతోషానికి కారణం అవుతాయి.

**తుల:** కార్యాలయంలో మీ ప్రతిపాదనలను ఏకగ్రీవంగా ఆమోదగిస్తారు. వస్తులాభం.

**వృశ్చికం:** బ్యాంకు లావాదేవీలు పరిశీలించుకుంటారు. సంతృప్తి పడతారు. హోదా పెరుగుతుంది.

**ధనుస్సు:** దీర్ఘకాలిక ఆశయాలను నెరవేర్చుకొనడానికి కీలక స్థానాలలో ఉన్న వ్యక్తులతో సంభాషణలు సాగిస్తారు.

**మకరం:** సంతాన పురోగతి బాగుంటుంది. క్రమశిక్షణకు ప్రాధాన్యతనిస్తారు.

**కుంభం:** ఏ పనిని చేపట్టినా విజయవంతంగా పూర్తి చేస్తారు. ఆర్థికంగా బాగుంటుంది.

**మీనం:** సంఘంలో మీకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకుంటారు. చెల్లింపుల విషయంలో మెలకువ అవసరం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## సాహిత్య నోబెల్ విజేత నార్వే రచయిత జాన్ ఫోస్సే

>> కథలు, కవిత్వాలు, చిన్నారుల పుస్తకాలను రచించారు. ముఖ్యంగా తన గద్యాలతో ప్రపంచవ్యాప్తంగా పేరుతెచ్చుకున్న ఫోసె.. తన రచనల్లో ఎక్కువగా మానవ జీవన స్థితిగతులను ప్రస్తావించారు. మన వ్యక్తిగత జీవితాల్లో జరిగే రోజువారీ సంఘటనలను స్ఫూర్తిగా తీసుకుని గద్యాలు, నాటకాలు రాస్తుంటారు.

## సిక్కిం వరదలో నిజామాబాద్ జవాన్ గల్లంతు

>> వరదలు సంభవించడంతో బుధవారం సహాయకచర్యల కోసం పశ్చిమ బెంగాల్ కోల్‌కత్తా బేస్ క్యాంపు సైనికులను భారత ప్రభుత్వం తరలించింది. అందులో భాగంగా గంగాప్రసాద్ చైనా సరిహద్దుల్లో సహాయక చర్యలల్లో పాల్గొన్నారు. వరద సహాయక చర్యలు ముగించుకొని తిరుగుప్రయాణమైన గంగా ప్రసాద్ బృందం సిక్కింలో నది పరివాహక ప్రాంతంలో బసచేశారు. భారీ వర్షంతో ఆకస్మిగా వరదలు రావడంతో 23 మంది సైనిక బృందం నీటిలోకొట్టుకు పోయింది. ఈ విషయం తెలియడంతో బోధన్ ఎమ్మెల్యే షకీల్ కుటుంబం విమానంలో సిక్కిం వెళ్ళడానికి ప్రత్యేక విమానం స్వంత ఖర్చులతో ఏర్పాటు చేశారు. గంగా ప్రసాద్‌కు భార్య శిరీష, కుమారులు హర్ష06, ఆధిత్య03 సంతానం ఉంది.

కోల్‌కత్తాలో కుటుంబంతో ఈ జవాన్ నివాసం వుంటున్నారు. జవాన్ తండ్రి కాశీరాం, తల్లి సారుబాయి కుమ్మనపల్లిలో నివాసం వుంటున్నారు. గంగాప్రసాద్ మృతి చెందాడని తెలియడంతో గ్రామంలో విషాదం నెలకొంది. గంగాప్రసాద్ లాన్స్ నాయక్ ర్యాంకులో విధులు నిర్వహిస్తున్నారు. గంగాప్రసాద్ గల్లంతు అయిన విషయంలో తెలియడంతో గ్రామస్తులు ఆయన క్షేమంగా రావాలని పూజలు చేశారు. అయినా దేవుడు వారి పూజలు స్వీకరించి దీవించలేదు. కుటుంబంను ఆదుకోవాలని బంధువులు కోరారు.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

చిట్‌ఫండ్ కంపెనీల్లో ఐటి సోదాలు 7లో
నేడు బిజెపి నేతల కీలక సమావేశం 9లో

epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం fb.com/vaartha
PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
6-10-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 247 పేజీలు : 10+4 వెల : 6.50

## సాహిత్య నోబెల్ విజేత నార్వే రచయిత జాన్ ఫోస్సే



**స్టాక్‌హోం, అక్టోబరు 5:** ప్రపంచంలోనే ప్రతిష్ఠాత్మంగా భావించే నోబెల్ పురస్కారాల ప్రకటన కొనసాగుతోంది. తాజాగా సాహిత్యం కేటగిరిలో 2023 సంవత్సరానికి నోబెల్ బహుమతిని గురువారం ప్రకటించారు. నార్వేకు చెందిన రచయిత జాన్ ఫోసెను ఈ యేడాది సాహిత్య నోబెల్ అవార్డు వరించింది. ఇక, ఇప్పటికే రసాయన శాస్త్రం, భౌతిక, వైద్య రంగాల్లో నోబెల్ అవార్డులను ప్రకటించారు. తాజాగా సాహిత్యంలో నోబెల్ ప్రకటించారు. శాంతి కేటగిరిలో నోబెల్ ప్రకటించాల్సి ఉంది. రచయిత జాన్ ఫోసె రాసిన వినూత్న నాటకాలు, గద్యాలు.. మాటల్లో చెప్పలేని ఎన్నోఅంశాలకు గళంగా మారాయని స్వీడిష్ అకాడమీ తెలి పింది. జాన్ ఒలావ్ ఫోస్సే 1959లో నార్వేలో హేగ్ సండ్ ప్రాంతంలో జన్మించారు. ఏడేళ్ల వయస్సులో ఘోర రోడ్డుప్రమాదానికి గురై మరణం అంచుల వరకు వెళ్లొచ్చారు. రచయితగా మారేందుకు ఈ ఘటన ఆయనకు స్ఫూర్తిగా నిలిచిందని అంటారు.సాహిత్యంపై ఆసక్తిపెంచుకున్న ఆయన లిటరేచర్ లెఓ పట్టా పొందారు. 1983లో ఆయనో రెడ్, బ్లాక్' పేరుతో తొలి నవల రాశారు. ఆ తర్వాత అనేక నాటకాలు, చిన్న ≫2

# ప్రలోభాలపై గట్టి నిఘా

### డబ్బు పంపిణీ, మద్యం, కానుకల ప్రభావంపై స్పెషల్ రాడార్
### ఫామ్ అందిన తర్వాతే రెండేళ్లలో 22 లక్షలకు పైగా ఓట్లు తొలగింపు
### తెలంగాణలో స్త్రీ, పురుష ఓటర్లు దాదాపు సమానం
### 80 యేళ్లు దాటిన వృద్ధులకు ఇంటి నుంచి ఓటు అవకాశం
### ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు
### మీడియాతో కేంద్ర చీఫ్ ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్




గురువారం హైదరాబాద్‌లో మీడియాతో కేంద్ర చీఫ్ ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్, తదితరులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్5:** తెలంగాణలో స్త్రీ,పురుష ఓటర్లు దాదాపు సమానంగా ఉండటం శుభ పరిణామమని కేంద్ర ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్ పేర్కొన్నారు.తెలంగాణలో తొలిసారిగా 80 ఏళ్లు దాటిన వృద్ధులకు ఇంటి నుంచే ఓటు వేసే అవకాశం కల్పిస్తున్నట్లు స్పష్టం చేశారు. మొదటిసారి తెలంగాణలో వృద్ధులు ఇంటి వద్దే ఓటు వేయడానికి ఫామ్ 12డి ఏర్పాటు చేస్తున్నామన్నారు. దివ్యాంగులకోసం ప్రత్యేకవాహనాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. తెలంగాణలో త్వరలో నిర్వహించబోయే అసెంబ్లీ ఎన్నికల సన్నాహక సమీక్షకు వచ్చిన కేంద్ర ఎన్నికల సంఘం పర్యటన ముగిసింది. ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల కమిషనర్ మూడు రోజుల పాటు జరిపిన సమీక్షల వివరాలను గురువారం మీడియాకు వెల్లడించారు. ఈ సందర్భంగా ఇతర కమిషనర్లు కూడా పాల్గొన్నారు. యంగ్‌స్టేట్ తెలంగాణ అని, తెలంగాణ రాష్ట్రానికి ఎంతో ప్రాధాన్యత ఉందని, హైదరాబాద్ మినీ ఇండియాలాగ ఉంటుందని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల సన్నద్ధతలో భాగంగా అన్ని పార్టీల ప్రతినిధులతో సమావేశమయ్యామని తెలిపారు. ఎన్నికల్లో డబ్బు,మద్యం ప్రభావంపై కొన్ని పార్టీలు ఆందోళన వెలిబుచ్చాయని, ఓటర్ల జాబితాలో అవకతవకలు జరగొచ్చని కొన్ని పార్టీలు ఆందోళన చెందాయని పేర్కొన్నారు. బుధవారం ఓటర్ల తుది జాబితా కూడా వెల్లడించామని వివరించారు. తెలంగాణలో గడిచిన రెండేళ్లలో 22లక్షలకుపైగా ఓట్లను తొలగించినట్లు సీఈసీ రాజీవ్‌కుమార్ ≫2

# 4 కార్పొరేషన్లకు కొత్త చైర్మన్లు

### ఆర్టీసీకి ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి
### రైతుబంధు సమితికి తాటికొండ రాజయ్య
### ఎంబిసి కార్పొరేషన్‌కు నందికంటి శ్రీధర్
### మిషన్ భగీరథ వైస్ చైర్మన్‌గా వెంకటేశ్ గుప్తా


ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి


టి. రాజయ్య


వెంకటేశ్ గుప్తా


నందికంటి శ్రీధర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబర్5:** అసెంబ్లీ టిక్కెట్ల ఖరారు సందర్భంగా సిట్టింగ్ ఎమ్మెల్యేలు పలువురు టిక్కెట్లు కోల్పవడంతో వారిని ఓదార్చే పనిలో బిఆర్ఎస్ అధిష్ఠానం నిమగ్నమైంది. నేతల మధ్య సయోధ్య కుదుర్చడంతో పాటు అలిగిన సిట్టింగ్‌లకు నామినేట్ పదవులు ఇవ్వడం ద్వారా రాజీ ఫార్ములాను ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అనుసరించారు. ఈ మేరకు గురువారం రాత్రి రాష్ట్రంలో మరో నాలుగు కార్పొరేషన్లకు చైర్మన్లను నియామకం చేశారు. సిఎం కెసిఆర్ నిర్ణయం మేరకు తెలంగాణ రైతుబంధు సమితి చైర్మన్‌గా ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య నియమితులయ్యారు. స్టేషన్‌ఘన్‌పూర్ టిక్కెట్ తనకు ఇవ్వనందుకు తీవ్ర మనోవేదనకు గురయ్యారు. టికెట్ పొందిన కడియం శ్రీహరిపై వ్యక్తిగత విమర్శలు చేశారు. దీంతో మంత్రి కెటిఆర్ వారిని పిలిచి రాజీ కుదిర్చారు. అయినా రాజయ్య చల్లారలేదు. దీంతో సిఎం కెసిఆర్ ఆయన్ను బుజ్జగించేందుకు రైతుబంధు సమితి చైర్మన్ పదవిని ఇచ్చారు. జనగామలో కూడా ఇదే పరిస్థితి ఏర్పడింది. అక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డికి టికెట్ ఇవ్వకుండా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి టికెట్ ఇచ్చేందుకు అధిష్ఠానం మొగ్గు చూపడంతో నియోజకవర్గంలో గందరగోళ పరిస్థితి నెలకొంది.దీంతో సిఎం కెసిఆర్ రంగంలోకి దిగి టిఎస్ ఆర్టీసి చైర్మన్‌గా జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిని నియామకం చేసి పరిస్థితిని సర్దుబాటు చేశారు. పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్న ఉప్పల వెంకటేశ్ గుప్తాకు మిషన్ భగీరథ వైస్ చైర్మన్ పదవిని ఇచ్చారు. కాంగ్రెస్ నుంచి వచ్చి బిఆర్ఎస్‌లో చేరిన నందికంటి శ్రీధర్‌ను ఎంబీసి కార్పొరేషన్ చైర్మన్‌గా నియామకం చేశారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఉత్తర్వులో పేర్కొన మేరకు వీరి పదవీకాలం రెండేళ్ల పాటు ఉండనుంది. ఇదిలా ఉండగా, జనగామ బిఆర్ఎస్ అభ్యర్థిగా పల్లా రాజేశ్వరరెడ్డిని ఖరారు చేసినట్లు సమాచారం. నర్సాపూర్ టికెట్ వివాదం కూడా సిఎం కెసిఆర్ తాజాగా పరిష్కరించినట్లు సమాచారం. అక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి టికెట్ ఇవ్వకుండా మాజీ మంత్రి మహిళా కమిషన్ చైర్మన్ సునీతా లక్ష్మారెడ్డికే టిక్కెట్ ఖాయమైనట్లు తెలుస్తోంది. కాగా,మెదక్ జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి బిఆర్ఎస్‌లో చేరనున్నారు. తిరుపతిరెడ్డిని బిఆర్ఎస్‌లోకి ఆహ్వానించేందుకు ఆయన నివాసానికి మంత్రి హరీశ్‌రావు స్వయంగా వెళ్లారని సమాచారం. తిరుపతిరెడ్డి అక్టోబర్ 1న కాంగ్రెస్‌కు రాజీనామా చేశారు.



## 10న ఆదిలాబాద్‌కు అమిత్ షా

**హైదరాబాద్, అక్టోబరు 5 ప్రభాతవార్త:** ప్రధాన మంత్రి నరేంద్రమోడి పర్యటనలతో రాష్ట్ర నేతల్లో జోష్ కనిపిస్తుంది. ఆ జోష్‌ను అలాగే కొనసాగించేందుకు నేతలు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. అందులో భాగంగానే ప్రధాన పర్యటన పూర్తికాగానే రాష్ట్రానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాష్ట్రానికి వస్తున్నారు. ఈనెల 10వ తేదిన ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించనున్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడి పాలమూరు సభలో పసుపు బోర్డు, గిరిజన యూనివర్సిటీల ప్రకటనలను తమకు అనుకూలంగా మార్చుకునేందుకు నేతలు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. అంతేకాకుండా ప్రధాని మోడీ కెసిఆర్ కుటుంబాన్ని టార్గెట్ చేయడంతో నేతల్లో ఉత్సాహం మొదలైంది. అందులో భాగంగానే ఈనెల 10వ ఆదిలాబాద్ భారీ బహిరంగ సభను భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు.

## ప్రభుత్వ బడుల్లో నేటినుంచి అల్పాహార పథకం

### రావిర్యాలలో ప్రారంభించనున్న మంత్రి హరీష్
### 23 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి: మంత్రి సబిత



**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా అల్పాహారాన్ని (బ్రేక్ ఫాస్ట్)ను అందించేందుకు ఉద్దేశించిన ముఖ్యమంత్రి అల్పాహారం పథకను నేడు(శుక్రవారం) లాంఛనంగా ప్రారంభించనున్నట్టు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలోని ప్రతినియోజకవర్గంలో ఒక పాఠశాలలో శుక్రవారం ఈ కార్యక్రమాన్ని మంత్రులు, శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు ప్రారంభిస్తారని మంత్రి తెలిపారు. మిగిలిన పాఠశాలల్లో దసరా సెలవులు పూర్తికాగానే ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు మంత్రిస్పష్టంచేశారు. ఇందుకోసం పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను పెంపొందిస్తున్నట్టు మంత్రి తెలిపారు. పథకం అమలు తీరును పర్యవేక్షించే బాధ్యతలను పట్టణప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్లకు, గ్రామీణ ప్రాంతాల్లో అదనపు జిల్లా కలెక్టర్లకు అప్పగిస్తున్నట్టు చెప్పారు. విద్యాశాఖ, పంచాయతీరాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖలు సమన్వయంతో పనిచేసి ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తామని మంత్రి పేర్కొన్నారు. 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులందరికీ అల్పాహారాన్ని అందించనున్నామని తెలిపారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంతోపాటు డ్రాపౌట్లను తగ్గించడం, హాజరు శాతాన్ని పెంచడంతోపాటు పిల్లలకు చదువు పట్ల శ్రద్ధ కలిగించేందుకు ఈ పథకం ఉపయోగపడుతుందని భావిస్తున్నట్టు మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని 27,147 ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో సుమారు 23 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం కలగనుందని తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా ఖర్చు చేస్తున్నామని వెల్లడించారు. దేశంలోనే ఎక్కడలేని విధంగా మధ్యాహ్న భోజన పథకంలో సన్నబియ్యంతో కూడిన భోజనం, వారానికి మూడు గుడ్లను అందజేయడం జరుగుతున్నదని, సన్నబియ్యం కోసం రూ. 187 కోట్లు, గుడ్ల కోసం రూ. 120 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా భరిస్తున్నదని తెలిపారు. దేశంలో మధ్యాహ్నభోజన పథకానికి 1వ ≫2



## కృష్ణ నీరు అక్రమంగా తరలిస్తున్న ఎపి

### కృష్ణానది యాజమాన్య బోర్డుకు తెలంగాణ ఇఎన్‌సి ఫిర్యాదు
### సీమ ఎత్తిపోతలు నిర్మాణానికి ట్రిబ్యునల్ ఆదేశాలు ధిక్కరించిందని ఆరోపణ

**హైదరాబాద్, అక్టోబర్5,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా రాయలసీమ ఎత్తిపోతల పథకం నేషనల్ గ్రీన్ ట్రిబ్యూనల్ ఆదేశాలను ధిక్కరిస్తూ చేస్తున్నదని తెలంగాణ ప్రభుత్వం కృష్ణా నది యాజమాన్యం బోర్డు చైర్మన్‌కు ఫిర్యాదు చేసింది. తెలంగాణ నీటిపారుదల ఈఎన్‌సి మురళీధర్ లేఖలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మొండివైఖరి వివరిస్తూ కృష్ణానది యాజమాన్య బోర్డుకు లేఖను రాశారు.కృష్ణా బేసిన్ వెలుపలకు నీటిని తరలించే పనులు ఆంధ్రప్రదేశ్ చేపడుతున్నదని ఆయన ఆరోపించారు. 59 టిఎంసిల నీరు కావేరి,పెన్నా బేసిన్‌లకు తరలించే ప్రయత్నం చేస్తున్నారని ఈ ఎన్ సి లేఖలో ప్రస్తావించారు. 1976, 1977 అంతరాష్ట్ర ఒప్పందాలకు విరుద్ధంగా బేసిన్ వెలుపలకు నీటిని తరలించే పనులు కొనసాగించడం తగదని ఆయన పేర్కొన్నారు. చెన్నై తాగునీటి సరఫరా, రాయలసీమ తాగునీటి అవసరాలు, వెలిగోడు, సోమశిల,కండలేరు జలాశయాలకు నీటిని తరలించే పనులు కొనసాగిస్తున్నారని పేర్కొం అంతరాష్ట్ర ఒప్పందాలకు విరుద్ధంగా ఏపి వ్యవహరిస్తున్నదన ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. బచావత్ ట్రిబ్యునల్ అనుగుణంగా 1500కూసెక్కుల నీటిని మాత్రమే తరలించాల్సి వుండా 80వేల కూసెక్కుల నీటిని తరలించే సామర్థ్యంతో నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు. ఆర్ఎల్‌పి పథకం పూర్తి అయితే తెలంగాణ ప్రాజెక్టులకు భారీగా నీటి నష్టం జరుగుతుందని తెలిపారు. తక్షణమే స్పందించి ఏపి చేపడుతున్న పనులు నిలిపివేయాలని కోరారు. శ్రీశైలం కుడకాల్వ లైనింగ్ పనులు కూడా చెపడుతున్నారని గతంలో ఫిర్యాదు చేసినట్లు కూడా లేఖలో గుర్తుచేశారు. ఒప్పందాలు ఎన్జీటి తీర్పులకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ చేపట్టిన పనుల వల్ల తెలంగాణ ప్రాజెక్టులకు తీవ్ర ప్రతికూలత ఏర్పడుతుందని కృష్ణా జలాలలో తెలంగాణ ప్రజల న్యాయమైన హక్కు కాపాడాలని బోర్డుకు విజ్ఞప్తిచేశారు.

## నేటి నుంచి సాగర్ ఎడమ కాలువకు నీటి విడుదల

### నల్లగొండ, ఖమ్మం జిల్లా నేతల వినతి మేరకు సిఎం కెసిఆర్ నిర్ణయం 7లో

# రాష్ట్రానికి పదేళ్లుగా అన్యాయమే


### గిరిజనులకు రిజర్వేషన్లు ఇవ్వడం లేదు
### పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుపై తీవ్ర నిర్లక్ష్యం
### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్, అక్టోబరు 5 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ప్రభుత్వం అసమర్థతత, నిర్లక్ష్యం కారణంగా తెలంగాణాకు గత పది సంవత్సరాలుగా తీవ్ర అన్యాయం జరుగుతుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. గురువారం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర పదాధికారులు, జిల్లా అధ్యక్షులు, ఇంచార్జ్‌ల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కిషన్‌రెడ్డి అధ్యక్షత వహించారు. కీలక ఉపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ, ఎంపి డా.లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శులు బిఎల్ సంతోష్, తరుణ్‌చుగ్, సునిల్ బన్సాల్, బండి సంజయ్, రాష్ట్ర ఎన్నికల ఇంచార్జ్ ప్రకాష్ జావడేకర్, రాష్ట్ర సహ ఇంచార్జ్ అరవింద్ మీనన్, సీనియర్ నేతలు ఇంద్రసేనారెడ్డి, బాపూరావు, ఎమ్మెల్యే రఘునందన్‌రావు, మురళీరావు, పొంగులేటి సుధాక ర్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, గరికటపాటి మోహన్‌రావు, గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, దుగ్యాల ప్రదీప్‌కుమార్, బంగారు శృతి, కాసం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. జనాభా ప్రాతిపదికన గిరిజనులకు రావాల్సిన రిజర్వేషన్లు ఇవ్వకుండా తీవ్ర అన్యాయం చేస్తుందన్నారు. గిరిజన యూనివర్సిటీకి సంబంధించి స్థల సేకరణ పెండింగ్‌లో ఉందని, 50 ఎకరాలు క్లియరెన్స్ రావాల్సి ఉందన్నారు.యూనివర్సిటీకి సంబంధించి తొమ్మిదిసార్లు ప్రభుత్వానికి లేఖ రాసినట్లు తెలిపారు. అద్దాల మేడలో కూర్చుని రాళ్లతోకొడితే మీ అద్దాలే పగులుతాయన్నారు. అభివృద్ధి పనుల కోసం ప్రధాని నరేంద్రమోడీ తెలంగాణకు వస్తే ముఖ్యమంత్రి రాడు అన్నారు. కల్వకుంట్ల కుటుంబానికి అధికారం తలకెక్కి మదంతో ప్రధానిపై విమర్శలు చేయడం సిగ్గుచేటుఅన్నారు. ప్రధాని టూరిస్టు అంటూ విమర్శలు చేస్తున్నారని, ఇచ్చిన హామీలు అమలు చేయని ముఖ్యమంత్రికి సిగ్గు ఉండాలన్నారు. కెసిఆర్ మాటలు కోటలు దాటుతాయని, పనులు మాత్రం ఫాంహౌజ్ దాటవన్నారు. కృష్ణా నదీ జలాల పంపిణీకి సంబంధించి ఉభయ రాష్ట్రాల మధ్య సమస్య పరిష్కారం కోసం కేంద్ర ప్రభుత్వం ట్రిబ్యునల్ ఏర్పాటు చేస్తూ కేంద్ర కేబినెట్ ఆమోదించడం సంతోషంగా ఉందన్నారు. మన నీళ్లు- మన కొలువులు మనకేకనే ఉద్యమ నినాదంలో తెలంగాణ ప్రజలు పోరాటం చేసి ప్రత్యేక తెలంగాణ సాధించకున్నారు. ఉద్యోగ నియామకాల విషయంలో తెలంగాణ యువతకు వెన్నుపోటు పొడిచారు. కృష్ణా వాటర్ ట్రిబ్యునల్‌కు సంబంధించిన ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం తరుపున వాదనలు వినిపించి ప్రజలకు న్యాయం చేయాలన్నారు. ఉద్యోగ ≫2

## స్టాఫ్ నర్సు కాదు.. నర్సింగ్ ఆఫీసర్

### ఉత్తర్వులిచ్చిన రాష్ట్ర ప్రభుత్వం



**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో విధులు నిర్వహిస్తున్న నర్సింగ్ సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త తెలిపింది. వారి గౌరవాన్ని పెంచేలా ప్రస్తుత వృత్తి పేరును ఉన్నతీకరించాలని నిర్ణయించింది. ఇందుకు సంబంధించి వృత్తి పేరును ఉన్నతీకరించాలని నర్సులు ప్రభుత్వానికి చేసిన విజ్ఞప్తుల పరిగణనలోకి తీసుకున్న రాష్ట్రన ప్రభుత్వం వివిధ హోదాల్లో ఉన్న నర్సింగ్ సిబ్బంది పేర్లను మార్పు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ నిర్ణయం ప్రకారం ఇక నుంచి స్టాఫ్‌నర్స్‌ను నర్సింగ్ ఆఫీసర్‌గా, హెడ్ నర్స్‌ని సీనియర్ నర్సింగ్ ఆఫీసర్‌గా పిలువనున్నారు. ఇక నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్-2ను డిప్యూటీ నర్సింగ్ సూపరింటెండెంట్‌గా, నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్-1ను చీఫ్ నర్సింగ్ ఆఫీసర్‌గా మార్చారు. వైద్య, ఆరోగ్య శాఖతోపాటు ఇతర శాఖల్లో విదులు నిర్వహించే నర్సింగ్ సిబ్బందికి కూడా ఇదే వర్తిస్తుందని ప్రభుత్వం ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. పబ్లిక్‌హెల్త్ శాఖ ఆసుపత్రుల్లో పనిచేసే పబ్లిక్‌హెల్త్ నర్స్ పోస్టును పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్‌గా, డిస్ట్రిక్ట్ పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ పోస్టును ≫2



## బిఆర్ఎస్‌కు రేఖానాయక్ గుడ్‌బై!

### ఇండిపెండెంట్‌గా బరిలోకి

**ప్రభాతవార్త, ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో:** రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు మరో ఎమ్మెల్యే బిగ్ షాకిచ్చారు. ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ బీఆర్ఎస్ పార్టీకి గుడ్‌బై చెప్పనున్నారు. శుక్రవారం రోజు రాజీనామాపై అధికారిక ప్రకటన చేస్తానని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో ఖానాపూర్ నుంచి ఇండిపెండెంట్‌గా పోటీచేస్తానని ప్రకటించారు. కాగా ఈసారి ఖానాపూర్ టికెట్ గులాబీ బాస్ కేటీఆర్ మిత్రుడు జాన్సన్ నాయక్‌కు ఇవ్వడంతో రేఖానాయక్ పార్టీపై గుర్రుగా ఉన్నారు. అప్పటి నుంచే రేఖానాయక్ పార్టీ ≫2



## సిక్కిం వరదలో నిజామాబాద్ జవాన్ గల్లంతు

**హైదరాబాద్,అక్టోబర్ 5,ప్రభాతవార్త:** సిక్కం వరద భీభత్సంలో గల్లంతైన నిజామాబాద్ జిల్లాకు చెందిన ఎన్.గంగాప్రసాద్(32) అనే ఆర్మీజవాన్ శవం గురువారం లభ్యమైంది. ఆర్మీఅధికారులు నిమామాబాద్ జిల్లా సాలూరా మండలం కుమ్మన్‌పల్లిలోని గంగాప్రసాద్ కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. గంగా ప్రసాద్ ఎనిమిది సంవత్సరాల క్రితం ఆర్మీజవాన్‌గా విధుల్లో చేరడం జరిగింది. బుధవారం ఆకస్మిక ≫2

వార్త

రాజకీయవేత్తలు ఎక్కడైనా ఒక్కటే. నదులు లేనిచోట వంతెనలు నిర్మిస్తామని హామీ ఇస్తారు.

-నికిటా కృశ్చేవ్

# వ్యయం మూరెడు, వ్యర్థం బారెడు


శక్తికిమించిన సహాయంకానీ, సహకారం కానీ చివరకు కార్యక్రమాలు చేయడం అంత శ్రేయస్కరం కాదు. మోయలేని భారం తలకెత్తుకుంటే అసలుకే మోసం వస్తుందనే విషయాన్ని విస్మరించకూడదు. చరిత్రలో ఎన్నో సందర్భాల్లో ఎందరో పెద్దల విషయంలో ఇది రుజువు అయింది. ఏదో ఒకటి రెండు సందర్భాల్లో అంటే అర్థంచేసుకోవచ్చు. కానీ అదే పనిగా ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకోకుండా నమ్మిన కాడికి అప్పుతెచ్చి ఇష్టానుసారంగా వెచ్చిస్తుంటే అది వ్యక్తికి కానీ, సంస్థకు కానీ ప్రభుత్వానికికానీ ఏదో ఒక నాటికి చేతులెత్తక తప్పని పరిస్థితి ఏర్పడుతుంది. ఇదేమీ కొత్త విషయం కాదు. ఎన్నో సంస్థలు, కుటుంబాలు, వ్యక్తులు ఒకనాడు దేదీప్యమానంగా వెలుగొంది ఆ బాటలో నడిచి పతనావస్థకు చేరుకున్న ఉదాహరణలు కోకొల్లలు. దివాలాకు సంకేతం ఆస్తులు కుదువ బెట్టుకోవడం, అమ్ముకోవడం అవి కూడా ఆవిరైపోయిన తర్వాత చివరి అంకమే దివాలా. దివాలా అనేది వ్యక్తి విషయంలో తీవ్రంగా పరిగణిస్తారు. ఒకరకంగా సమాజ బహిష్కరణకు గురైనట్లే. దివాలా తీసిన వ్యక్తిని కానీ, కుటుంబాన్ని కానీ సమాజం ఎలా చూస్తుందో వేరే చెప్పక్కర్లేదు. అటు కేంద్ర ప్రభుత్వం కానీ, ఇటురాష్ట్రాల పాలకులు ఇష్టానుసారంగా అప్పుల మీద అప్పులు తెచ్చుకుంటున్నారు. కార్యక్రమాలకు హద్దూపద్దు లేకుండా వెచ్చిస్తున్నారు. ఒకనాడు మిగులు నిధులతో ఉన్న రాష్ట్రాలు ఎన్నో అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాయి. వడ్డీకే యేటా వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. ఇక పన్నుల మీద పన్నులు వేసి ప్రజల నడ్డి విరిచే కార్యక్రమం నిరాటంకంగా జరుగుతున్నది. ఫలితంగా అదుపు లేకుండా ధరలు పెరిగిపోతున్నాయి. సంక్షేమ కార్యక్రమాల పేరుతో చేస్తున్న వ్యయం ఎటు దారితీస్తుందోననే ఆందోళనలు ఆర్థికనిపుణులే వ్యక్తం చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాలు కూడా ఇందుకు భిన్నంగా లేవు. మనది సంక్షేమ ప్రభుత్వమే. సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాల్సిందే. అందులో మరో అభిప్రాయానికి తావులేదు. దారిద్య్ర రేఖకు దిగువనున్న లక్షలాది మంది నిరుపేద బడుగు, బలహీన వర్గాలకు చేయూత నివ్వాల్సిందే. వారికి అన్నిరకాల సహకారాలు అందించాల్సిందే. ఇందులో మరో వాదనకు తావేలేదు. ప్రజాస్వామ్యవాదులు ఎవరూ దీనిని వ్యతిరేకించరు. వ్యతిరేకించలేరు కూడా. కానీ వారి పేరుమీద జరుగుతున్న దోపిడీ మాటేమిటి? వారిని చూపి జరుగుతున్న వేలాది కోట్ల రూపాయలు దేశవ్యాప్తంగా దోపిడీకి అప్పగించడం ఎంతవరకు సమంజసం? వేలాది కోట్ల రూపాయలు అప్పుతెచ్చుకుంటున్న డబ్బులు ఇలా దుర్వినియోగం కావడం ఎంతవరకు న్యాయమో పాలకులు మనసుపెట్టి ఆలోచించాలి. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుండి గ్రామీణాభివృద్ధి శాఖ దేశవ్యాప్తంగా ఇప్పటికే లక్షలాది కోట్ల రూపాయలు నిరుపేదల అభ్యున్నతికి వెచ్చించారు. వెచ్చిస్తున్నారు. అసలు ఏ పద్దుకింత ఎన్ని లక్షల కోట్లు వెచ్చించారో అధికారులకే లెక్కలు దొరకని పరిస్థితి. దారిద్య్రరేఖకు దిగువన ఉన్న కోట్లాది మంది కుటుంబాలను ఆదుకొని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వారిని ఆ దుర్భర పరిస్థితుల నుంచి దాటించామని అంకెలతోసహా వెల్లడిస్తున్నాయి. తెలుగు రాష్ట్రాలనే తీసుకున్నా గ్రామీణాభివృద్ధి శాఖ లెక్కల ప్రకారం దారిద్య్రరేఖకు దిగువనున్న వారి సంఖ్య ఇరవైశాతానికి మించదని స్పష్టం చేస్తున్నారు. కానీ రెండు తెలుగు రాష్ట్రాల్లో కానీ, దేశవ్యాప్తంగా కానీ నిరుపేదలకు ఇచ్చే తెల్లకార్డుల సంఖ్య చూస్తే దారిద్య్రరేఖ దిగువనున్నవారి సంఖ్య ఎనభైశాతానికిపైగా ఉంటుంది. ఇంకా కార్డుల కోసం ఎంతోమంది ఎదురుచూస్తున్నారు. రెండూప్రభుత్వ విభాగాలే. ఒకదానికొకటి పొంతన ఉండదు. ఇందులో ఏది సత్యం, ఏది అసత్యం అన్న విషయం పాలకులకు తెలియంది కాదు. దేశవ్యాప్తంగా ఎన్నివేల కోట్ల రూపాయలు యేటా దళారుల కైవసం అయిపోతున్నదో అంతుబట్టదు. బినామీ కార్డులు ఏరివేతకు గతంలో శ్రీకారం చుట్టారు. లక్షలాది బోగస్ కార్డులు బయటపడ్డాయి. ప్రభుత్వం ఇచ్చే పెన్షన్‌లు, బియ్యం ఒకటేమిటి సంక్షేమ కార్యక్రమాల్లో జరుగుతున్న దోపిడీ అంతా, ఇంతా కాదు. దళారుల పాత్ర గురించి ఇక్కడ ప్రస్తావించక తప్పదు. ఇదంతా అందరికి తెలిసిన బహిరంగ రహస్యమే. అనర్హులను ఏరివేయలేని నిస్సహాయ పరిస్థితి. దళారులను అరికట్టలేని దౌర్భాగ్యపరిస్థితి. ఈ కార్యక్రమంలోనే కాదు దళారులు అన్ని కార్యక్రమాల్లోనూ భాగస్వాములు అవుతున్నారు. వ్యవసాయరంగంలో అయితే చెప్పలేని పరిస్థితి. రైతులకు ఏమాత్రం గిట్టుబాటుకాపోయినా దళారులకు మాత్రం కల్పతరువుగా మారిపోతున్నది. లాభాల కోసం వ్యాపారులు వ్యాపారాలు చేస్తున్నారనేది వాస్తవం. కమిషన్ల కోసమే దళారులు ఉన్నారనేది కూడా నిజం. అలా వారు వ్యవహరిస్తే పెద్దగా తప్పుపట్టలేని పరిస్థితి. నెలనెలా వేలాది రూపాయలు ప్రజాసొమ్మును జీతభత్యాల రూపంలో తీసుకుంటున్న అధికారులను ఏమనాలి? అన్నింటికంటే ముఖ్యంగా దీన్ని పెంచి పోషిస్తున్న రాజకీయ నేతలను నిలదీయాలి. గతంలో పాలకులు వీరిని ప్రోత్సహించడంతో ఎన్నో పవిత్ర ఆశయాలతో ప్రవేశపెట్టిన పథకాలు నీరుగారిపోయాయి. ఆ లోటుపాట్లను సరిదిద్దుకొని ప్రజాసొమ్ము పక్కదారి పట్టకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని సంక్షేమ కార్యక్రమాలను చేపట్టాల్సిన అవసరం ఉంది. ఏదిఏమైనా ప్రభుత్వం చేపట్టే అన్ని కార్యక్రమాల్లోనూ దళారుల పాత్రను నిర్మూలించేందుకు రాజకీయాలకు అతీతంగా నేతలు అందరూ నడుం కడితేతప్ప మాటల్లోని సంక్షేమం చేతల్లోకి రాదు. ఆశించిన ఫలితాలు దక్కవు.

ఉన్నత స్థానానికి ఎదగడానికి సాధనంగా ఉపయోగపడటమే రాజకీయాల లక్షణం.



శామ్యూల్ జాన్సన్

గొప్ప గొప్ప వివాదాలను పరిష్కరించగలిగేది సమర్థులు లేదా వ్యతిరేకులు మాత్రమే. తటస్థులు కాదు.



సిసిరో

# ప్రజావాక్కు



## అపరిష్కృతంగా కావేరి వివాదం

కావేరి నదీ జలాల పంపిణీపై సుదీర్ఘకాలంగా ఇరుగుపొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటకల మధ్య వివాదం కొనసాగుతుంది. కావేరి బోర్డు తాజా ఆదేశాల కారణంగా ఈ వివాదం మరింత వేడెక్కింది. కావేరిజలాలు కర్ణాటకకుఎంతో అవసరం. ముఖ్యంగా బెంగళూరు నగరంలోని 1.4కోట్ల మంది తాగునీటి అవసరాలను తీర్చేది కావేరి నదిజలాలే. ఈ ఏడాది వర్షపాతం తక్కువగా ఉండటంవల్ల కర్ణాటకవాటాను పెంచడానికి బదులు కోత విధించడం అన్యాయమని కన్నడ ప్రజల వాదన. కర్ణాటక ప్రభుత్వం కావేరినీటిని విడుదల చేయకపోతే తమిళనాడులోని డెల్టా ప్రాంతంలో రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోతాయని తమిళనాడు రైతాంగం ఆందోళన చెందుతున్నారు. ఇరు రాష్ట్రాల నీటి యాజమాన్య బోర్డు నిర్ణయాలను ఇరువురూ వ్యతిరేకిస్తున్నారు. ఈ సమస్యకు పరిష్కారం లేదా?

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## జవాన్ల సేవలు మరువరాదు

రాత్రనక, పగలనక ఎండనక, వాననక, చలి అనక అనుక్షణం భారతదేశం రక్షణకై అలుపెరుగని పోరాటం సల్పుతూ తుపాకి గుండ్లకు ఎదురొడ్డి కోట్లాదిమంది దేశ ప్రజానీకానికి శత్రువుల నీడ కూడా తాకకుండా చేస్తున్న మన వీర జవాన్ల త్యాగనిరతిని మనమెప్పుడు మరచిపోకూడదు. పెడచెవిన పెట్టకూడదు. ఒక విధంగా చెప్పాలంటే మన తల్లిదండ్రులతో సమానంగా మనవీర జవాన్లను ఆదరించాలి. శత్రు దేశాలతో జరిగే యుద్ధ రంగంలో కాలుమోపి, సమరభేరి మ్రోగించి తమపరాక్రమాన్ని, ప్రతాపాన్ని ప్రదర్శించేందుకు ఎల్లవేళలా ఉద్రిక్తులయ్యే మన వీరజవాన్ల తెగువ, అంచెలంచెల దేశభక్తికి ప్రతిఒక్కప్రజానీకం శిరస్సు వంచి శతకోటి నమస్కారాలు తెలియచేయాలి.

-బుగ్గన మధుసూదనరెడ్డి, నంద్యాలజిల్లా

## కబ్జాలను అరికట్టండి

గతకొన్నేళ్లుగా పలువురు చెరువులను ఆక్రమించుకుంటున్నారు. యంత్రాలు పెట్టి చదును చేసి నిర్మాణాలను చేపడుతున్నారు. భూముల ధరలు పెరగడంతో చివరికి రహదారులను కూడా కబ్జా చేసి దారుణాలకు పాల్పడుతున్నారు. కబ్జా కారణంగా చాలా సమస్యలు ఎదురవుతున్నాయి. వర్షాకాలంలో ఈ కబ్జాల కారణంగా పైప్‌లైన్‌లు పగిలిపోయి నీరంతా బయటకు వస్తుంది. దీంతో ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయి. స్థానిక అధికారులు సర్వే చేసి ఆక్రమణలను తొలగించాలి.

-తూలుగు రమణారావు, విజయనగరం జిల్లా

## ప్రభుత్వం చొరవ చూపాలి

తెలంగాణ రాష్ట్రంలో టీచర్ల బదలీలు, ప్రమోషన్లు ప్రహసనంగా మారాయి. ఒకే రాష్ట్రంలో ఒకమల్టీజోన్‌లో ప్రమోషన్లు నిలిచిపోగా మరొక మల్టీజోన్‌లో జరుగుతున్నాయి. హైస్కూల్ విద్యలో కీలక పర్యవేక్షక అధికారులు అయిన గెజిటెడ్ హెడ్‌మాస్టర్ పోస్టులు రెండో మల్టీజోన్‌లో 750 వరకు ఖాళీగా ఉన్నాయి. విద్యాశాఖలో ఇన్నిపోస్టులు ఏళ్లతరబడి ఖాళీగాఉంటే అనుకున్న ఫలితాలు ఎలాసాధ్యం అవుతాయి? ఎలిమెంటరీ విద్యలో కీలక పర్యవేక్షక అధికారులు అయిన ఎంఈవో వ్యవస్థ సరైన సర్వీస్ నిబంధనల కొరవడి రెండు దశాబ్దాలుగా ఇంఛార్జీలతోనే నెట్టుకొస్తున్నారు. ఇప్పుడు పదోన్నతుల ప్రక్రియ నిలిచిపోవడంతో కొన్ని జిల్లాల్లో అసలు ఎంఈవోలు లేని పరిస్థితి ఏర్పడింది. పాఠశాల విద్య గాడిన పడాలంటే ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని కోర్టు స్టేను తొలగించి రెండో మల్టీజోన్‌లో నిలిచిపోయిన ప్రమోషన్‌ల ప్రక్రియను వెంటనే చేపట్టాలి.

-శాగ శ్రీనివాస్, జనగామ జిల్లా

## సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 164 మండలాల్లో ఆంగ్ల మాధ్యమ మోడల్ స్కూల్స్ ఉన్నాయి. ఇందులో రెగ్యులర్ ప్రిన్సిపల్స్, పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్స్, ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్స్ డైరెక్ట్ రిక్రూట్మెంట్ విధానంలో నియామకం అయినారు. ఈ రెగ్యులరీ టీచర్స్‌కు హెల్త్‌కార్డులు, 010పద్దు కింద జీతాలు అందించాలి. కారుణ్య నియామకాలు అమలు చేయాలని సర్వీస్‌లో చనిపోయిన రెగ్యులర్ సిబ్బంది కుటుంబాలు కోరుతున్నాయి.

-బి. సురేష్, శ్రీకాకుళంజిల్లా

## అడవులను సంరక్షించుకోవాలి

ఆదివాసులు అడవుల్లో నివసిస్తుండడం వలన వారికి అడవులు జీవనాధారంగా ఉన్నాయి. అలాగే ఎన్నో వన్యప్రాణులు పక్షులకు ఆవాసయోగ్యంగా ఉన్నాయి. కానీ నేడు అభివృద్ధి పేరుతో బడా కాంట్రాక్టర్లు, పారిశ్రామిక వేత్తలు, హైవేలు, రైలు మార్గాలు నిర్మించడం వలన మైనింగ్, చమురు, గ్యాస్ నిక్షేపాల కొరకు ఏకోటూరిజం అనిచెప్పి అడవులను ధ్వంసం చేస్తున్నారు. అడవుల ధ్వంసం కారణంగా జంతువుల మనుషుల నివాస ప్రాంతాల్లోకి వస్తున్నాయి. వీటివల్ల కొంతమంది ప్రాణాలు కూడా కోల్పోతున్నారు. అడవులు ఉనికి కోల్పోడం వలన ఆదివాసులతోపాటు వన్యప్రాణుల మనుగడ కూడా ప్రశ్నార్థకంగా ఉంది. కనుక అడవులను సంరక్షించుకోవాలి. అడవులు అంతరించిపోకుండా చూసే బాధ్యత అందరిది.

- ఎన్.సీతారామయ్య, హైదరాబాద్

# దేశాన్ని ప్లాస్టిక్ రహితం చేయడం అవసరం

*ప్లాస్టిక్‌వల్ల వచ్చే నష్టాలలో భూసారం పెరగకుండా అడ్డుపడుతుంది. మట్టిలో విషరసాయనాలు చేరుతాయి. అవి భూగర్భ జలాల్లో కలిసి మానవాళి ప్రాణికోటికి హానిచేస్తున్నాయి. యేటాపక్షులు చేపలు, జంతువులు ప్లాస్టిక్‌వల్ల చనిపోతున్నాయి. అంతరించిపోతున్న ప్రాణుల్లో దాదాపు 700జాతులు ప్లాస్టిక్ వల్ల ప్రభావితమైనట్లు గుర్తించారు. మనం తినే జలచరాల్లో మైక్రోప్లాస్టిక్, నానో ఫైబర్ వ్యర్థాలను కూడా కొనుగొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను మండించడం వల్ల ప్రపంచవ్యాప్తంగా యేటా 20 మిలియన్ టన్నుల కార్బన్ డై ఆక్సైడ్ ఉత్పత్తి అవుతోంది. ఇది 60 లక్షల మంది మరణాలకు కారణమవుతున్నట్లు అంచనా. బహిరంగ ప్రదేశాల్లో కాల్చడంవల్ల శ్వాసకోశ రుగ్మతలు వస్తున్నాయి. క్యాన్సర్, ఎండోక్రైన్‌గ్రంధి దెబ్బతినడం, చర్మవ్యాధులు సోకుతున్నాయి.*

**మోటె చిరంజీవి**

ప్లాస్టిక్ మన నిత్యజీవితంలో భాగమైపోయింది. బకెట్లు, డబ్బాలు, సంచులు ఇంకా ఇంట్లో ఏ మూల చూసినా ఖచ్చితంగా ఏదో ఒక రూపంలో ప్లాస్టిక్ కనిపిస్తూనే ఉంటుంది. అయితే ప్లాస్టిక్ వస్తువుల కన్నా ప్లాస్టిక్ సంచుల వాడకమే ప్రమాదం. పలుచగా ఉండే ఈ ప్లాస్టిక్ సంచులను అతిగా వాడి ఎక్కడ పడితే అక్కడ పడేయడం, వీటిని రీసైకిల్ చేసే అవకాశం లేకపోవడం వల్ల భవిష్యత్తులో పెను ప్రమాదమే ఎదురవుతుందని పర్యావరణ హితులు భయపడుతున్నారు. ప్లాస్టిక్ అనే పదం ప్లాస్టికో అనే గ్రీకుపదం నుంచి పుట్టింది. దీనిని మొదటిసారి అలెగ్జాండర్ పార్క్స్ అనే బ్రిటిష్ శాస్త్రవేత్త తయారు చేశాడు. దీనిని క్రూడాయిల్‌తో తయారు చేస్తారు. అంటే ముడి చమురు అన్నమాట. ప్రపంచవ్యాప్తంగా సుమారు వంద మిలియన్ టన్నుల ప్లాస్టిక్ ఉత్పత్తి అవుతుంది. ప్లాస్టిక్‌ను 1898లో కనిపెట్టినా, అది భారీస్థాయిలో ఉత్పత్తి చేయడం 1939లోనే సాధ్యమైంది. అప్పటి నుంచి ప్లాస్టిక్ మన జీవితాలను పూర్తిగా ఆవహించింది. ఒక్కసారి మాత్రమే వాడి పారేసే ప్లాస్టిక్ సామాగ్రితోపాటు అనేక ఇతర పనులకు ప్లాస్టిక్ వాడడం విస్తరించింది. ప్లాస్టిక్ చౌక, తేలిక, ఎలా కావాలంటే అలా వంగుతుంది. ప్లాస్టిక్ స్థానంలో మరో పదార్థాన్ని వినియోగించడం సులభం కాదు. ప్లాస్టిక్ వాడకం ఒక రకంగా ఆర్థికాభివృద్ధికి చిహ్నం. ప్లాస్టిక్ వాడకాన్ని పారిశ్రామిక దేశాల నుంచి అలవాటు చేసుకున్నాం. వాడి పారేయడానికి అనువుగా ఉంటుందని ప్లాస్టిక్ వాడుతున్నాం. ప్లాస్టిక్ కార్బన్, అధిక పరమాణు ద్రవ్యరాశి కలిగిన ఇతర మూలకాల సింథటిక్ పాలిమర్‌లు. పాలిమర్‌లు మోనోమర్‌ల పొడవైన గొలుసులు, సున్నితంగా ఉంటాయి. ఘన వస్తువులుగా కూడా మార్చబడతాయి. ఇదిపెట్టెలు, ప్యాకేజింగ్, క్యారీ బ్యాగ్‌లు, స్విచ్‌లు, పాత్రలు, విద్యుత్ వైర్లు, ఫైర్ రెసిస్టెంట్ ఫ్యాబ్రిక్ మొదలైన వాటిలో ఉపయోగించబడుతుంది. అనేక రకాల పాలిమర్‌లు ఉన్నప్పటికీ సాధారణంగా ప్లాస్టిక్‌లు తేలికగా బలంగా ఉంటాయి. ప్లాస్టిక్‌లు అచ్చువేయబడి, వెలికితీయబడి, తారాగణం చేయబడి, అనంతమైన ఆకారాలు, చలన చిత్రాలు, వస్త్ర ఫైబర్‌లలోకి లాగబడవచ్చు. పూతలు, సీలాంట్లు, జిగురులలో కూడా ప్లాస్టిక్‌లు ఎక్కువ భాగం ఉంటాయి. ప్లాస్టిక్ అనేది ఒక పాలీమెరిక్ పదార్థం. అనగా అణువులు చాలా పెద్దవిగా ఉండే పదార్థం. తరచుగా అంతంలేని ఇంటర్‌కనెక్ట్ లింక్‌ల శ్రేణితో రూపొందించబడిన పొడవైన గొలుసులను పోలిఉంటుంది. రబ్బరు, పట్టువంటి సహజ పాలిమర్‌లు సమృద్ధిగా ఉన్నాయి. అయితే ప్రకృతి ప్లాస్టిక్‌లు పర్యావరణ కాలుష్యంలో చిక్కుకోలేదు. ఎందుకంటే అవి పర్యావరణంలో కొనసాగవు. అయితే నేడు సగటు వినియోగదారుడు సహజ క్షయం ప్రక్రియలను ఓడించడానికి ప్రత్యేకంగా అభివృద్ధి చేయబడిన అన్నిరకాల ప్లాస్టిక్ పదార్థాలతో రోజువారీ సంప్రదింపులు జరుపుతాడు. ప్రధానంగా పెట్రోలియం నుండి ఉత్పన్నమైన పదార్థాలు దానిని అచ్చు వేయవచ్చు. తిప్పవచ్చు లేదా పూతగా వర్తించవచ్చు. సింథటిక్ ప్లాస్టిక్స్ ఎక్కువగా ఉంటాయి కాబట్టి జీవ అధోకరణం చెందని, అవి సహజ వాతావరణంలో కొనసాగుతాయి. అంతేకాకుండా ఉత్పత్తి చేయబడిన మొత్తం ప్లాస్టిక్‌లలో దాదాపు 50 శాతం వాటా కలిగిన అనేక



తేలికైన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉత్పత్తులు, ప్యాకేజింగ్ మెటీరియల్‌లను ల్యాండ్‌ఫిల్‌లు, రీసైక్లింగ్ సెంటర్‌లు లేదా ఇన్‌సినరేటర్‌లకు తదుపరి తొలగింపు కోసం కంటైనర్‌లలో జమ చేయలేదు. ప్లాస్టిక్ వస్తువులను వాడిన తర్వాత వాటిని చేతకుప్పల్లో కుప్పలు వేయబడి, లేదా అనుకోకుండా గాలి వీచినప్పుడు, అవి వెంటనే పర్యావరణాన్ని కలుషితం చేయడం ప్రారంభిస్తాయి. నిజానికి ప్లాస్టిక్ ప్యాకేజింగ్‌తో నిండిన ప్రకృతి దృశ్యాలు ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో సర్వసాధారణంగా మారాయి. ప్లాస్టిక్‌ను అక్రమంగా డంపింగ్ చేయడం, కంటైన్‌మెంట్ నిర్మాణాల పొంగిపొర్లడం కూడా ఒక పాత్రను పోషిస్తాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అధ్యయనాలు ఏ నిర్దిష్ట దేశం లేదా జనాభా సమూహాన్ని అత్యంత బాధ్యతాయుతంగా చూపించలేదు. అయినప్పటికీ జనాభా కేంద్రాలు అత్యధిక చెత్తను ఉత్పత్తి చేస్తాయి. ప్లాస్టిక్ కాలుష్యం కారణాలు ప్రభావాలు నిజంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్నాయి. దేశంలోని 60నగరాలలో సరాసరి రోజుకు మనం 18వేల టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు బయటపడేస్తున్నాం. అందులో కేవలం 10వేలకు పైగా టన్నుల వరకు మాత్రమే తిరిగి రీసైక్లింగ్ చేస్తున్నాం. కాని 8వేల టన్నులపైగా ప్లాస్టిక్‌ను పూర్తిగా చెత్తరూపంలో వదిలిపెడుతున్నాం. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ లేదా డిస్పోజబుల్ ప్లాస్టిక్ అనేది సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌లో ప్లాస్టిక్ సంచులు, స్ట్రాస్, కాఫీ, టీ కలపడానికి ఉపయోగించే చిన్నముక్కలు. నీటి సీసాలు, ఆహారం, శీతలపానీయాలు చుట్టడానికి ఉపయోగించే ప్లాస్టిక్‌ఉన్నాయి. ప్రపంచం ప్రతి సంవత్సరం దాదాపు 300 మిలియన్ టన్నుల ప్లాస్టిక్‌ను ఉత్పత్తి చేస్తుందని అంచనా. వీటిలో సగం ఒకే ఉపయోగం కోసం వాడతారు. తమిళనాడు, తెలంగాణ, మహారాష్ట్ర, హిమాచల్‌ప్రదేశ్ సింగ్ యూజ్ ప్లాస్టిక్ వాడకంపై నిషేధం విధించాయి. ప్లాస్టిక్‌ల ఉత్పత్తిలో స్టెబిలైజర్‌లు లేదా కలరెంట్‌లుగా జోడించబడే సంభావ్య హానికరమైన రసాయనాల ఉపయోగం కూడా ఉంటుంది. వీటిలో చాలావరకు పర్యావరణ ప్రమాద అంచనాకు గురికాలేదు. మానవ ఆరోగ్యం పర్యావరణంపై వాటి ప్రభావం ప్రస్తుతం అనిశ్చితంగా ఉంది. అటువంటిదే ఒక ఉదాహరణ పివిసి తయారీలో ఉపయోగించే థాలేట్స్. పివిసి గతంలో చిన్న పిల్లల కోసం బొమ్మలలో ఉపయోగించబడింది. ఈ బొమ్మలను వాడినప్పుడు థాలేట్లు విడుదలవుతాయని ఆందోళనలు ఉన్నాయి. పర్యావరణంపై థాలేట్‌ల ప్రభావాల ప్రమాద అంచనా ప్రస్తుతం నిర్వహించబడుతోంది. అవి నేలమట్టం అయిన తర్వాత అవి విచ్ఛిన్నం కావడానికి చాలా సమయం పట్టవచ్చు. ఎక్కువ ప్లాస్టిక్ ఉత్పత్తులు ముఖ్యంగా ప్లాస్టిక్ ప్యాకేజింగ్, వాటిని కొను గోలు చేసిన వెంటనే పారవేయడం వలన నేలను, నీటిని, గాలిని కలుషితం చేస్తూ అత్యంత ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది. ప్లాస్టిక్‌వల్ల వచ్చే నష్టాలలో భూసారం పెరగకుండా అడ్డుపడుతుంది. మట్టిలో విషరసాయనాలు చేరుతాయి. అవి భూగర్భ జలాల్లో కలిసి మానవాళి ప్రాణికోటికి హానిచేస్తున్నాయి. యేటాపక్షులు చేపలు, జంతువులు ప్లాస్టిక్‌వల్ల చనిపోతున్నాయి. అంతరించిపోతున్న ప్రాణుల్లో దాదాపు 700జాతులు ప్లాస్టిక్ వల్ల ప్రభావితమైనట్లు గుర్తించారు. మనం తినే జలచరాల్లో మైక్రోప్లాస్టిక్, నానో ఫైబర్ వ్యర్థాలను కూడా కొనుగొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను మండించడం వల్ల ప్రపంచవ్యాప్తంగా యేటా 20 మిలియన్ టన్నుల కార్బన్ డై ఆక్సైడ్ ఉత్పత్తి అవుతోంది. ఇది 60 లక్షల మంది మరణాలకు కారణమవుతున్నట్లు అంచనా. బహిరంగ ప్రదేశాల్లో కాల్చడంవల్ల శ్వాసకోశ రుగ్మతలు వస్తున్నాయి. క్యాన్సర్, ఎండోక్రైన్‌గ్రంధి దెబ్బతినడం, చర్మవ్యాధులు సోకుతున్నాయి. ఇది ఒకవిధంగా ప్రమాదకర హెచ్చరికలాంటిది. కాబట్టి ప్రతిఒక్కరూ బాధ్యతగా ఆలోచించి తగినచర్యలు తీసుకొనిదేశాన్ని ప్లాస్టిక్‌రహిత దేశంగా చేయడమే లక్ష్యంకావాలి. ఆదిశగా ప్రయత్నం చేయాలి. ●

# పాఠశాలల్లో అల్పాహార పథకం!

**లకావత్ చిరంజీవి నాయక్**

విద్యార్థులకు శారీరక, మానసిక ఎదుగుదలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సర్కారుబడులలో విద్యనభ్యసించే బాలబాలికలను ఆకలిబాధ నుంచి దూరం చేసేందుకు అక్టోబరులో అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్ణయానికి విద్యార్థులు, తల్లిదండ్రులు స్వాగతిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం 27,147 పాఠశాలల్లో మొత్తం 23 లక్షల మంది విద్యార్థులు ఈపథకం ద్వారాబ్రేక్‌ఫాస్ట్ చేయబోతున్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యాబోధనతోపాటు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండే విధంగా ప్రభుత్వం అల్పాహారం పథకానికి శ్రీకారం చుట్టింది. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలో హాజరు శాతాన్ని పెంచడం పిల్లలను సామాజిక సమభావననుపెంపొందించడం పోషకాహారం లోపానికి రక్తహీనతకు చెక్‌పెట్టడం మధ్యాహ్నభోజన పథకాన్ని విద్యార్థులలో ప్రోటీన్ లోపాన్ని నివారించుటకు, వారి ఎదుగుదలకు పోషక పదార్థాలు అందించుటకు వారానికిమూడు రోజులు గుడ్లు, మూడు రోజులుగా రాగిజావ అందిస్తున్నది. ప్రభుత్వబడులలో విద్యనభ్యసించే పిల్లల కుటుంబాల నేపథ్యాన్ని ఒక్కసారి పరిశీలిస్తే రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి ఆ కుటుంబాలది. వారి తల్లిదండ్రులు దినసరి కూలీలు, వ్యవసాయ కూలీలుగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తుంటారు. ఉదయాన్నే వ్యవసాయ, కూలీ పనులకు వెళ్లిపోతారు. అల్పాహారం తమ పిల్లలకు అందించే ఆర్థికస్తోమత వారికి అసలుకేఉండదు. అల్పాహారం తినకుండానే విద్యార్థులు బడికి వచ్చేస్తున్నారు. అందువలన ఆకలితో టీచర్లు బోధించే పాఠాల పట్ల వారికి ఏకాగ్రత ఉండటం లేదు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తమిళనాడు ప్రభుత్వ తరహాలో ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు అల్పాహార పథకాన్ని ప్రవేశపెడుతున్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇటువంటి చారిత్రక నిర్ణయంతో దేశంలో రెండవ తెలంగాణ రాష్ట్రంగా చరిత్రలోనే నిలిచిపోతుందని విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలో అల్పాహారం ప్రతి రోజు ఉదయం 9.30నిమిషాలకు విద్యార్థులకు అందించను



న్నారు. సోమవారం గోధుమ రవ్వ ఉప్మా, చట్నీ, మంగళవారం బియ్యం రవ్వ, చట్నీ, బుధవారం బొంబాయి రవ్వఉప్మా సాంబార్, గురువారం రవ్వపొంగల్, శుక్రవారం రవ్వకిచిడి, సాంబార్, శనివారం గోధుమ రవ్వకిచిడి, సాంబార్ ఇవే కాకుండా ఆ రక్తహీనతను నిరోధించే చిక్కి రక్తంలో హిమోగ్లోబిన్ శాతం పెంచే ఆకుకూరలతో కూడిన పదార్థాలు చేరిస్తే బాగుంటుందని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ప్రభుత్వం బడులలో అమలవుతున్న మధ్యాహ్నభోజన పథకానికి అయ్యేఖర్చును తెలంగాణ ప్రభుత్వమే భరిస్తుంది. ప్రాథమిక పాఠశాలలో ప్రాథమిక పాఠశాల 1వ నుండి 5వ తరగతి విద్యార్థులకు 5:45 రూపాయలు. ప్రాథమికోన్నత పాఠశాలలో 6వ నుండి 8వ తరగతి విద్యార్థులకు 8:45 రూపాయలు, ఉన్నత పాఠశాల 9,10 తరగతి విద్యార్థులకు 10:67రూపాయల చొప్పునఖర్చు చేస్తున్నది. అదనంగా ఒకటి నుండి 8వ తరగతుల విద్యార్థులకు కోడిగుడ్డ ఖర్చును ప్రభుత్వమే అదనంగా 5:00 రూపాయలు చెల్లిస్తున్నది. ప్రస్తుత నిత్యావసర కూరగాయల ధరలు ఆకాశం అంటుతున్న తరుణంలో ప్రభుత్వం ఏమేరకు ధరలు ఖర్చుచేస్తుందో అర్థం అవుతుంది. నిర్ణయం గొప్పది అయినా ఆచరణలో ఏ మేరకు అల్పాహారం పథకం సత్ఫలితాలు ఇస్తుందో వేచి చూడాలి. మధ్యాహ్నభోజన పథకం బిల్లులుచెల్లింపులు కొంత జాప్యం జరుగుతున్న మాట వాస్తవం. ఈ నేపథ్యంలో అల్పాహారం పేరుతో మరో కొత్తపథకాన్ని ప్రవేశపెట్టడంతో వారికి పనిగంటలు, వంట సమయం పెరుగుతుంది. మధ్యాహ్నభోజన నిర్వహణ అల్పాహారం రాగిజావా పంపిణీ తదితర కార్యక్రమాలను ఉపాధ్యాయుల తలకుమించిన భారంగా మారే అవకాశం ఉంటుందని ఉపాధ్యాయవర్గాలు అభిప్రాయపడుతున్నారు. బియ్యం పంపిణీ వాటిలెక్కలు బిల్లులు తదితర పనులకే సమయం వెచ్చించడంతో బోధన సజావుగా సాగడం లేదు. తెలంగాణలో 'మన ఊరు, మనబడి, మన బస్తీ-మనబడి పథకంద్వారా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మెరుగైన వసతులు, ఆధునిక సౌకర్యాలు కల్పిస్తున్నారు. విద్యాబోధనలో మార్పులు తెస్తున్నారు. పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు, యూనిఫాం అందించడంతోపాటు ఇంగ్లీష్ మీడియాన్ని ప్రవేశపెట్టారు. ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్నభోజనంతోపాటు అల్పాహారం సౌకర్యంతో మెరుగైన ఫలితాలు వస్తాయని భావిస్తున్నారు. ●

# అంతరిక్ష రంగంలో భారత్ ముందంజ



రామ కిష్టయ్య సంగనభట్ల

మానవ ప్రగతిని మెరుగుపడటానికి కారణం అవుతున్న సైన్స్ అండ్ టెక్నాలజీకి గుర్తుగా ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో ప్రపంచ అంతరిక్ష వారం ప్రతి సంవత్సరం అక్టోబరు 4వ తేదీ నుండి అక్టోబరు 10వ తేదీ వరకు వారం రోజులపాటు నిర్వహించబడుతుంది. 1957 అక్టోబరు 4న స్పుట్నిక్ 1 అనే తొలి మానవ నిర్మిత ఉపగ్రహాన్ని ప్రారంభించి అంతరిక్ష అన్వేషణకు శ్రీకారం చుట్టగా, 1967 అక్టోబరు 10 చంద్రునితోసహా ఇతర ఖగోళ ప్రాంతాలలో అన్వేషణ వివిధ దేశాల కార్యకలాపాల నిబంధనలపై సంతకం చేయబడింది. అక్టోబరు 4, అక్టోబరు 10 తేదీలు ప్రపంచ అంతరిక్ష చరిత్రలోచారిత్రక సంఘటనలకు గుర్తుగా 1999, డిసెంబరు 6న ఐక్యరాజ్యసమితి సర్వసభ్యసమావేశంలో ఆ రెండురోజుల మధ్య ఉన్న వారాన్ని అంతరిక్ష వారంగా ప్రకటించబడింది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద వార్షిక అంతరిక్ష కార్యక్రమం. విక్రం సారాభాయ్‌ని భారత అంతరిక్ష పరిశోధనా వ్యవస్థకు పితామహుడిగా అభివర్ణిస్తారు. 1957లో రష్యా మొట్టమొదటి శాటిలైట్ అయిన స్పుట్నిక్‌ను ప్రయోగించినప్పుడు శాటిలైట్ అవశ్యకతను అప్పటి ప్రధాన మంత్రి అయిన నెహ్రూకు వివరించి, 1962, భారత అణుశక్తి వ్యవస్థ పితామహుడైన హోమీబాబా పర్యవేక్షణలో ఇండియన్ నేషనల్ కమిటీ ఫర్ స్పేస్ రీసెర్చ్‌ను ఏర్పరచాడు. కేరళలో త్రివేండ్రం వద్ద తుంబా ఈక్వటోరియల్ రాకెట్ లాంచింగ్ స్టేషన్ నెలకొల్పి అమెరికా, రష్యాల నుండి దిగుమతి చేసుకున్న రాకెట్లను ప్రయోగిస్తూ ఉపరితలాన్ని అధ్యయనం చేయడం మొదలుపెట్టారు. అనతికాలంలోనే భారతదేశం స్వదేశీయంగా పూర్తిస్థాయి రాకెట్‌లను తయారుచేసి, ఉపరితల అధ్యయనంలో పురోగతి సాధించింది. ఉపగ్రహాలను తయారు చేయడమేకాకుండా వాటిని ప్రయోగించే సామర్థ్యాన్ని కూడా కలిగి ఉండాల్సిన అవశ్యకతను గుర్తించిన సారాభాయ్, ఉపగ్రహ వాహకనౌక రూపకల్పన మొదలు పెట్టాడు. అలా తయారైనదే సెటిలైట్ లాంచ్ వెహికిల్. ఇస్రో తయారు చేసిన తొలి పూర్తిస్థాయి ఉపగ్రహానికి భారత గణిత, ఖగోళ శాస్త్రవేత్త అయిన 'ఆర్యభట్ట' పేరు పెట్టారు. భారతదేశపు మొట్టమొదటి ఉపగ్రహం ఆర్యభట్టను 1975 ఏప్రిల్ 19న అప్పటి సోవియట్ యూనియన్ నుండి విజయవంతంగా ప్రయోగించారు. ఇన్‌శాట్ లేదా భారత జాతీయ ఉపగ్రహ వ్యవస్థ అనేది సమాచారం, వాతావరణం, ప్రసారాలు మొదలైన బహుళ ప్రయోజనాలకోసం ఇస్రో తయారుచేసిన ఉపగ్రహాల శ్రేణి. 1983లో మొదలైన ఇన్‌శాట్, ఆసియా, పసిఫిక్ దేశాల్లో అతిపెద్ద ఉపగ్రహాల వ్యవస్థ. ప్రస్తుతం 199 ట్రాన్స్ పాండర్లతో భారతదేశంలోని దాదాపు అన్ని టెలివిజన్, రేడియోలకు మాధ్యమంగా ఉన్న ఈ ఉపగ్రహాలను కర్ణాటకలోని హస్సన్, భోపాల్‌ల నుండి అనుక్షణం పర్యవేక్షిస్తుంటారు. తద్వారా అంత



రిక్ష పరిశోధనల్లో మనదేశం ఎంతో ముందంజలో ఉందని కొనియాడారు. అంతరిక్ష ప్రయోగాల కోసం కోట్ల రూపాయలు ఖర్చు పెడతారని ప్రశ్నించేవారికి దీపావళి పండుగ కోసం పటాసులు కాల్చడానికి దాదాపు 600 బిలియన్ డాలర్లు ఖర్చు చేస్తారనేది ఒక అంచనా ఉందని, అయితే మంగళ్‌యాన్ ప్రయోగం కోసం ఇస్రో కేవలం వెయ్యి కోట్లు మాత్రమే. ఖర్చుపెట్టి విజయం సాధించడం గొప్ప పరిణామమని ఆయన ధీటైన సమాధానం చెప్పారు. ప్రపంచ దేశాలు చేయలేని సాహసం ఇస్రో చేపట్టిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మంగళయాన్ సక్సెస్‌తో భారత్ ప్రపంచ దేశాల సరసన చేరిందని వెల్లడించారు. అంతరిక్ష రంగంలో అధునాతన సామర్థ్యాలు కలిగి ఉన్న కొన్ని దేశాలలో భారత్ ఒకటి. భారత్‌లో ప్రతిష్టాత్మక ప్రయోగ కేంద్రాలున్నాయి. కేరళలో తిరువనంతపురం సమీపాన భూ అయస్కాంత రేఖకు దగ్గరలో ఉన్న తుంబాలో 1962లో మొదటి రాకెట్ ప్రయోగకేంద్రాన్ని నిర్మించారు. అప్పటి శాస్త్రవేత్తలలో అబ్దుల్ కలాం ఒకరు. మొదట కేవలం రాకెట్ల ప్రయోగ కేంద్రంగా ఉన్న తుంబానెమ్మదిగా రాకెట్లకుఅవసరమైన ప్రొపెల్లర్లు, ఇంజన్లు తయారు చేసి అమర్చగలిగి పూర్తిస్థాయి రాకెట్ నిర్మాణ కేంద్రంగా తయారైంది. భారత దేశంలో ఉపగ్రహాల ప్రయోగానికి అత్యంత అనువైన ప్రదేశమైన శ్రీహరికోట నెల్లూరు జిల్లాలో సూళ్లురుపేట దగ్గర ఉంది. ఈఅంత రిక్ష కేంద్రం పేరు 'సతీష్‌ధావన్ అంతరిక్ష కేంద్రం' దీనినే 'షార్' అనికూడాపిలుస్తారు. ఇది భారతదేశంలోని ఉపగ్రహ ప్రయోగ కేంద్రం. ఇక్కడ నుండి ఎన్నో పి.ఎస్.ఎల్.వి, జి.ఎస్.ఎల్.వి ఉపగ్రహాలను విజయవంతంగా ప్రయోగించారు. ప్రస్తుతం ఇక్కడ రెండు లాంచ్ ప్యాడ్‌లు ఉన్నాయి. ఈ రెండింటివల్ల ప్రతి యేడాది ఆరుశాటిలైట్లను ప్రయోగించే వీలుఉంది. బలేశ్వర్ ఒడిశాలోఉంది. శ్రీహరికోటలో ఉన్నట్లు ఇక్కడ శాటిలైట్ల ప్రయోగానికి సౌకర్యాలు లేకున్నా, దీనిని ప్రధానంగా క్షిపణులను ప్రయోగించుటకు ఉపయోగిస్తారు. 2005లో రెండవ లాంచ్‌ప్యాడు ఆపరేషన్‌ను, 2008లో చంద్రయాన్, 2014లో మంగళ్‌యాన్, 2016లో పునర్వినియోగ లాంచి వాహనపు తొలిపరీక్ష, 2016లో ఒకే రాకె ట్టుతో 20 ఉపగ్రహాల ప్రయోగం, అప్పటికి ఇది ఇస్రోరికార్డు, 2017లో ఒకే రాకెట్టుతో 104ఉపగ్రహాల ప్రయోగం ఇది ప్రపంచ రికార్డు. 2017 జిఎస్‌ఎల్‌వి మార్క్ 3 ప్రయోగం, దేశీయంగా అభివృద్ధి చేసిన అత్యంత శక్తివంతమైన క్రయోజెనిక్ ఇంజను విజయవంతమైంది. ప్రసిద్ధమైన ఇస్రో సంస్థ దేశాభివృద్ధి లక్ష్యంగా అంతరిక్ష విజ్ఞానాన్ని అభివృద్ధిచేసే ఉద్దేశంతో ఏర్పాటై, ప్రస్తుతం ప్రపంచంలోని అతరిక్ష రంగసంస్థల్లో ఒకటిగా పేరొందింది. బెంగ ళూరు కేంద్రంగా ఏర్పాటైన ఇస్రో, దేశంలోని వివిధ ప్రదేశాల్లో పరిశోధన, అభివృద్ధి సౌకర్యాలు కలిగిఉంది. ఇస్రో భారతప్రభుత్వపు అంతరిక్షశాఖకు అనుబంధంగా ఉంది. అంతరిక్ష శాఖ ప్రధానమంత్రి, అంతరిక్ష కమిషన్ ఆధీనంలో ఉంటుంది. ఇస్రో కిందవిభా గాలను, సంస్థలను నిర్వహిస్తుంది. అంతరిక్ష కార్యకలాపాలలోకి ప్రైవేట్‌రంగాల భాగస్వామ్యాన్ని మరింతగా పెంచేలక్ష్యంతో ప్రధానమంత్రి అధ్యక్షతన సమావేశమైన కేంద్రకేబినెట్ అంతరిక్ష రంగంలో చాలా కీలకమైన సంస్కరణలకు ఆమోదం తెలిపింది. భారత అంత రిక్ష రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఈ నిర్ణయంతో మన అంతరిక్ష విజ్ఞానాన్ని దేశాభివృద్ధికి ఉపయోగించుకునే సామర్థ్యం మరింతగా పెరుగుతుంది. మన అంతరిక్ష రంగం త్వరితగతిన అభివృద్ధి చెందటమే కాకుండా అంత రిక్ష ఆర్థిక వ్యవహారాల్లో భారత్ అంతర్జాతీయంగా కీలకపాత్ర పోషించేందుకు వీలవుతుంది. ●

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఆయన చాలా తెలివైన వ్యక్తి ప్రధాని మోడీకి పుతిన్ ప్రశంసలు



**మాస్కో, అక్టోబరు 5:** ప్రధాని మోడీపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రశంసల జల్లు కురిపించారు. మోడీ చాలా తెలివైన వ్యక్తి అని అభినందించారు. ఈస్టర్న్ ఎకనామిక్ ఫోర్‌లో పాల్గొన్న పుతిన్ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోడీ నాయకత్వంలో భారత్ సాధించిన విజయాల గురించి ఆయన ఈ సమావేశంలో ప్రస్తావించారు. దేశీయంగా తయారీ రంగాన్ని ప్రోత్సహించేందుకు 2014లో భారత ప్రధాని ప్రారంభించిన ' మేక్ ఇన్ ఇండియా'ను పుతిన్ మెచ్చుకొన్నారు. దేశీయ పరిశ్రమలను ప్రోత్సహించడంలో భారత్ అనుసరిస్తున్న విధానం నుంచి రష్యా ఎంతో నేర్చుకోవాలన్నారు.' ప్రధాని నరేంద్ర మోడీతో నాకు చాలా మంచి రాజకీయ సంబంధాలున్నాయి. ఆయన తెలివైన వ్యక్తి. మోడీ నాయత్వంలో భారత్ గొప్ప ప్రగతిని సాధిస్తోంది. ఇదే అజెండాతో భారత్-రష్యా కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నాయి. స్థానిక పరిశ్రమలను ప్రోత్సహించేందుకు భారత్ వంటి మిత్ర దేశాలు అనుసరిస్తున్న విధానాలను రష్యా కూడా అనుసరించాలనుకుంటోంది' అని పుతిన్ తెలిపారు. జి20 సదస్సులో భాగంగా ఢిల్లీ డిక్లరేషన్‌ను రష్యా ఓ కీలక మైలురాయిగా అభివర్ణించింది. ఉక్రెయిన్‌పై యుద్ధం విషయంలో రష్యా గురించి ప్రస్తావించకుండా శాంతి అంశాన్ని భారత్ నొక్కి చెప్పడం వంటి చర్యలు ఇరు దేశాల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేశాయి.

# భయంతో పనిచేస్తున్నాం



## సిజెఐకి మీడియా సంస్థల లేఖ

**న్యూఢిల్లీ, అక్టోబరు 5:** దేశంలోని దర్యాప్తు సంస్థలు జర్నలిస్టులను విచారించేందుకు, వారి నుంచి పత్రాలు, హార్డ్‌డిస్క్‌లు, ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లు వంటివి స్వాధీనం చేసుకునేందుకు ప్రత్యేక విధివిధానాలను రూపొందించాలని కోరుతూ 15 మీడియా సంస్థలు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్‌కే లేఖ రాశాయి. జర్నలిస్టులపై ప్రతీకార దాడులు జరగకుండా వారు నిజాలు మాట్లాడగలిగినంత కాలం దేశంలో స్వేచ్ఛ సురక్షితంగా ఉంటుందని పాత్రికేయ సంస్థలు దీనిలో పేర్కొన్నాయి. కొద్దిరోజుల క్రితం న్యూస్‌క్లిక్ ఆన్‌లైన్ పోర్టల్‌లో పనిచేసే 46 మంది ఉద్యోగుల ఇళ్లలో ఢిల్లీ పోలీసులు సోదాలు చేశారు. ఈ సందర్భంగా పోర్టల్ వ్యవస్థాపకుడు ప్రబీర్ పుర్కాయస్థను అరెస్టు చేసిన అంశాన్ని లేఖలో ప్రస్తావించాయి. దేశంలోని దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తూ, తమపై ఆయుధాలుగా ఉపయోగిస్తున్నారని ఈ సందర్భంగా వివిధ మీడియా సంస్థలు ఆరోపించాయి. ' దేశంలో చాలా మంది పాత్రికేయులు ప్రతీకార దాడులు జరుగుతాయనే భయంతో పనిచేస్తున్నారు. జాతీయ, అంతర్జాతీయ అంశాలకు సంబంధించి కొంతమంది జర్నలిస్టులు రాసే వార్తలను ప్రభుత్వం అంగీకరించడం లేదు. వారిని కట్టడి చేసేందుకు సోదాల పేరిట ప్రతీకార దాడులకు పాల్పడుతూ భయభ్రాంతులకు గురిచేస్తోంది. పాత్రికేయులు చట్టానికి అతీతులు కారు. అలా ఉండాలని మేము కోరుకోవడం లేదు. కానీ పత్రికా స్వేచ్ఛను అడ్డుకుంటే సమాజంలో ప్రజాస్వామ్య పునాదులపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. జర్నలిస్టులుగా ప్రభుత్వానికి పూర్తి సహకారం అందించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటాం' అని సిజెఐకి రాసిన లేఖలో ఆయా సంస్థలు పేర్కొన్నాయి.



# బైడెన్ శునకానికి.. వైట్‌హౌస్ బై బై!

**వాషింగ్టన్, అక్టోబరు 5:** అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ పెంపుడు శునకం ' కమాండర్' వైట్‌హౌస్‌లో భద్రతా సిబ్బందిపై వరుస దాడులతో బెంబేలెత్తించిన విషయం విదితమే. జర్మన్ షెపర్డ్ జాతికి చెందిన ఈ శునకం ఇటీవలే మరో అధికారిని కరిచి, వార్తల్లో నిలిచింది. ఇది 11వ సారి కావడం విశేషం. ఈ క్రమంలోనే దాన్ని తాజాగా శ్వేతసౌధం నుంచి వేరే చోటికి తరలించినట్లు తెలుస్తోంది. వైట్‌హౌస్ ప్రతినిధతి ఈ మేరకు ఓ ప్రకటన చేశారు. ప్రస్తుతం దాన్ని గుర్తుతెలియని ప్రదేశానికి తరలించినట్లు చెప్పారు.' వైట్‌హౌస్‌లో విధులు నిర్వహించి సిబ్బంది భద్రత విషయంలో అమెరికా అధ్యక్షుడు, ప్రథమ మహిళ చాలా శ్రద్ధ వహిస్తారు' అని జోబైడెన్ సతీమణి జిల్ బైడెన్ కమ్యూనికేషన్స్ డైరెక్టర్ ఎలిజబెత్ అలెగ్జాండర్ తెలిపారు. కమాండర్ విషయంలో అమెరికా సీక్రెట్ సర్వీస్ సిబ్బంది చూపించిన సహనం, అందించిన మద్దతు విషయంలో కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. కమాండర్ ప్రస్తుతం వైట్‌హౌస్ క్యాంపస్‌లో లేదన్నారు. అయితే ఆ శునకాన్ని ఎక్కడికి పంపించేశారు? శాశ్వతంగా తరలించారా? తదితర వివరాలు తెలియరాలేదు. కమాండర్ చివరిసారిగా సెప్టెంబరు 30న వైట్‌హౌస్‌లో కనిపించింది. 2021లో జో బైడెన్ దాన్ని వైట్‌హౌస్‌కు తీసుకొచ్చారు. ఇది 2022 అక్టోబరు నుంచి 2023 సెప్టెంబరు మధ్య కనీసం 11 సార్లు సీక్రెట్ సర్వీస్ అధికారులను కరిచింది. వాస్తవానికి ఈ సంఖ్య ఎక్కువే ఉంటుందని పేర్కొన్నాయి. అంతకుముందు మేజర్ అనే శునకం బైడెన్ వద్ద ఉండేది. అది కొంత మంది సీక్రెట్ సర్వీస్ అధికారుల్ని, శ్వేతసౌధం సిబ్బందిని కరుస్తుండడంతో డెలావర్‌లోని తన మిత్రుల వద్దకు ఆయన పంపించేశారు.

# రూ.100 లంచం తీసుకుంటూ దొరికిన ప్రభుత్వ అధికారి

## 16 యేళ్ల తర్వాత తీర్పు ఇచ్చిన హైకోర్టు!

**ముంబయి, అక్టోబరు5:** లంచం తీసుకోవడం చట్టరీత్యా నేరం. లంచాలను అరికట్టేందుకు ప్రభుత్వాలు అవినీతి నిరోధక సంస్థలను ఏర్పాటు చేసి ప్రజల నుంచి ప్రభుత్వ అధికారులు డబ్బులు తీసుకోకుండా చర్యలు తీసుకుంటారు. అయితే ఓ వ్యక్తి వద్ద ఓ ప్రభుత్వ అధికారి రూ.100 లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. అయితే కేసు నమోదు చేసిన యాంటీ కరెప్షన్ బ్యూరో ఎసిబి స్పెషల్ కోర్టులో ప్రవేశపెట్టింది. అయితే ఈ కేసులో విచారణ జరిపిన కోర్టు నిందితుడిని నిర్దోషిగా విడుదల చేస్తూ తీర్పును ప్రకటించింది. అయితే ఈ తీర్పును సవాల్ చేస్తూ ప్రభుత్వం హైకోర్టుకు వెళ్లగా 16 ఏళ్ల తర్వాత కోర్టు కీలక తీర్పు ఇచ్చింది. 2007లో చోటు చేసుకున్న అవినీతి సంఘటనకు సంబంధించి తాజాగా బాంబే హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఓ వ్యక్తి నుంచి ఒక ప్రభుత్వ వైద్య అధికారి రూ.100 లంచం తీసుకుంటూ ఎసిబి అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిపోయిన ఘటనలో నిందితుడిని బాంబే హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. 2007లో లంచంగా రూ.100 తీసుకోవడం చాలా చిన్న విషయమని, ప్రభుత్వ వైద్య అధికారిని నిర్దోషిగా విడుదల చేస్తూ కీలక తీర్పు చెప్పింది. గతంలో ట్రయల్ కోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించిన జస్టిస్ జితేంద్ర జైన్‌తో కూడిన సింగిల్ బెంచ్ ఈ తీర్పును వెలువరించింది. ఈ తీర్పు సందర్భంగా 16 ఏళ్ల తర్వాత కింది కోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేయడంపై కోర్టు ఆశ్చర్యం వ్యక్తం చేసింది. కేసు వివరాల్లోకి వెళితే మహారాష్ట్ర పుణె జిల్లాలోని ఫౌడ్ గ్రామంలో ఉన్న గ్రామీణ ఆసుపత్రిలో వైద్యాధికారిగా డాక్టర్ అనిల్ షిండే పనిచేసేవారు. అదే గ్రామానికి చెందిన ఎల్టీ పింగళే అనే వ్యక్తి తన మేనల్లుడు చేసిన గాయాలను ధృవీకరించడానికి డాక్టర్ సర్టిఫికెట్ కోసం డాక్టర్ అనిల్ షిండే దగ్గరికి వెళ్లాడు. అయితే ఆ సర్టిఫికెట్‌ఇచ్చేందుకు డాక్టర్ అనిల్ షిండే రూ.100 లంచం ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు ఎల్టీ పింగళే ఆరోపించాడు. అయితే ఈ విషయంపై ఎసిబి అధికారులకు ఎల్టీ పింగళే ఫిర్యాదు చేయగా డాక్టర్ అనిల్ షిండే డబ్బులు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. దీంతో కేసు నమోదు చేశారు. అయితే ఈ కేసులో విచారణ జరిపిన ట్రయల్ కోర్టు 2012లో డాక్టర్ అనిల్ షిండేను నిర్దోషిగా విడుదల చేస్తూ తీర్పును ఇచ్చింది. అయితే ఈ కేసులో ఎలాంటి మెరిట్ లేదని తేల్చిన బాంబే హైకోర్టు నిందితుడిగా ఉన్న డాక్టర్ అనిల్ షిండే నిర్దోషి అని తేల్చింది. దీంతో ట్రయల్ కోర్టు ఇచ్చిన తీర్పును సమర్థిస్తూ తీర్పు వెలువరించింది. అయితే ఈ ఘటన 2007లో జరిగితే ట్రయల్ కోర్టు 2012లో తీర్పు వెలువరించింది. అయితే ఇన్ని సంవత్సరాల తర్వాత 2023లో తీర్పును సవాల్ చేయడాన్ని బాంబే హైకోర్టు తప్పు పట్టింది. ఈ సందర్భంగా అవినీతి నిరోధక చట్టంలోని కొన్ని నిబంధనలను కోర్టు గుర్తు చేసింది. సంతృప్తి కోసం ఇచ్చిన లంచం చిన్నదైతే సదరు ప్రభుత్వ అధికారిని అవినీతిపరుడిగా భావించడానికి కోర్టు నిరాకరించవచ్చని తెలిపింది.

# సిక్కింలో కొనసాగుతున్న వరదలు

## 14 మంది మృతి, 100 మందికిపైగా అదృశ్యం



**గ్యాంగ్‌టక్, అక్టోబరు 5:** సిక్కింలో క్లౌడ్ బరస్ట్ వల్ల భారీ విధ్వంసం సంభవించింది. సౌత్‌లొనాక్ సరస్సుకి వరదలు పోటెత్తడంతో తీస్తా నది నీటి మట్టం పెరిగింది. దీంతో తీవ్ర ఆస్తి, ప్రాణ నష్టం జరిగింది. అయితే భారీ వర్షాలు కురిస్తే లొనాక్ సరస్సు ప్రమాదకరంగా మారుతుందని గతంలోనే ఓ నివేదిక వెల్లడించింది. జియోమార్ఫాలజీ జర్నల్ 2021లో ప్రచురించిన ఓ అధ్యయనం ప్రకారం ఆ సరస్సుపై భారీ వర్షాలు కురిస్తే తీర ప్రాంత ప్రజలకు పెను ముప్పు పొంచి ఉంటుంది. అక్టోబర్ 3,4 దక్షిణ లొనాక్ సరస్సుపై భారీ వర్షం కురిసింది. దీంతో తీర ప్రాంతంలోవరదలు సంభవించాయి. వరదల ధాటికి 14 మంది మరణించారు. 22 మంది సైనిక సిబ్బందితో సహా 102 మంది గల్లంతయ్యారు. ఈ ఘటన సిక్కింలో అతిపెద్ద జలవిద్యుత్ ప్రాజెక్టు అయిన చుంగ్తాంగ్ డ్యామ్‌కు డ్యామేజ్ చేసింది.

వరదల ప్రభావం పొరుగునే ఉన్న వెస్ట్ బెంగాల్ రాష్ట్రాన్ని తాకింది. తీస్తా నదికి దిగువనున్న ప్రాంతాలకు భారీగా వరద వచ్చి చేరింది.

బెంగాల్‌లోని కాళింపాంగ్ జిల్లా తీస్తా బజార్‌లో ఇళ్లలోకి వరదల నీరు చేరింది. కొన్ని ఇళ్లు కొట్టుకుపోగా మరికొన్ని ఇళ్లల్లో పూర్తిగా ధ్వంసమయ్యాయి. సిక్కింలో మొత్తంగా 11 వంతెనలు కొట్టుకుపోయియి. వేలాదిగా నిరాశ్రయులయ్యారు. దీంతో ప్రభుత్వం సహాయక చర్యలు ముమ్మరం చేసింది.

# మణిపూర్‌లో మళ్లీ హింస.. ఇళ్లు తగులబెట్టిన దుండగులు



**ఇంఫాల్, అక్టోబరు 5:** మణిపూర్‌లో హింసాత్మక ఘటనలు చల్లారడంలేదు. నిత్యం ఏదో ఓ ప్రాంతంలో నిరసనకారులు ఆందోళనలు చేస్తున్నారు. తద్వారా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నారు. తాజాగా రాష్ట్ర రాజధాని ఇంఫాల్‌లో గుర్తుతెలియని దుండగులు ఇళ్లకు నిప్పు పెట్టారు. బుధవారం రాత్రి 10 గంటలకు ఈ ఘటన జరిగిందని పోలీసులు తెలిపారు. వారు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఇంఫాల్ పశ్చిమ జిల్లా పట్సోయి పోలీసు పరిధి న్యూ కెయిథెల్ మన్బిలో రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు కాల్పులకు తెగబడ్డారు. ఆ తర్వాత రెండు ఇళ్లకు నిప్పు పెట్టి అక్కడి నుంచి పారిపోయారు. భద్రతా బలగాలు మంటలను అదుపులోకి తెచ్చారు. మణిపూర్‌లో కుకేయి, మైతేయి తెగల మధ్య రిజర్వేషన్ అంశంలో చెలరేగిన వివాదం చినికి చినికి గాలివానలా మారింది. ఇరు వర్గాలు ఘర్షణలతో రాష్ట్రం అట్టుడుకింది. తర్వాత జరిగిన హింసాత్మక ఘర్షణల్లో 175 మంది మృత్యువాత పడ్డారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. అదే సమయంలో ఓ వర్గం మహిళలపై లైంగిక దాడులు జరిగిన విడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ విడియోలు దేశ ప్రజల్ని దిగ్భ్రాంతికి గురి చేశాయి. హింసను ఆపడంలో విఫలం అవడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు మందలించింది.

# గ్రేటర్ నోయిడాలోఘోరం.. ఉపాధ్యా యురాలిపై అత్యాచారం

**న్యూఢిల్లీ, అక్టోబరు 5:** ఉపాధ్యాయురాలిపై పాఠశాల యజమాని అత్యాచారానికి పాల్పడిన ఘటన గ్రేటర్ నోయిడా పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకరి వెళితే గ్రేటర్ నోయిడా పరిధిలోని సెక్టార్ సిగ్మా-2లో ఓ మహిళ ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వర్తిస్తుంది. ఈ క్రమంలో ఆమెపై పాఠశాల యజమాని కన్నేశాడు. దీంతో ఓ రోజు పని ఉందంటూ సదరు వ్యక్తి ఉపాధ్యాయురాలిని పాఠశాలకు పిలిపించాడు. ఒంటరిగా ఉన్న తనపై ఆ వ్యక్తి అత్యాచారానికి పాల్పడ్డారు. అయితే ఇటీవలే ఆ ఉపాధ్యాయురాలు తనకు జరిగిన అన్యాయాన్ని తన భర్తకు తెలిపింది. దీంతో భార్యభర్తలు ఇద్దరూ పోలీసులను ఆశ్రయించారు. విచారణలో భాగంగా స్కూల్ యజమానిని తనను అత్యాచారం చేశాడని, ఆ తతంగాన్ని విడియో రూపంలో రికార్డ్ చేశాడని ఆరోపించింది. అలా చాలా సార్లు ఆ విడియోను చూపించి తనను బ్లాక్‌మెయిల్ చేసి తనపై పలు మార్లు అత్యాచారానికి పాల్పడ్డాడని పోలీసులకు వెల్లడించింది. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు నిందితుడిపై ఐసిసి 376, 507 సెక్షన్ల కింద సెప్టెంబరు 29న ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ మేరకు సెక్టార్ బీటా-2 పోలీసులు నిందితుడిని మంగళవారం చుహద్‌పూర్ అండర్‌పాస్ సమీపంలో అడ్డగించి అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతడిని స్థానిక కోర్టులో హాజరుపరచగా జ్యుడీషియల్ కస్టడీకి తరలించినట్లు పోలీసులు వెల్లడించారు.

## దేశంలో కరోనా తాజా కేసులు -38

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్5:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 38 కేసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,98,954కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,66,524 మంది కోలుకోగా 396మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

# ఇరాన్ అక్రమ ఆయుధాలు ఉక్రెయిన్‌కు అమెరికా కీలక నిర్ణయం



**వాషింగ్టన్, అక్టోబరు 5:** ఇరాన్ నుంచి గతేడాది స్వాధీనం చేసుకొన్న ఆయుధాలు, మందుగుండును ఉక్రెయిన్‌కు పంపించాలని అమెరికా నిర్ణయించింది. గతేడాది డిసెంబర్‌లో ఎటువంటి దేశ ఫ్లాగ్ లేకుండా మార్వాన్-1 అనే నౌక అనుమానాస్పద స్థితిలో యెమన్‌కు వెళుతుండగా, అమెరికాకు చెందిన సెంట్రల్ కమాండ్ దళాలు తనిఖీలు చేశాయి. ఆ సమయంలో 7.62 క్యాలిబర్ రకానికి చెందిన దాదాపు 11 లక్షల తూటాలు దొరికాయి. వీటితో పాటు వేలకొద్ది రైఫిల్స్‌ను కూడా స్వాధీనం చేసుకొంది. ఇక్కడ దొరికిన తూటాలను సోవియట్ కాలం నాటి తుపాకులు, లైట్ మెషీన్‌గన్స్‌లో ఉపయోగిస్తారు. అంతేకాకుండా ఫ్రాన్స్ దళాలు మరో 3వేల తుపాకులు, 23 యాంటీ ట్యాంక్ గైడెడ్ క్షిపణులను కూడా స్వాధీనం చేసుకొనేందుకు అమెరికా సాయం చేసింది. అమెరికా ప్రభుత్వం ఈ మందుగుండుపై ఇరాన్‌కు చెందిన రివల్యూషనరీ గార్డ్స్‌కు వ్యతిరేకంగా పౌర సంపత్తి జప్తు విధానంలో యాజమాన్య హక్కులను సంపాదించింది. ఈ మందుగుండు యెమన్‌లో ఇరాన్ మద్దతుతో పోరాడుతున్న హౌతి రెబల్స్‌కు పంపిస్తున్నట్లు అనుమానిస్తున్నారు. దీనిపై అమెరికా సెంట్‌కామ్ స్పందిస్తూ' ఈ ప్రాంతంలో ఇరాన్ పంపే ఆయుధ సాయాన్ని మా సహచరులు, భాగస్వాములతో కలిసి చట్టపరమైన పద్ధతిలో అడ్డుకొంటాము' అని పేర్కొంది. మరోవైపు గతేడాది ద్వితీయార్థం నుంచి ఇరాన్ కూడా రష్యాకు సాయుధ సాయం చేస్తోందనే ఆరోపణలు ఎదుర్కొంటోంది. ఫలితంగా నాటోలో ఆయుధ కొరత ఏర్పడే పరిస్థితి నెలకొంది. ఈ విషయాన్ని నాటో మిలటరీ కమిటీ చైర్మన్ ఆడమ్ రాబ్ బ్యూరో వెల్లడించారు. ఈ నేపథ్యంలో బైడెన్ కార్యవర్గం స్వాధీనం చేసుకొన్న ఆయుధాలను ఉక్రెయిన్‌కు అందించాలని నిర్ణయించింది. ఈ క్రమంలో భాగంగా ఇప్పటికే సోమవారం 10 లక్షల తూటాలను ఉక్రెయిన్‌కు అందించింది. ఈ విషయాన్ని బుధవారం ప్రకటించింది. దీంతో ఆయుధాల కోంస ఉక్రెయిన్ నుంచి వస్తున్న ఒత్తిడి కొంత తగ్గుతుందని భావిస్తున్నారు.

# నీ ఛానల్ మూసేయ్ - యూట్యూబర్‌పై మద్రాసు హైకోర్టు ఆగ్రహం



**చెన్నై, అక్టోబరు 5:** రోడ్లపై బైక్‌తో స్టంట్‌లు చేసి ప్రమాదానికి గురైన కేసులో అరెస్టయిన ఓ యూట్యూబర్‌కు బెయిల్ ఇచ్చేందుకు మద్రాసు హైకోర్టు నిరాకరించింది. ర్యాష్ డ్రైవింగ్‌పై యువతను ప్రేరేపిసేఉన్న అతడు గుణపాఠం నేర్చుకోవాల్సి ఉందేనని న్యాయస్థానం ఆగ్రహించింది. అతడు తన యూట్యూబ్ ఛానల్‌ను మూసివేయాలని ఆదేశించింది. అసలేం జరిగిందంటే..తమిళనాడు చెందిన టిటిఎఫ్ వాసన్ యూట్యూబ్‌లో చాలా పాపుపర్. బైక్ స్టంట్లు, రోడ్ ట్రిప్పులపై విడియోలు చేసి పోస్ట్ చేస్తుంటాడు. అతడి ఛానల్‌కు లక్షల మంది ఫాలోవర్లున్నారు. సెప్టెంబరు 17న అతడు ఓ రోడ్ ట్రిప్‌లో భాగంగా చెనైక్న-వేలూరు హైవేపై ప్రయాణిస్తూ ప్రమాదానికి గురయ్యాడు. దమాల్ సమీపంలో బైక్‌పై స్టంట్స్ చేస్తుండగా అదుపు తప్పి రోడ్డు పక్కకు దూసుకెళ్లాడు. అయితే ఆ సమయంలో అతడు హెల్మెంట్, రేస్ సూట్ వేసుకుని ఉండడంతో పెను ప్రమాదం తప్పింది. అతడి చేతికి ఫ్రాక్చర్ అయింది. ఈ ప్రమాదానికి సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు అతడిని అరెస్టు చేసి కస్టడీలోకి తీసుకున్నారు. సెప్టెంబరు 26న అతడి బెయిల్ పిటిషన్‌ను కాంచిపురం సెషన్స్ కోర్టు తిరస్కరించింది. ఈ క్రమంలోనే అతడు మద్రాసు హైకోర్టును ఆశ్రయించాడు. వాసన్ పిటిషన్‌పై రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం గురువారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా ప్రభుత్వం తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదిస్తూ' వాసన్‌కు యూట్యూబ్‌లో 45 లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు. అతడు రూ.20 లక్షల ఖరీదు చేసే బైక్‌పై రూ.3 లక్షల రేస్ సూట్ ధరించి ప్రమాదకర ర్యాష్ డ్రైవింగ్ వైపు ప్రేరేపిస్తున్న అతడి బెయిల్ పిటిషన్‌ను కొట్టివేస్తున్నాం. ఇది అతడికో గుణపాఠం కావాలి. ఇక ఆ యూట్యూబర్ తన ఛానల్‌ను తక్షణమే మూసివేయాలి' అని కోర్టు ఆదేశించింది. ఈ తర్వాతే కోర్టును ఆశ్రయించాలని వాసన్‌కు సూచించింది. అయితే ప్రమాదంలో గాయపడ్డ అతడికి అవసరమైన చికిత్సను అందించాలని జైలు అధికారులను న్యాయస్థానం ఆదేశించింది.


BAJAJ FINSERV

బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యూవెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;
(b) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(c) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(d) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే ఐడీ కార్డ్/పాన్ (PAN) కార్డ్‌ను తీసుకురావాలి.

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యూవెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(13-10-23) బాన్స్‌వాడ కామరెడ్డి జీఎల్; P55MGOL5082164, 5097782. భద్రాచలం ఆర్‌టీసీ బస్ స్టాండ్; PX73GOL5079570, 5089101, 5094320. భోధన్ నాందేడ్ మైన్ రోడ్ జీఎల్; P90HGOL5089834, 5096312, 5094062, 5105680. (14-10-23) హాలియా; P96UGOL5081075, 5089696. జగిత్యాల ధర్మపురి రోడ్ జీఎల్; PU61GOL5096295. జమ్మికుంట P6V1GOL5071456. జనగాం బాలాజీ నగర్ జీఎల్; PZ29GOL5073326. (16-10-23): కామరెడ్డి జీఎల్; P86QGOL5104723. కరీంనగర్ జీపీసీ టవర్స్ జీఎల్; P565GOL5091487. ఖమ్మం జీఎల్; PB54GOL5081019, 5094406. ఖమ్మం జమ్మిబండ రోడ్ జీఎల్; P546GOL5080424, 5094970. (17-10-23): మంచిర్యాల; P544GOL5071292. మెదక్ టీఎల్ బ్రాహ్మణ్ స్ట్రీట్ టిఎల్; P92HGOL5084198. నల్గొండ P558GOL5090763. నిజామాబాద్ వినాయక్ నగర్ జీఎల్; P561GOL5105723. (18-10-23) సదాశివపేట్ రాచయ్య నగర్ జీఎల్; P91HGOL5082108, 5088461, 5095213. సహద్‌నగర్ వెంకటేశ్వర కాలోనీ జీఎల్; P22DGOL5088688. సంగారెడ్డి; P4D3GOL5082639. సతుపల్లి సూపర్‌మార్కెట్ జీఎల్; P94HGOL5072883, 5093976, 5096100, 5104710. (20-10-23) వరంగల్ కేయూ క్రాస్‌రోడ్ జీఎల్; P592GOL5073700, 5088577, 5106118. యెల్లందు మైన్ రోడ్ జీఎల్; P20QGOL5089152, 5104606.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్


# పేదవారికి ఆరోగ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## బాబు చేయలేని పని జగన్ చేశారు మంత్రి రోజా

**పుత్తూరు, అక్టోబరు 5 ప్రభాతవార్త :** పేదల ఆరోగ్యానికి సంబంధించి రాష్ట్రంలో 40 ఏళ్ల అనుభవం అని చెప్పుకునే చంద్రబాబునాయుడు అమలు చేయలేని పలు పథకాలను కేవలం నాలుగేళ్లలోనే ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అమలు చేశారని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, క్రీడల శాఖ మంత్రి ఆర్.కె.రోజా తెలిపారు. ప్రతి పేదవానికి ఆరోగ్యాన్ని అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఆరోగ్య సురక్ష పథకాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. గురువారం గేట్‌పుత్తూరులో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాలను వివరించారు. ఆరోగ్యం కోసం పేదవాడు అప్పుల పాలవకూడదని దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి ఆరోగ్యశ్రీ తీసుకువస్తే... జగన్మోహనరెడ్డి దాదాపు 3300 వ్యాధులు, పరీక్షలను ఆరోగ్యశ్రీ కిందకు తీసుకువచ్చారని తెలిపారు. గత నాలుగేళ్లలో 1.40 కోట్ల కుటుంబాల ఆరోగ్యం కోసం రూ. 8,865 కోట్లను ఖర్చు పెట్టారన్నారు. శస్త్ర చికిత్స చేసుకున్న తర్వాత జీవనోపాధి కోల్పోయిన వారికి ఆరోగ్య ఆసరా ద్వారా రూ. 5,000 వేల చొప్పున 16.19 లక్షల మందికి రూ. 1,004 కోట్లను అందించారని తెలిపారు. వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం కింద బాలింతలు, పిల్లల పౌష్టికాహారం కోసం 35 లక్షల మందికి సుమారు రూ. 6,687 కోట్లు ఇచ్చారని, వైఎస్సార్ కంటి వెలుగు కింద రూ.113 కోట్లతో కంటి ఆపరేషన్లు చేయించారని తెలిపారు. మొత్తం 7,668 అత్యవసర అంబులెన్స్‌లు, 910 మొబైల్ క్లినిక్ అంబులెన్స్‌లను అందుబాటులోకి తీసుకువచ్చారన్నారు. ఒక్క ఫోన్ కాల్‌తోనే 108, 104 సర్వీసులు ప్రజలకు సేవ చేస్తున్నాయని తెలిపారు. మునిసిపల్ కమిషనర్ కె.ఎల్.ఎన్.రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష ద్వారా పుత్తూరు మునిసి పాలిటీలోని పల్లూరు, రాచపాలెం, సత్యనారాయణకాలనీ, దాసరిగుంట వీధి, గోవిందపాలెం, అంబేద్కర్ సర్కిల్, పిళ్లారిపట్టు సచివాలయాల పరిధిలో 7716 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారని తెలిపారు.



# బ్యాంకుల చుట్టూ తిరగక్కర లేకుండా రైతుల రుణం కోసం కేంద్రం వెబ్ పోర్టల్

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త :** బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలు, వడ్డీ వ్యాపారుల చుట్టూ తిరిగే శ్రమ లేకుండా రైతులకు పంట రుణాల మంజూరును సులభతరం చేస్తూ కేంద్రం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా వెబ్ పోర్టల్‌ను రైతులకు అందుబాటులోకి తెచ్చింది. ఇప్పటి వరకూ అన్నదాతలకు రుణాలు మంజూరు చేసేందుకు ఎలాంటి డిజిటల్ ప్లాట్‌ఫామ్ అందుబాటులో లేదు. తాజాగా తీసుకొచ్చిన ఈ కొత్త వెబ్ పోర్టల్ ద్వారా రైతులు వ్యవసాయ రుణాలు తీసుకునే వెసులు బాటును కల్పించింది. అన్నదాతలకు తక్కువ వడ్డీకి రుణాలు అందించేందుకు పీఎం కిసాన్ రిన్ పోర్టల్ అనే ఒక వెబ్ సైట్‌ను తాజాగా కేంద్ర ఆర్థిక శాఖ, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రులు నిర్మలాసీతారామన్, నరేంద్రసింగ్ తోమర్‌లు ప్రారంభించారు. రైతులకు కేంద్రం అందిస్తున్న అన్ని రకాల పథకాలతో పాటు, రుణాలు, వాటి వడ్డీ రేట్లతో సహా పూర్తి వివరాలను కిసాన్ రిన్ పోర్టల్ ద్వారా అందించడం జరుగుతుంది. ఈ పోర్టల్‌లో రైతుల పూర్తి డేటా, రుణాల మజూరు, వడ్డీ రాయితీ, వాటిని క్లెయిమ్ చేసుకోవడం వంటి సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి. ఈ పోర్టల్‌లో 97 కమర్షియల్ బ్యాంకులు, 58 రీజనల్ రూరల్ బ్యాకులు, 512 సహకార బ్యాంకులు అందుబాటులో ఉండి రైతులుకు రుణాలు మంజూరు చేస్తాయి.

# రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాలకు ఐటి శాఖ నోటీసులు

## కొమురవెల్లి, రాజన్న, బాసర ఆలయాలకు తాఖీదులు

## హిందూ సంఘాలు, భక్తుల ఆగ్రహం

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త :** తెలంగాణలోని ప్రముఖ దేవాలయాలకు ఐటీ శాఖ నోటీసులు జారీ చేసింది. ఆదాయపు పన్ను కట్టాలంటూ కొమురవెల్లి మల్లికార్జున స్వామి, బాసర సరస్వతి, వేములవాడ రాజన్న దేవాలయాలకు తాఖీదులు పంపడం చర్చనీయాంశంగా మారింది. ఐటీ శాఖ నోటీసులు జారీ చేసిన జాబితాలో కొమురవెల్లి మల్లన్న స్వామి దేవాలయం తొలి స్థానంలో ఉంది. కొమురవెల్లి దేవస్థానం రూ.కోట్ల ట్యాక్స్ కట్టాలనీ, సకాలంలో పన్ను కట్టని కారణంగా మరో రూ.3 కోట్లు జరిమానా రూపంలో చెల్లిం చాలని నోటీసులలో పేర్కొన్నారు. ఐటీ రిటర్న్‌ల దాఖలు, 12ఏ రిజిస్ట్రేషన్ గడువు గత నెల 30వ తేదీతో ముగిసింది. ఈ దేవాలయం ఐటీ రిటర్న్లు దాఖలు చేయకపోవడంతో పాటు 12ఏ రిజిస్ట్రేషన్ చేయించుకోకపోవడంతో ఈ నోటీసులు జారీ చేశారు. అలాగే, వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయానికి కూడా ఐటీ శాఖ నోటీసులు జారీ చేసింది. లెక్క ప్రకారం చెల్లించాల్సిన ఆదాయపు పన్ను కట్టలేదంటూ నోటీసులు జారీ చేయడంతో పాటు వెంటనే సంబంధిత మొత్తాన్ని చెల్లించాలని నోటీసులలో పేర్కొంది. అలాగే, బాసరలోని సరస్వతి అమ్మవారి ఆలయంతో పాటు ఇంకా పలు దేవాలయాలకు సైతం నోటీసులు అందాయి. కాగా, రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాలకు ఐటీ శాఖ నోటీసులు జారీ చేయడం తీవ్ర చర్చ నీయాంశంగా మారింది. ఐటీ శాఖ నోటీసులపై భక్తులు, హిందూ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. వ్యాపార సంస్థలు, వ్యక్తుల విషయంలో వ్యవహరించినట్లు ఆలయాలపై ఐటీ శాఖ కఠిన వైఖరిని అవలంబించడం సరికాదని పేర్కొంటున్నారు. పన్నులు ఎగ్గొట్టే వ్యాపారులను వదిలిపెట్టి ఆధ్యాత్మిక కేంద్రమైన దేవాలయాలకు పన్ను కట్టాలని నోటీసులు ఇవ్వడం ఏమిటని ప్రశ్ని స్తున్నారు. దేవాలయాలకు ఐటీ శాఖ నోటీసులు ఇవ్వడం ఎంతవరకు సమం జసమనీ, ఇది హిందువుల మనోభావాలను దెబ్బతీయడమేనని మండిపడుతున్నాయి.



వెంకటస్వామి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న బిజెపి రాష్ట్రష అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి, పార్టీ నాయకులు సంజయ్, లక్ష్మణ్, వివేక్ వెంకటస్వామి తదితరులు

# ఘనంగా వెంకటస్వామి 94వ జయంతి వేడుకలు

**హైదరాబాద్(సైఫాబాద్), అక్టోబరు 5, ప్రభాతవార్త:** కేంద్ర మాజీమంత్రి జి. వెంకటస్వామి (కాకా) 94వ జయంతి వేడుకలు గురువారం ట్యాంక్‌బండ్ వద్ద గల ఆయన విగ్రహం ఎదుట ఘనంగా జరిగాయి. ఆయన విగ్రహానికి, చిత్ర పటానికి కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్, రాజ్యసభ సభ్యుడు డా.కె.లక్ష్మణ్, జాతీయ కార్యవర్గ సభ్యుడు జి.వివేక్ వెంకటస్వామి, మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య, కార్యనిర్వాహక అధ్యక్షుడు జంగా శ్రీనివాస్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జి.కిషన్‌రెడ్డి మాట్లాడుతూ వెంకటస్వామి పేదప్రజలకు విశేషమైన సేవలు అందించారని, కార్మికుల సంక్షేమం, హక్కులు, రక్షణ కోసం అనేక చట్టాలను తీసుకువచ్చారని గుర్తు చేశారు.

# ఆశ్వారావుపేటలో ఉరి వేసుకొని యువ జంట ఆత్మహత్య

**అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండల కేంద్రంలో ఓ యువ జంట ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీస్‌లు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దమ్మపేట మండలం నెమలిపేట గ్రామానికి చెందిన రమ్య(21)



అశ్వారావుపేట పట్టణంలోని ఓ బట్టల దుకాణంలో పనిచేసేది. అదే షాప్‌లో పనిచేస్తున్న పట్టణంలోని మద్ది రావమ్మగుడి సెంటర్‌కు చెందిన యర్రం కృష్ణ(24)తో ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. దీంతో వీరు ఇరువురు మూడేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. అప్పటి నుండి స్థానికంగానే జీవిస్తున్నారు. కొంత కాలం తరువాత రమ్య దుకాణంలో మానేసి ఇంటి వద్దే ఉంటుండగా కృష్ణ తాపీ పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అంత వరకూ బాగానే ఉండగా గత కొంత కాలంగా ఇరువురి మధ్య మనస్పర్థలు రావడంతో గొడవలు జరుగుతున్నట్లు స్థానికుల ద్వారా సమాచారం. గురువారం భార్యభర్తలు ఇరువురు పట్టణంలో ఓ వైద్యశాలకు వెళ్ళి తిరిగి ఇంటికి వెళ్ళి తలుపులు వేసుకున్నారు. ఎంతకీ తలుపులు తీయక పోవడంతో స్థానికులు తలుపులు పగలగొట్టి లోపల చూశారు. కాగా రమ్య మంచంపై విగత జీవిగా పడి ఉండగా కృష్ణ ఫ్యాన్‌కు వేలాడు తూ మృతిచెంది కనిపించాడు. సమాచారం అందుకున్న పోలీస్‌లు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. సిఐ కరుణాకర్ మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ప్రాథమిక చికిత్స నుంచి ప్రాణాంతక వ్యాధులకూ వైద్య సేవలు

- మెడికల్ కళాశాలల ఏర్పాటుతో పేద, కూలీల, రైతుల పిల్లలు డాక్టర్లవుతున్నారు: మంత్రి హరీశ్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రాథమిక చికిత్స నుంచి ప్రాణాం తక వ్యాధులకు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో చికిత్సలు అందించడం జరుగుతుందని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో గురువారం రూ. 3.50 కోట్లతో నిర్మించిన ప్రభుత్వ సర్వజన వెయ్యి పడకల వైద్యశాల నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సిద్దిపేటలో ప్రభుత్వ అసుపత్రిని వంద పడకల నుంచి వెయ్యి పడకల అసుపత్రి స్థాయికి తీసుకరావడం జరిగిందన్నారు. తెలంగాణ సాధించుకోవడం సిఎం కెసిఆర్ కావడంతోనే వెయ్యి పడకల అసుపత్రిని నిర్మించుకున్నామన్నారు. ప్రతి జిల్లాకో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసుకున్నామన్నారు. మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేసుకోవడం వలన పేద, కూలీల, రైతుల పిల్లలు డాక్టర్లగా తయారు అవుతున్నారని పేర్కొన్నారు. అసుపత్రిలో సౌకల సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని గాంధీ, ఉస్మానియా అసుపత్రుల్లో అందే వైద్య సేవలు ఇక్కడ లభిస్తాయన్నారు. 280 మంది వైద్యులు అసుపత్రిలో రాత్రింభవళ్లు వైద్య సేవలు అందిస్తారని తెలిపారు.సిద్దిపేట మెడికల్ కాలేజీలో 175 మంది ప్రతి యేటా అడ్మిషన్లు పొందుతున్నారని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి ఇక్కడికి వచ్చి వైద్య విద్యను చదువుతున్నరంటే తెలంగాణ ఎంత అభివృద్ధి చెందిందో అర్థమవుతుందన్నారు. గతంలో సిద్దిపేట ప్రాంత వాసులు గాంధీ, ఉస్మానియా అసుపత్రికి వైద్య కోసం వెళ్లే వారని నేడు వైద్య సేవలు ఇక్కడే అందుతాయన్నారు. క్యాన్సర్ బ్లాక్ నిర్మాణానికి సైతం శంకు స్థాపన చేసుకోవడం జరిగిందని క్యాన్సర్ చికిత్స కూడా ఇక్కడే అందించడం జరుగుతుందన్నారు. అసుపత్రిలో 40 పడకల డయాలసిస్ బెడ్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 15 అత్యాధునిక అపరేషన్ థియేటర్లు ఏర్పాటు చేశామన్నారు. 100 ఐసీయూ పడకలతో సేవలు అందించనున్నట్లు తెలిపారు. రూ.23 కోట్లఓ 50 పడదల సూపర్ స్పెషాలిటీ క్రిటికల్ కేర్ బ్లాక్ ఏర్పాటు చేయబోతున్నట్లు వివరించారు. ప్రతి యేటా 62 మంది పీజీ విద్యార్థులు చదివే అవకాశం ఉందన్నారు. ఇక నుంచి స్టాఫ్ నర్సుల పేరును మారుస్తూ నర్సింగ్ డాక్టర్‌గా పిలుస్తే ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. సిద్దిపేట ప్రాంతంలో సిఎం కెసిఆర్ కరువు అనే మాట లేకుండా చేశారని తెలిపారు. సిద్దిపేటలో వెయ్యి పడకల అసుపత్రిని ఏర్పాటు చేయడంతో నా జన్మదైన్యమైందన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశరమ్మ, సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, ఎండి చంద్రశేఖర్‌రెడ్డి, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ విమలథామస్ తదితరులు మాట్లాడారు. సమావేశంలో ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి, మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు, ప్రజాప్రతినిధులు, అధికారులు, డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



గురువారం సిద్దిపేటలో వెయ్యి పడకల ఆసుపత్రిని ప్రారంభిస్తున్న ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు

# సిఎంకు నైతిక విలువలుంటే రాజీనామా చేయాలి

## సంసారం చేయలేకపోతున్న స్పౌజెస్

## టిఎస్‌పిఎస్‌సిని అంగట్లో అమ్మకానికి పెట్టారు: ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త :** తెలంగాణలో ముఖ్యమంత్రి కెసిఆర్ పాలన చూస్తే తెలంగాణ ఎందుకు వచ్చిందని బాధ అనిపిస్తుందని పాలనను స్తంభింపచేసిన ముఖ్యమంత్రికి నైతికతవుంటే వెంటనే రాజీనామా చేయాలని ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి విమర్శించారు. గురువారం గాంధీభవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ గత 15రోజులుగా కెసిఆర్ చీకట్లోకి వెళ్ళిపోయారని ఎకసెక్కాలు చేశారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ అంగట్లో అమ్మకానికి పెట్టిన సరుకుగా మారిందని ఆవేదన చెందారు. ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులు ఒకే చోట పనిచేసే అవకాశం కల్పించాలని కొని ఏళ్ళుగా పోట్లాడుతున్నా ముఖ్యమంత్రి ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగ భార్యభర్తలు సంసారంచేయలేని దుస్థితికి తీసుకొచ్చారు. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులతో ఫ్రెండ్లీగా వుంటుందని ఆయన భరోసా నింపారు.నిరుద్యోగ యువత మెగా డిఎస్సీ కోసం రోడ్లు ఎక్కుతున్నా పట్టించుకోవడంలేదు. తెలంగాణ ఉద్యమకాలంలో ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల పాత్ర చాలగొప్పది అలాంటి వారి పట్ల చాలా ఉదాసీ నంగా ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారు. బిస్వాల్ కమిటీ నివేదిక ప్రకారం ఒకలక్షా 90వేల ఖాళీలు ప్రభుత్వ శాఖల్లో ఉండగా వాటిని భర్తీకి చర్యలు చేపట్టలేదు. ప్రభుత్వం ప్రకటించిన 5శాతం ఐఆర్ పునఃసమీక్ష చేయాల్సిన అవసరం వుంది. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 20శాతం మధ్యంతర భృతి పెంచాలని ఆయన కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగాన జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగ ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని తెలిపారు.



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న నర్సయ్యగౌడ్, చక్రవర్తి, సురేష్, మనోహార్ తదితరులు

# సిఎం గారూ .. మా సమస్యలపై దృష్టి సారించండి

## తెలంగాణ గెజిటెడ్ పాలిటెక్నిక్ ఆల్ లెక్చరర్స్ అసోసియేషన్

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** సాంకేతిక విద్యను బోధిస్తున్న తమ సమస్యలపై దృష్టి సారించాలని తెలంగాణ గెజిటెడ్ పాలిటెక్నిక్ ఆల్ లెక్చరర్స్ అసోసియేషన్ (టిజిపిఎల్‌ఏ) సిఎం కెసిఆర్‌కు విజ్ఞప్తి చేశారు. గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నర్సయ్యగౌడ్, చక్రవర్తిలు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం సమయంలో అప్పటి ఉద్యమ నేత నేటి ముఖ్యమంత్రికి అండగా ఉన్న తమపై నిర్లక్ష్యం చేయడం తీవ్ర విచారకరమన్నారు. రాష్ట్ర ఏర్పాటుకు ముందు పాలిటెక్నిక్ విద్యకు ఉన్న ప్రాధాన్యత స్వరాష్ట్రంలో లేకపోవడం తమను తీవ్రంగా కలిచివేస్తుందన్నారు. పూర్వ పాలిటెక్నిక్ విద్యార్థి అయిన మంత్రి హరీష్‌రావుకు ఎన్నిసార్లు తమసమస్యలు విన్నవించినా తమను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని 56 కాలేజీల్లో 40వేలమంది విద్యార్థులు ఉంటే కేవలం 1200 మంది లెక్చరర్స్ ఉన్నారని అన్నారు. అలాగే కాలేజీ బిల్డింగ్‌లు, వర్క్‌షాప్‌లు సైతం శిథిలావస్థలో ఉన్నాయన్నారు. అలాగే ఉద్యోగులకు 2021లో వేతన సవరణ చేసినప్పటికీ2016 నుంచి 2021 వరకు రావాల్సిన వేతన బకాయిలు ఇప్పటికి తమ భవిష్యనిధి ఖాతాలో జమ చేయలేదన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి కెసిఆర్ తమ సస్యలపై దృష్టి సారించి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రెసిడెంట్ సురేష్, మురళీ మహనోహార్ తదితరులు పాల్గొన్నారు.

# హాకీంపేటలో టిఎస్ఆర్టీసి ఐటిఐ కొత్త కళాశాల

- అనుమతి ఇచ్చిన డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ట్రైనింగ్
- నిరుద్యోగ యువతకు బంగారు భవిష్యత్ అందించడమే లక్ష్యం : సజ్జనార్

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త :** ఐటీఐ కోర్సుల్లో చేరాలనుకునే విద్యార్థులకు శుభవార్త. హైదరాబాద్ శివారు హాకీంపేటలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) ఐటీఐ కొత్త కళాశాలకు డైరెక్టరేట్ ఆఫ్ ట్రైనింగ్ (డీజీటీ) తాజాగా అనుమతి ఇచ్చింది. ఈ నేపథ్యంలో ఈ విద్యా సంవత్సరం నుంచే కళాశాలను ప్రారంభించాలని సంస్థ నిర్ణయించింది. 10వ తరగతి విద్యార్హతతో మోటార్ మెకానికల్ వెహికిల్, మెకానిక్ డీజిల్ ట్రేడ్‌లలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఆసక్తి గల విద్యార్థులు ఈనెల 8వ తేదీలోగా ఐటిఐ.తెలంగాణ.వివోవి.ఇన్ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. అనంతరం విద్యార్థులకు ఈనెల 9న వాక్ ఇన్ అడ్మిషన్స్ నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఆర్టీసీ ఎండి విసి సజ్జన్నార్ మాట్లాడుతూ తక్కువ వ్యవధిలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో వరంగల్, హాకీంపేటలో ఐటీఐ కళాశాలను టీఎస్ఆర్టీసీ ఏర్పాటు చేసిందనీ, గత విద్యా సంవత్సరం నుంచే వరంగల్ ఐటీఐ కళాశాలను సంస్థ ప్రారంభించిందన్నారు. తాజాగా, హాకీంపేట ఐటీఐ కళాశాలకు డైరెక్టర్ జనరల్ ఆఫ్ ట్రైనింగ్ అనుమతి ఇవ్వడంతో ఆ కళాశాలలో ఈ ఏడాది నుంచి మోటార్ మోకానిక్ వెహికిల్, మెకానిక్ డీజిల్ ట్రేడ్‌లలో ప్రవేశాలు జరుగుతున్నాయి. ఈ కొత్త కళాశాలలో నిపుణులైన అధ్యాపకులతో పాటు అపార అనుభవం కలిగిన ఆర్టీసీ అధికారులచే సంస్థ తరగతులను నిర్వహిస్తుందన్నారు. ఈ ట్రేడ్‌లలో ప్రవేశం పొందిన విద్యార్థులకు కోరుకున్న టీఎస్ఆర్టీసీ డిపోల్లో అప్రెంటిసిష్ సౌకర్యాన్ని కల్పిస్తారనీ, నిరుద్యోగ యువతకు చక్కటి శిక్షణ, బంగారు భవిష్యత్‌ను అందించాలనే ఉద్దేశ్యంతో ఈ కళాశాలను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. ఐటీఐ కోర్సుల్లో చేరాలనుకునే విద్యార్థులు పూర్తి సమాచారం కోసం 9100664452 నంబరులో సంప్రదించాలని సజ్జన్నార్ సూచించారు.

# రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

## రెడ్డి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు సంతోష్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** రాష్ట్రంలో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రెడ్డి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు ఏను సంతోష్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో 5000 కోట్ల రూపాయలతో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ జగిత్యాల జిల్లా వ్యాప్తంగా జగిత్యాల జిల్లా రెడ్డి ఆధ్వర్యంలో గురువారం మేడిపల్లి మండల కేంద్రంలో రెడ్ల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జగిత్యాల జిల్లా వ్యాప్తంగా రెడ్డి కులస్తులు భారీగా తరలివచ్చారు.గత ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయడమే కాకుండా పేద రెడ్డి విద్యార్థులకు 25 లక్షల విదేశి విద్యా సహాయనిధిని అందించాలని,50 సంవత్సరాల నిండిన ప్రతి రైతుకు 5 వేల చొప్పున పించన్ ఇవ్వాలని,ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని,పంటలను నష్టపరుస్తున్న కోతుల సంఖ్యను తగ్గించడానికి కోతులకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయాలని,నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఓసి గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయాలని,ప్రతిరైతుకు ప్రభుత్వ ఉద్యోగులవలే 5 లక్షల రూపాయల హెల్త్ కార్డు అందించాలని, ధాన్యపు కొనుగోళ్లలో ఎలాంటి కోతలు విధించకుండా ప్రభుత్వ మద్దతు ధరతో పంటలను కొనుగోలు చేయాలని,పసుపు పంటకు 15 వేల మద్దతు ధరను ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఒకవేళ రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు ఆలస్యం చేస్తే అన్ని మండల కేంద్రాలలో ఎక్కడికక్కడ ధర్నాలు నిర్వహించి ప్రభుత్వ యంత్రాంగాన్ని స్తంభింపజేస్తామని ప్రభుత్వాలను రెడ్డి కులస్తులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఏనుగు సంతోష్‌రెడ్డి, ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేంధర్‌రెడ్డి,ఉమ్మడి జిల్లాల డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి,రెడ్డి ఐక్యవేదిక రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ,అన్నడి మనోహార్‌రెడ్డి,రెడ్డి ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు నేరెళ్ల భూమారెడ్డి, ఎల్లాల రాజేందర్‌రెడ్డి తదితర రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

# అక్రమాల బిఆర్ఎస్‌ను పాతరేద్దాం

## టిపిసిసి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు



గురువారం గాంధీభవన్‌లో మాట్లాడుతున్న టిపిసిసి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త :** ప్రజావ్యతిరేక విధానాలతో అవినీతి అక్రమాలతో పాలన సాగిస్తున్న బిఆర్ఎస్‌ను పాతరేసేందుకు మహిళా కాంగ్రెస్ నాయకుల కొంగునడుంకు చుట్టుకొని ఎన్నికల సమరంలో పాల్గొనాలని టిపిసిసి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావ్ పిలుపు నిచ్చారు. గురువారం గాంధీభవన్‌లో కాంగ్రెస్ నాలుగు జిల్లాల అధ్యక్షురాళ్ళ సమావేశానికి సునీతారావ్ ఆధ్వర్యంలో జరిగింది.హైదరాబాద్, ఖైరతాబాద్, సికింద‌రాబాద్, రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ రూపొందించిన ఆరు గ్యారెంటీ పథకాలను సోనియాగాంధీ రాహుల్ గాంధీ లాంఛనంగా ప్రకటించారని ఈ విషయం ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని ఆమె కోరారు.
కాంగ్రెస్ పార్టీ మాత్రమే ప్రభుత్వ రంగసంస్థలు మనుగడ కొనసాగిస్తుందని ఇతర పార్టీలు ప్రైవేటీకరణకు మార్గాలు వేసి ప్రభుత్వరంగసంస్థలను విక్రయించి నీకింతా నాకింతా అంటు పంచుకుం టారని అందుకే కాంగ్రెస్‌ను గెలింపించుకోవాలని కోరారు. బిఆర్ఎస్ ఈ ఎన్నికలలో గెలిచేందుకు అనేక మోసాలతో కుట్రలు చేస్తుందని ప్రజలను అప్రమత్తంగా వుంచాలని ఆమె కోరారు. గత తొమ్మిదేళ్ళుగా తెలంగాణలో ఆశించిన అభివృద్ధి జరుగలేదని అన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు ముష్టి ఐదు శాతం ఐఆర్ ఇవ్వడం ప్రభుత్వ ఉద్యోగులు చేపట్టిన తెలంగాణ ఉద్యమాన్ని అవమానపరచడమే అని ఆమె అన్నారు. మహిళా టీచర్లు ఎన్నో ఏళ్ళుగా అనే ఇబ్బందులు పడుతున్నారని వాటిని కాంగ్రెస్ మానవత దృక్పథంతో పరిష్కరమార్గాలు చూపుతుందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ దంపతులు ఒకే చోట బదిలీ చేయాలని కోరుతున్నా ఈప్రభుత్వం వారి మొల ఆలకించడంలేదని మహిళా కాంగ్రెస్ వారికి అండగా వుంటూ పోరాటం చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ మహిళలకు అన్ని రంగాల వారికి సంపూర్ణ మద్దతు ఇస్తుందని ఆమె తెలిపారు.

# ప్రభుత్వం 15 శాతం ఐఆర్‌ను ప్రకటించాలి

## గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు, పెన్షనర్లకు 5శాతం ఐఆర్ ప్రకటించడం పట్ల తెలంగాణ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తమ విచారాన్ని వ్యక్తం చేసింది. ఈమేరకు ఆసంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.దామోదర్‌రెడ్డి, సెక్రటరీ జనరల్ సి.చంద్రశేఖర్‌లు ఓప్రకటన విడుదల చేశారు. పిఆర్‌సి నియామకం స్వాగతించే విషయమే అయినప్పటికీ అందరూ ఊహించినదానికంటే అతితక్కువ శాతం ఐఆర్ ప్రకటించడం సమంజసం కాదన్నారు. పైగా పెండింగ్‌లో ఉన్న మూడు డిఏలు, ఇహెచ్ఎస్ ప్రకటించకపోవడం పట్ల వారు అసంతృప్తి వ్యక్తం చేస్తూ సిఎం కెసిఆర్ దీన్ని పునఃపరిశీలించి 15శాతం ఐఆర్ ప్రకటించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# అక్రమంగా తరలిస్తున్న హవాలా సొమ్ము స్వాధీనం

**హైదరాబాద్ (గోషామహల్), అక్టోబరు 5 ప్రభాతవార్త:** హవాలా పద్ధతిలో డబ్బులు అక్ర మంగా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను షాహినాయత్‌గంజ్ పోలీసులు నాకా బంధీలో పట్టుకున్నారు. గురువారం షాహినాయత్‌గంజ్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సౌత్, ఈస్ట్ డిసిపి




మీడియా సమావేశంలో మాట్లాడుతున్న అదనపు పోలీసు కమిషనర్ విక్రమ్‌సింగ్ మాన్

కిరణ్‌ఖారే, గోషామహల్ ఏసిపి వెంకట్ రెడ్డిలతో కలిసి నగర అదనపు పోలీస్ కమిషనర్ విక్రమ్‌సింగ్ మాన్ మాట్లాడుతూ ఎన్నికల్లో భాగంగా పురానాపూల్ చౌరస్తా వద్ద పోలీసులు నాకా బందీ నిర్వహిస్తున్నారు. అదే సమయంలో ఆత్తాపూర్ ప్రాంతానికి చెందిన బాలేశ్వర్‌గిరి కుమారుడు రోహిత్‌గిరి (28) ద్విచక్రవాహనంలో నగదు పెట్టుకుని వెళ్తున్నాడు. పోలీసులకు అనుమానం వచ్చి ద్విచక్రవాహనంపై ఉన్న రోహిత్‌గిరి నిలిపి సోదాలు చేయగా అందులో సుమారు 18లక్షల రూపాయలు దొరికాయి.దీంతో అదుపులోకి ప్రశ్నించగా తాను కమీషన్ ఏజెంట్ అని, అసలు సూత్రదారి ముషీరాబాద్ ప్రాంతానికి చెందిన అమీదుల్లా(45) అని చెప్పడంతో పోలీసులు అతని ఇంటిపై సోదాలు చేయగా అతని వద్ద 17లక్షల 50వేల రూపాయల నగదు దొరికింది. దీంతో పోలీసులు ఇద్దరిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశామన్నారు. సుమారు 35లక్షల 50వేలన నగదుకు ఎలాంటి దస్తావేదులు చూపించకపోవడంతో నగదును న్యాయస్థానంలో డిపాజిట్ చేయనున్నట్లు వివరించారు.
రానున్న ఎన్నికల నేపథ్యంలో హవాలా రాకేట్ ముఠాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామన్నారు.వ్యాపారులు ఎవరైనా తమ వ్యాపారాలకు చెందిన నగదుతోపాటు సంబంధించిన దస్తావేదులు తీసుకుని వెళ్లాలని సూచించారు. ఈ సమావేశంలో ఇన్‌స్పెక్టర్ ఎన్.రవీందర్, ఎస్ఐ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ సినీనటుడు, సంగీతదర్శకుడు ఎస్.వి.కృష్ణారెడ్డికి జీవితసాఫల్య పురస్కారం

**హైదరాబాద్ (రవీంద్రభారతి), అక్టోబరు 5, ప్రభాతవార్త :** ప్రముఖ సాంస్కృతిక కళాసంస్థ కాకినాడ మ్యూజికల్ గ్రూప్ హైదరాబాద్ ఆధ్వర్యంలో తెలుగు చలనచిత్ర పరిశ్రమలో ఎంతో పేరు ప్రఖ్యాతులు గాంచిన ప్రముఖ సినీ నటుడు సంగీత దర్శకుడు ఎస్.వి. కృష్ణారెడ్డికి జీవిత సాఫల్య పురస్కారం ఈ నెల 9 సోమవారం కాకినాడ సూర్యకళా మందిరం లో సాయంత్రం 5గంటలకు జరిగే ప్రత్యేక కార్యక్ర మంలో ప్రముఖ అతిథుల చేతులమీదుగా ఘనంగా స్కరించి ప్రదానం చేయ నున్నట్లు సంస్థ వ్యవస్థాపకుడు జి.ఎస్.జె.కుమార్, కార్యదర్శి రవికుమారిలు హైదరా బాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రకటించారు.



జీవితసాఫల్య పురస్కార స్వీకర్త ఎస్.వి.కృష్ణారెడ్డి

సభకు ముందు ప్రముఖ వర్ధమాన గాయకులచే సినీ సంగీత సుస్వారాలు శీర్షికన అలనాటి ఆణిముత్యాల్లాంటి సినీగీతాలను సుమధురంగా ఆలపించి వీనుల విందు చేయనున్నట్లు పేర్కొంటూ అధికసంఖ్యలో సినీ సంగీతప్రియులు, ఎస్.వి.కృష్ణారెడ్డి అభిమానులు, ఔత్సాహిక ప్రేక్షకులు విచ్చేసి కార్యక్రమాలను ఆస్వాదించి విజయవంతం చేయాలని వారు కోరారు.



# హైదరాబాద్ చిట్‌ఫండ్ కంపెనీల్లో 100 బృందాల ఐటి సోదాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 5 :** హైదరాబాద్‌లో ఆదాయపు పన్ను శాఖ అధికారులు పలు చిట్స్ కంపెనీలలో సోదాలు నిర్వహిస్తున్నారు. చిట్‌ఫండ్ కంపెనీలు,ఫైనాన్స్ సంస్థలు లక్ష్యంగా ఐటి సోదాలు జరుగుతున్నాయి. గురువారం ఉదయం నుంచి 100 బృందాలు హైదరాబాద్‌లో పలుచోట్ల ఐటీ సోదాలు చేపట్టాయి. శంషాబాద్, అమీర్‌పేట, కూకట్‌పల్లి,జూబ్లీహిల్స్ తో పాటు పలు ప్రాంతాల్లో ఐటీ అధికారులు తనిఖీలు చేశారు. ఆదాయ పన్ను చెల్లింపులలో పెద్ద మొత్తంలో అవకతవకలకు పాల్పడి నట్లు ఆరోపణలు వచ్చాయి. వ్యాపారవేత్తలు ప్రసాద్,రఘువీర్, కోటేశ్వరరావు ఇళ్లతోపాటు వారి కంపెనీల్లో కూడా సోదాలు చేసినట్లు సమాచారం. ఇంత భారీ స్థాయిలో ఐటీ దాడులు జరగడం చర్చనీయాంశంగా మారింది. వీటితో పాటు తమిళనాడులో డిఎంకె ఎంపీ జగద్రక్షణ్ నివాసంలో ఐటీ సోదాలు కొన సాగాయి. చెన్నై,వేలూరు, అరక్కోణం,కోయంబత్తూర్‌లోని జగద్రక్షణ్‌కు చెందిన కార్యాలయాలు,నివాసాల్లో ఐటీ శాఖ తనిఖీలు చేపట్టింది. దాదాపు 150 మంది ఐటీ సిబ్బంది ఏకకాలంలో 70 ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు.

### టిపిసిసి సమావేశాలకు ప్రత్యేక ఆహ్వానితులుగా

# మేనిఫెస్టో కమిటీ సభ్యులు

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** టిపిసిసిప్రత్యేక ఆహ్వానితులుగా మెనిఫెస్టో కమిటీ సభ్యులను చైర్మన్‌ను నియమిస్తూ టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ బి.మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీచేశారు. ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే మానిఫెస్టో కమిటీ చైర్మన్ దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, సభ్యులు డా.రియాజ్, కోట నీలమ్మ, అల్లం భాస్కర్, డా.లింగం యాదవ్‌లను ప్రత్యేక ఆహ్వానితులుగా టిపిసిసి ఇక నుంచి సమావేశాలకు పిలుస్తుంది.

# పందుల పెంపకానికి రాష్ట్ర సర్కార్ కొత్త పాలసీ

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** తెలంగాణలో పందుల పెంపకం కోసం ఒక కొత్త పాలసీని రాష్ట్ర సర్కార్ అందుబాటులోకి తీసుకురానుంది. దీని కోసం ప్రభుత్వం 60 కోట్ల రూపాయల మేర వ్యయం చేయాలని నిర్ణయించింది. దీనికి సంబంధించి పశుసంవర్ధక శాఖ కసరత్తు చేస్తోంది. ఎరుకల సామాజిక వర్గాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, సమాజంలో ఆత్మగౌరవంతో బతికేలా ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఈ కొత్త పాలసీకి రూపకల్పన చేస్తోంది. ఒక్కో మండలానికి ఒక పిగ్ బ్రీడర్స్ సొసైటీని ఏర్పాటు చేయనుంది. ఈ సొసైటీల ఆధ్వర్యంలో గ్రామానికి దూరంగా షెడ్లను నిర్మించి పందుల పెంపకానికి ఆర్థిక సహకారం చేయనుంది. ఒక్కో యూనిట్ కింద 100 ఆడ, 25 మగ పందులను సమకూర్చనుంది. ఈ మొత్తం యూనిట్ విలువ 60 లక్షల రూపాయలుగా నిర్ణయిస్తోంది. ఇందులో 50 శాతం చొప్పున 30 లక్షల రూపాయల చొప్పున సబ్సిడీ ఇవ్వనున్నట్లు అధికారవర్గాలు వెల్లడించాయి.

# కొత్తగా వరి వంగడం

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** బయోటెక్నాలజీ విధానంలో మరో వరి వంగడాన్ని శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. రాష్ట్రంలోని వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో దీన్ని రూపొందించారు. వరంగల్-1487గా పిలిచే ఈ సన్న గింజ వంగడం వల్ల రైతులకు పలు ప్రయోజనాలున్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న వివిధ వరి రకాలను మర పట్టిస్తే క్వింటాలు ధన్యానికి 57 నుండి 62 కిలోల బియ్యం మాత్రమే వస్తున్నాయి. ప్రధానంగా యాసంగి పంటలో సన్న గింజలో నూక శాతం మరింత ఎక్కువగా ఉంటోంది. ఈ నేపథ్యంలో ఇప్పుడు అభివృద్ధి చేసిన వరి వంగడానికి సంబంధించిన ధాన్యాన్ని మరపట్టిస్తే క్వింటాలుకు 70 కిలోల బియ్యం వస్తాయని స్పష్టం చేస్తున్నారు. అంతేకాకుండా నూక శాతం కూడా బాగా తక్కువగా ఉంటుందని పేర్కొంటున్నారు.

## నేడు ఫిజియోథెరపీ అభ్యర్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వైద్య విధాన పరిషత్‌లోని ఫిజియోథెరఫిస్టు పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు నేడు(శుక్రవారం) సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను చేపట్టనున్నారు. వీరి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను శుక్రవారం ఉదయం 10.30 గంటల నుంచి తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) కార్యాలయంలో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించనున్నారు. ఈ పోస్టులకు సంబంధించి దరఖాస్తు చేసుకున్న వారికి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించనున్నారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న వారు అన్ని సర్టిఫికెట్లతో ప్రతిభ భవన్‌లో జరిగే సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరు కావాలని సూచించారు.




# ఫ్లీ ఫ్యూజన్ నేతృత్వంలో 7, 8 తేదీల్లో అద్భుత ప్రదర్శన

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** ఫ్లీ ఫ్యూజన్ నేతృత్వంలో ఈ నెల 7, 8 తేదీల్లో అద్భుతమైన అనుభూతులతో, సాహసోపేతమైన ప్రదర్శన జరుగుతోంది. ఉదయం నుండి సాయంత్రం వరకూ ఉక్కిరిబిక్కిరి చేసే అనేక అంశాలతో ఈ కార్యక్రమం ఉంటుంది. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రదర్శనకు తలమానికంలాంటి మంత్రముగ్దుల్ని చేస్తే స్కెల్టెన్ డ్యాన్స్, సమ్మోహన పరచే యూనిమేట్రోనిక్ షో, లేజర్ మ్యాన్ షో, జుంబా వర్క్‌షాప్ వంటి అంశాలు ఈ ప్రదర్శనలో వీక్షకులను అలరిస్తాయి. అంతేకాకుండా హైదరాబాద్ బాండ్ కాప్రికో మొదలు కుని అంతర్జాతీయంగా ఖ్యాతికెక్కిన పాప్ సెన్సేషన్ బెస్ట్ కెప్ట్ సీక్రెట్, డైనమిక్ ర్యాప్ క్రూ రివల్ మాంబ్, ఉల్లాసకరధ్వని తరంగాల్లో తేలియాడేలాచేసే ధ్వని, ఇంకా సబిస్థా, కడుపుబ్బ నవ్వించే స్టాండప్ కామెడీ లాంటి ఎన్నో కార్య క్రమాలు ఉంటాయి. అలాగే అత్యంత ప్రత్యేక విశేషాలతో కూడిన 100 స్టాల్స్‌లో ట్రెండీవస్త్రాలు, నగలు, నోరూరించే ఫుడ్ రెస్టారెంట్లు ఉన్నాయి. అంతేకాకుండా ఆభరణాల తయారీ, కూల్‌డ్రింక్స్ కలిపే విధానాన్ని నేర్పించే 10 వర్క్ షా పులు సైతం అందుబాటులో ఉంటాయి. పిల్లల కోసం పేస్ పెయిం టింగ్, వైల్డ్‌జోన్, ఫ్యాన్‌గేమ్స్, వర్చువల్ గేమ్స్ వంటి ప్రత్యేక ఆటలు, ప్లే ఏరియాలు ఉన్నాయి.

# ప్రతి 50 కిలోమీటర్లకు బ్లడ్‌బ్యాంక్ ఏర్పాటే లక్ష్యంగా పనిచేయాలి

### 33 జిల్లాల రెడ్‌క్రాస్ ప్రతినిధులకు గవర్నర్ తమిళిసై దిశానిర్దేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 5 :** ఎన్నో పోరాటల తర్వాత తెలంగాణ ఏర్పడిందని... రాష్ట్రాభివృద్ధి,ప్రజల సంక్షేమం కోసం పనిచేయాలని రెడ్‌క్రాస్ ప్రతినిధులకు గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో ప్రతి 50 కిలోమీటర్లకు ఒక బ్లడ్‌బ్యాంక్ ఏర్పాటే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. తెలంగాణలోని 33 జిల్లాలకు చెందిన రెడ్‌క్రాస్ ప్రతినిధులతో రాజ్‌భవన్‌లో గవర్నర్ సమావేశమయ్యారు. త్వరలో రెడ్‌క్రాస్‌లో కొత్తవారికి సభ్యత్వం ఇస్తామని... 20,000 మందిని సభ్యులుగా చేర్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తమిళిసై చెప్పారు. ఎన్జీఓలను స్వచ్ఛంద సేవా సంస్థలను రెడ్‌క్రాస్ కార్యక్రమాల్లో భాగస్వాముల్ని చేసి... సంస్థ కార్యకలాపాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఆమె కోరారు. రాష్ట్రంలో ప్రస్తుతం రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో 8 బ్లడ్ బ్యాంకులు న్నాయని... ప్రతి జిల్లాకొకటి ఏర్పాటే లక్ష్యంగా కృషి చేస్తున్నామని రెడ్‌క్రాస్ చైర్మన్ అజయ్ మిశ్రా చెప్పారు. త్వరలో హైదరాబాద్, రంగారెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో కొత్తగా కేంద్రాలు ప్రారంభి స్తామని పేర్కొన్నారు.



సిపిఆర్ విధానంపై రెడ్‌క్రాస్ సొసైటీ... ఈ ఏడాది ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు 42 శిబిరాల ద్వారా 12,855 మందికి శిక్షణ ఇచ్చిందని అజయ్ మిశ్రా తెలిపారు.

# నేటి నుంచి సాగర్ ఎడమ కాల్వకు నీటి విడుదల

### నల్లగొండ, ఖమ్మం జిల్లాల నేతల వినతి మేరకు సిఎం కెసిఆర్ నిర్ణయం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 5 :** తెలంగాణ వాటా కింద కృష్ణా జలాలలో మన నీరు ఉన్న నేపథ్యంలో శుక్రవారం నుంచి నాగార్జునసాగర్ ఎడమ కాలువ కింద ఉన్న వరి పొలాలకు నీటిని విడుదల చేయాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నిర్ణయించారు. మరో 20 రోజుల తర్వాత మరో తడి కోసం నీటిని విడుదల చేయనున్నట్లు సిఎం తెలిపారు. వానలు లేక,సాగర్ రిజర్వాయర్‌లో ఆశించిన మేరకు నీటి నిల్వలు లేని కారణంగా,సాగునీటిని ఒడుపుగా,పొదుపుగా వాడుకొని వరి పంటను కాపాడుకోవాలని సిఎం కెసిఆర్ రైతాంగానికి పిలుపునిచ్చారు. నల్లగొండ,ఖమ్మం జిల్లాల పరిధిలోని నాగార్జునసాగర్ ఆయకట్టు కింద సరైన వర్షాలు కురవకపోవడం వల్ల వేసిన వరిచేను దెబ్బతినే ప్రమాద ఉందని, ఈ ప్రాంతాల రైతాంగం,ఎమ్మెల్యేలు,మంత్రులు గత నాలుగైదు రోజుల నుంచి ముఖ్యమంత్రికి పలు విజ్ఞప్తులు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి కెసిఆర్ ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో సాగర్ ఎడమ కాలువ కింద వరి పంటలకు సాగునీరు అందించే విషయంపై చర్చించారు.

సాగర్ ఎడమ కాలువ నీళ్ల విడుదల చేస్తున్న నేపథ్యంలో... ఆయా జిల్లాల మంత్రులు,ఎమ్మెల్యేలు వారి వారి నియోజకవర్గాలలో పర్యవేక్షిస్తూ,రైతుల చివరి పొలాలకుపొ,చివరి ఆయకట్టు దాకా నీరు అందేలా చర్యలు తీసుకోవాలని సిఎం కెసిఆర్ సూచించారు.

# బిహార్ కులగణనను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించాలి

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా బిహార్ రాష్ట్రప్రభుత్వం చేసిన కులగణన దేశానికి ఆదర్శంగా నిలిచిందని, బిహార్ రాష్ట్రాన్ని అనుసరించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే కులగణన చేపట్టాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం బిసిభవన్‌లో ఆయన మాట్లాడుతూ బిహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్, ఉపముఖ్యమంత్రి తేజస్వీయాదవ్‌ల ఆధ్వర్యంలో మొదటిసారిగా 13కోట్ల జనాభా ఉన్నటువంటి రాష్ట్రంలో కుల ఆధారిత జనగణన నిర్వహించి అధికారికంగా వెల్లడించినందుకు వారికి దేశంలోని 70కోట్లమంది బిసిల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. బిహార్ ముఖ్యమంత్రిని చూసైనా ప్రధాని వమోదీ, తెలంగాణ సిఎం కెసిఆర్ ,ఏపీ సిఎం జగన్‌లు బిసికుల ఆధారిత జనగణన చేపట్టాలన్నారు. బిసిల జనగణన చేయకుండా బిసిలగురించే బిజెపి, బిఆర్ఎస్‌లు ఏం మాట్లాడినా జనం నమ్మేపరిస్థితి లేదన్నారు. ప్రతిరోజు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం తప్పితే కులగణనపై తీసుకున్న చర్యలేంటో చెప్పాలన్నారు. తమ రాజకీయ పబ్బం గడుపుకోవడానికి బిసిలను మోసం చేయాలనే చూస్తే వచ్చే ఎన్నికల్లో బిసిలు తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు.

## నటుడు విశాల్ ఆరోపణలతో సెన్సార్ బోర్డు లంచంపై రంగంలోకి సిబిఐ

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** మార్క్ ఆంటోనీ చిత్రానికి సెన్సార్ సర్టిఫికెట్ కోసం లంచం ఇవ్వాల్సి వచ్చిందని ప్రముఖ నటుడు విశాల్ చేసిన ఆరోపణలు చర్చనీయాంశమయ్యాయి. దీంతో కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐ రంగంలోకి దిగింది. సెన్సార్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్‌కు (సిబిఎఫ్‌సి) చెందిన కొందరు అధికారులపై దృష్టి సారించింది. ముగ్గురు ప్రైవేటు వ్యక్తులతో పాటు, సెన్సార్ బోర్డుకు చెందిన అధికారులపై కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించింది. విశాల్, ఎస్‌జే సూర్య నటించిన మార్క్ ఆంటోనీ చిత్రం ఇటీవల విడుదల అయింది. అయితే హిందీ డబ్బింగ్ వెర్షన్‌కు సెన్సార్ సర్టిఫికెట్ నిమిత్తం మార్క్ ఆంటోనీ చిత్రానికి తాను 6.5 లక్షల రూపాయలను లంచంగా ఇవ్వాల్సి వచ్చిందని విశాల్ బహిరంగ వ్యాఖ్యలు చేశారు. నిందితుల ఇళ్లు, కార్యాలయాల్లో నాలుగుచోట్ల కేంద్ర దర్యాప్తు సంస్థ సోదాలు జరిపింది.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### అక్షయపాత్ర, ఇస్కాన్ కాంట్రాక్ట్ రద్దు చేయాలి

### ప్రభుత్వానికి ఎస్ఎఫ్ఐ విజ్ఞప్తి

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. సమ్మె చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు ఎస్ఎఫ్ఐ సంపూర్ణ మద్ధతు తెలుపుతుందని సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు తెలిపారు. గత రెండేళ్లుగా వేతనాలు పెంచుకుండా, నిధులు పెంచకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని మండిపడ్డారు. గత 8 నెలలుగా వేతనాలు ఇవ్వకుండా ప్రభుత్వం వెట్టిచాకిరీ చేయించుకుంటోందని విమర్శించారు. కార్మికులు ఆందోళన చేస్తుంటే చాలా పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం నిలిచిపోయిందన్నారు. నాణ్యమైన భోజనం అందించుకుండా నాసిరకం భోజనం పెడుతున్న అక్షయపాత్ర, ఇస్కాన్ సంస్థల కాంట్రాక్ట్‌ను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. తక్షణమే మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు చెల్లించి, వారి న్యాయమైన డిమాండ్స్ నెరవేర్చాలని మూర్తి, నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# గెలుపు గుర్రాలకే టిక్కెట్లు!

### లాబీయింగ్‌తో సాధ్యం కాని పరిస్థితి

### మూడు బృందాలతో విడివిడిగా కొనసాగుతున్న మెరుపు సర్వేక్షణ

### సునీల్ కనుగోలు సర్వేకు సమాంతరంగా డికె బృందం కూడా

### రెండోవారంలో తెలంగాణకు రాహుల్ రాక, ఇక్కడే మూడురోజులు బస


**హైదారాబాద్ , అక్టోబరు 5, ప్రభాతవార్త :** తెలంగాణ శాసనసభ ఎన్నికల బరిలో నిలిపే అభ్యర్థుల ఎంపిక విషయంలో కాంగ్రెస్ అధిష్టానం ఆచితూచి నిర్ణయం తీసుకొంటున్నది. టికెట్ల కేటాయింపులో గెలుపు మాత్రమే గీటురాయిగా తీసుకొంటున్నది.రాహుల్ రంగంలోకి దిగడంతో కాంగ్రెస్ కాకలు తీరిన నాయకులకు టెన్షన్ పట్టుకొంది. టికెట్లు ఇప్పిస్తామని కొందరు నాయకులు ఔత్సాహిక అభ్యర్థుల నుంచి భారీగా డబ్బులు, ఎకారల విస్తీర్ణంలో భూములు దండుకుంటున్నారని పార్టీలో నుంచే ఆరోపణలు రావడంతో అధిష్ఠానం అప్రమత్తమైంది.పార్టీలో కీలకమైన స్థానాల్లో ఉన్నవారు ఇలాంటి పనులు చేయడంతో రాహుల్‌గాంధీ మరోసారి తెలంగాణకు వస్తున్నారఎని పార్టీవర్గాలు చర్చించుకుంటున్నాయి. మూడురోజుల రాహుల్ పర్యటన టి కాంగ్రెస్ సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. కాంగ్రెస్‌లోని వివిధ హోదాల్లో ఉన్న నాయకులు ఢిల్లీలో లాబీయింగ్ చేసి టికెట్లు ఇప్పిస్తామని, ఏఐసిసి తోపాటు రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ మాననిక్ రావ్ ఠాక్రే , ముగ్గురురు ఇంచార్జీ కార్యదర్శుల ద్వారా టికెట్లు ఇప్పిస్తామని కొందరు వసూళ్ళకు దిగినట్లు తెలుస్తోంది, స్క్రీనింగ్ కమిటీలో ఒకరిద్దరు నేతలు తమ అనుచరులకు టికెట్లు ఇప్పించేందుకు తీవ్రంగా ప్రయత్నించినట్లు తెలిసింది. టికెట్లు ఆశించే ఒక నాయకుడి వద్ద ఒక కీలక నేత మూడు కోట్ల రూపాయలు వసూలు చేశారని గుసగుసలు వినిపిస్తున్నాయి. గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు ఇతర జిలల్లాలో నియోజకవర్గాల్లో టికెట్లు కోసం రూ.10 నుంచి రూ.50 లక్షల వరకు వసూలు చేసినట్లు ప్రచారం జరుగుతోంది. పార్టీ కార్యకలాపాల్లో కీలకంగా వ్యవహరించే ఒక నేతనే భూములు నగదు దండుకోవడం జరిగిందనే ఆరోపణలు రావడంతో అక్టోబర్ రెండోవ వారం మూడురోజులు తెలంగాణలోనే మకాం వేసి పార్టీ కార్యక్రమాలను ప్రత్యక్షంగా పర్యవేక్షణ చేయబోతున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. రాహుల్ రంగ ప్రవేశంతో గతంలో మాదిరిగా నాయకుల మాటలు విని టికెట్లు ఇచ్చే పరిస్థితి వుండదని కొంత మంది చర్చించుకుంటున్నారు. అక్టోబర్ 8న స్క్రీనింగ్ కమిటీ సమావేశం జరిగే అవకాశంవుందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. సునీల్ కనుగోలు సర్వే పై కాంగ్రెస్ నాయకులు అభ్యంతరం తెలపడంతో మూడు బృందాలలతో మెరుపు సర్వేక్షణ చేపట్టారు. గాంధీ కుటుంబం నేతృత్వంలో ఒక సర్వే బృందం ఒకవైపు మరోవైపు కర్నాటక ఉపముఖ్యమంత్రి శివకుమార్ టీంలు సునీల్ కనుగోలుకు సమాంతరంగా సర్వే చేస్తున్నాయి. ప్రతి నియోజకవర్గం నుంచి మూడు వేల నమూనాలు తీసుకుంటున్నాయి. గతంలో సునీల్ కనుగోలు కేవలం ఐదు వందలు మాత్రమే నియోజకవర్గంకు శాంపిల్స్ తీసుకున్నారు. సర్వేచేయడంలో ఆలస్యం అవుతుండటంతో స్క్రీనింగ్‌కమిటీ సమావేశం వాయిదా పడుతున్నది. శుక్ర,శనివారాల్లో మెరుపు సర్వే నివేదికలు వస్తాయని కాంగ్రెస్ అదిష్ఠానం భావిస్తున్నది.ఈ సర్వే అత్యంత రహస్యంగా స్థానిక నాయకత్వంకు కూడా తెలియకుండా జరుగుతోన్నది. సర్వే సమాచార విశ్లేషణ చేసి సమఉజ్జీల భవితవ్యం నిర్ధారిస్తారు. 31ఎస్సీ ఎస్టీ రిజర్వుడ్ నియోజకవర్గాలు పోగా 88 నియోజకవర్గాలకు గెలుపును మాత్రమే గీటురాయిగా తీసుకొని అభ్యర్థులను నిర్ణయిస్తామని అదిష్ఠానం ముఖ్యంగా ఏఐసిసి జనరల్ సెక్రటరీ కెసి వేణుగోపాల్ ఖరాఖండిగా చెబుతున్నారు.కర్నాటకలో 135 నియోజకవర్గాల్లో సర్వే చేసి అభ్యర్థులను ప్రకటించడంతో వారు సునాయసంగా గెలిచారని 18 సీట్లు సీనియర్ నాయకుల పైరవీలకు లొంగి ఇవ్వడంతో అందులో ఒక్కటే గెలిచామని ఆ ఎన్నికల అనుభవం పునరావృతం కాకూడదని రాహుల్ కఠినంగా ఈ అంశంలో వ్యహరిస్తున్నారని కెసి వేణుగోపాల్ తన సన్నిహితులతో అన్నట్లు కాంగ్రెస్ నాయకగణం చర్చించుకుంటుంది. బిసి నాయకులు ఇటీవల ఉదయ్ పూర్ డిక్లరేషన్ ప్రకారం 34 సీట్ల కోసం డిమాండ్ చేయగా గెలిచే వారికి మాత్రమే టికెట్లు ఇస్తామని ఆయన తెలిపారు. సిట్టింగ్ స్థానాలు వుంటే వాటిని కదిలించలేమని తెలిపారు. పార్టీకి ఇతర పార్టీ నుంచి వలసవచ్చిన గెలిచే సత్తా వుంటే అతనే అభ్యర్థి అని అదిష్ఠానం మైండ్‌లో గట్టిగా ఫిక్సైందని కాంగ్రెస్ పైరవీకారలు గుర్రుగా వున్నారు. కాంగ్రెస్ తెలంగాణలో ఎలాగైనా గెలిచి కేంద్రంలో బిజెపిని దక్షిణాది నుంచి సవాల్ చేయాలని భావిస్తున్నది. తెలంగాణ లోనూ సందేహాలకు ఏలాంటి అవకాశం ఇవ్వకుండా సర్వే ప్రామాణికంగా తీసుకొని టికెట్లు కేటాయించడానికి మూడు బృందాలు విడివిడిగా సర్వేచేస్తున్నాయి వాటి ఆధారంగానే అభ్యర్థుల ర్యాంక్ వెల్లడి అవుతుంది.

# కెసిఆర్! బిఎల్ సంతోష్‌ను అరెస్టుచేసే దమ్ముందా?

### 'ఎక్స్' వేదికపై రేవంత్‌రెడ్డి ట్వీట్

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** భారతీయ జనతాపార్టీ జాతీయ కార్య దర్శి బిఎల్ సంతోష్‌ను అరెస్టుచేసే దమ్మువుందా అని కెసిఆర్‌ను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి "ఎక్స్"వేదికపై నుంచి ట్వీట్ చేస్తూ సవాల్ చేశారు. ఇన్నాళ్ళు అడ్రస్ దొరకలేదని తప్పించుకుంటురి మరి ఇప్పుడు మీ సర్కార్‌ను కూలదోస్తామన్న కుట్రదారు సంతోష్ హైదరాబాద్‌కు వచ్చిండటగా అని ఆయన ప్రశ్నించారు. మీ ఎమ్మెల్యేలకకు బిజెపి ఎరవేస్తున్నదని తెలంగాణ ప్రజలకు మొరపెట్టుకొన్నది యాదికుందా? అని ఆయన ముఖ్యమంత్రి కెసిఆర్‌కు గుర్తుచేశారు. తెలంగాణలో రాహుల్ భారత్ జోడోయాత్ర నుంచి ప్రజల దృష్టి మళ్ళించడానికి మీ ఇద్దరు తోడుదొంగలలు ఆడిన నాటకం గుర్తుకొచ్చిందా? కేసుకు ఏడాదీ అయిన సందర్భంగా మరి ఇప్పుడైనా అరెస్టుచేసే దమ్ము వుందా? మీ కట్టుకథను ప్రజలు మర్చిపోతారులే అని అతిథ్యమిస్తారా లేక సిట్‌ను నిద్రలేపి అరెస్టు చేస్తారా? మీ సమాధానం కోసం తెలంగాణ చూస్తోంది.

# శంషాబాద్‌లో విమానాశ్రయంలో భారీగా బంగారం పట్టివేత



షార్ శాస్త్రవేత్త




స్వాధీనం చేసుకున్న బంగారం

**శంషాబాద్ అక్టోబరు 5, ప్రభాతవార్త :** శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం లో భారీగా బంగారాన్ని కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు.కస్టమ్స్ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం...గురువారం శంషాబాద్ ఎయిర్‌పోర్టులో కస్టమ్స్ అధికారులు తనిఖీలు చేయగా 2.19 కోట్ల విలువ చేసే 3.734 కేజీల బంగారం 16.46 లక్షల విదేశీ కరెన్సీ నోట్లను స్వాధీనం చేసుకున్నారు.కస్టమ్స్ అధికారులు దుబాయ్,షార్జ నుండి వచ్చిన ప్రయాణీలపై అనుమానంతో తనిఖీలు నిర్వహించారు.బంగారాన్ని తీసుకొస్తుండగా అనుమానంతో తనిఖీలు చేశారు.వివిధ మార్గాలతో బంగారాన్ని స్మగ్లర్ చేసుకొని వచ్చారు.బంగారమును దుస్తులలో విమానం సీట్లు వెనకాల దాచి ప్రయాణికుడు తీసుకోస్తున్నాడు.ఆరు మందిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సింగరేణి ఎన్నికలు.. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు హైకోర్టు నోటీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 5 :** కార్మిక సంఘాల ఎన్నికలు వాయిదా వేయాలని సింగరేణి యాజమాన్యం దాఖలు చేసిన పిటీషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు అయ్యే వరకు వాయిదా వేయాలని సింగరేణి యాజమాన్యం కోరింది. అయితే, ఈనెలాఖరులోగా కార్మిక సంఘాల ఎన్నికలు పూర్తి చేయాలని ఇప్పటికే సింగిల్ జడ్జి తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును నిలిపివేయాలని సింగరేణి డివిజన్ బెంచ్‌ను కోరింది. ఈ మేరకు సింగరేణి యాజమాన్యం అభ్యర్థనపై స్పందన తెలపాలని కేంద్ర రాష్ట్ర ప్రభఉత్వాలకు ఉన్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. సింగరేణి అప్పీలుపై తదుపరి విచారణను ఈనెల 11కు వాయిదా వేసింది.

# ఇస్రో శాస్త్రవేత్తలకు ఇతర రాష్ట్రాల్లోనూ సన్మానాలు

**శ్రీహారికోట (తడ), అక్టోబర్ 5 ప్రభాతవార్త:** చంద్రయాన్-3 ఘన విజయంతో షార్ శాస్త్రవేత్తలకు ఇతర రాష్ట్రాల్లోనూ ఘనస్వాగతాలు లభిస్తున్నాయి. ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు-2023లో భాగంగా రెండోరోజు గురువారం తమిళనాడు, ఒడిస్సాలలోని పలుచోట్ల షార్ శాస్త్రవేత్తలకు సన్మానించారు. తమిళనాడు విల్లుపురంలోని ఐఎఫ్ఇటి ఇంజ నీరింగ్ కాలేజిలో ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు ఘనంగా నిర్వహిం చారు. ఇక్కడ కళాశాల ముందు ఇస్రో రాకెట్లతో భారీ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. కళాశాల లోపల భారీ వేదికతో పాటు పెద్దసంఖ్యలో అక్కడి ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు ఇస్రో శాస్త్రవేత్తలు మాటాడుతూ రాకెట్లు, ఉపగ్రహాల వల్ల దేశాభి వృద్ధికి జరుగుతున్న ఉపయోగాల గురించి వివరించారు.



ఒడిస్సా అంతరిక్ష వారోత్సవాల్లో పాల్గొన్న షార్ శాస్త్రవేత్త

ప్రత్యేకించి జాబిల్లి దక్షిణ ధ్రువంపై చంద్ర యాన్-3 సాఫ్ట్ ల్యాండింగ్ జరిగిన విధానాన్ని వివరించారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యంతో పాటు స్థానిక ప్రముఖులు శాస్త్రవేత్తలను సన్మానించారు. ఒడిస్సాలోని పూరీ జగన్నాథ్ సంస్కృత విశ్వవిద్యాలయంలో ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు గత రెండు రోజులుగా ఘనంగా జరుగుతున్నాయి. అక్కడకు హాజరైన శాస్త్రవేత్తలకు ఎదురెళ్లి విద్యార్థులు, అధ్యాపకులు ఘనస్వాగతం పలికారు. సంస్కృత విశ్వవిద్యాల యంలో అందంగా అలంకరించి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇదిలావుంటే తమిళనాడులో ఉన్న కోయంబత్తూరు కొంగునాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజిలో కూడా ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలలో షార్ శాస్త్రవేత్తలను సన్మా నించారు. ఈ కార్యక్రమాలు మరో రెండురోజుల పాటు కొనసాగనున్నాయి. శ్రీహరి కోటలో గురు వారం విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిషన్‌ను ఆసక్తిగా తిలకించారు.

# ‘800’ కోసం మధుర్ మిట్టల్ నుంచి ముత్తయ్య మురళీధరన్‌గా..



లెజండరీ క్రికెటర్ ముత్తయ్య మురళీధరన్ జీవితం ఆధారంగా రూపొందిన బయోపిక్ ‘800’.. ఎంఎస్ శ్రీపతి దర్శకత్వం వహించారు. శ్రీదేవిమూవీస్ అధినేత శివ లెంక కృష్ణప్రసాద్ సమ ర్పణలో అక్టోబర్ 6న థియేటర్లలో విడుదల కానుం ది.. ముత్తయ్య మురళీధరన్ పాత్రలో ‘స్లమ్‌డాగ్ మిలియనీర్’ ఫేమ్ మధుర్ మిట్టల్ నటించారు. మురళీధరన్ భార్య మధుమలర్ పాత్రలోమహిమా నంబియార్ నటించారు.. ఈ చిత్రం కోసం ముత్తయ్య మురళీ ధరన్ పాత్ర కోసం మధుర్ మిట్టల్ ఏ విధంగా రెడీ అయి నది మేకింగ్ వీడియో విడుదల చేశారు.. ముత్తయ్యగా మారటం కోసం తాను ఏం చేసినదీ మధుర్ మిట్టల్ వివరించారు.. మేకప్ కోసమే ప్రతిరోజు రెండు, మూడు గంటలు పట్టే దని, మధుర్ మిట్టల్ తెలిపారు. హెయిర్ స్టైల్ నుంచి స్కిన్ టోన్ వరకు ప్రతివిషయంలో ఎంఎస్ శ్రీపతిసార్ చాలా కేర్ తీసుకున్నారని, మా మేకప్ బృందానికి కూడ నేను థాంక్స్ చెప్పాలన్నారు. చాలా ఓపిగ్గా రెండు,మూడు గంటలు మేకప్ చేశారని అన్నారు.. ముత్తయ్య మురళీధరన్ బాడీ లాంగ్వేజ్, ఆయన బౌలింగ్ స్టైల్ పట్టు కోవటం కోసం ఇంటర్‌నెట్‌లో అందుబాటులో ఉన్న వీడియోలు చూసినట్టు తెలిపారు. ఆన్‌లైన్‌లో మురళీధరన్ గారి వీడియోలు ఎన్ని అయితే ఉన్నాయో అన్నీచూశానన్నారు. ఒక బౌలింగ్ కోచ్ ఉన్నారని, ఆయన దగ్గర కొన్ని రోజుల శిక్షణ తీసుకున్నానని తెలిపారు. 800 స్టార్ట్ చేయటానికి ముందు నేను వేరే సినిమా చేస్తున్నానని, ఆ షూటింగ్అయ్యాక ప్రతిరోజూ రెండు మూడు గంటలు బౌలింగ్ ప్రాక్టీస్ చేశాన న్నారు.. కొన్నాళ్ల క్రితం నాకు యాక్సిడెంట్ కావటంతో నా ఎల్బోకూడ కొంచెం ఆయనలా ఉంటుందని అని మిట్టల్ వివరించారు.

**కిరణ్ అబ్బవరం, నేహాశెట్టి జంటగా నటించిన మచ్ అవైటెడ్ మూవీ రూల్స్‌రంజన్.. సుప్రసిద్ధ నిర్మాత ఏఎం రత్నం తనయుడు రత్నం కృష్ణ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. స్టార్‌లైట్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై మురళీకృష్ణవేమూరి, దివ్యాంగ్ లావానియా నిర్మించారు. పూర్తి వినోదాత్మకంగా రూపొందిన ఈసినిమా అక్టోబర్ 6న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈనేపథ్యంలో గురువారం దర్శకుడు రత్నం కృష్ణ మీడియాతో మాట్లాడారు.**



## ఆద్యంతం వినోదాత్మకం

**దర్శకుడిగా మీరు ఇంతింత గ్యాప్‌తో తక్కువ సినిమాలు చేయటానికి కారణం?**

నేను తీసిన సినిమాలకు దర్శకుడిగా మంచిపేరే వచ్చింది.. కానీ వాళ్ల నాన్నకే సొంతంగా పెద్ద ప్రొడక్షన్స్ హౌస్ ఉంది.. ఇతను బయట వాళ్లకి సినిమాలుచేస్తాడా? అని మిగతావాళ్లు అనుకోవటం వల్ల నాకు పెద్దగా అవకాశాలు రాలేదు.. కొందరు హీరోలకు కథలు విన్పించినా కూడ మీ ఓన్ ప్రొడక్షన్ హౌస్‌లో అయితే చేద్దాం అనేవాళ్లు... అలాగే మధ్య లో నాన్నగారు నిర్మించిన పలుసినిమాల ప్రొడక్షన్ బాధ్య తలు చూసుకున్నాను.. ఇలా పలు కారణాల వల్ల దర్శకుడిగా ఎక్కువ సినిమాలు చేయలేకపోయాను.

**ఆక్సిజన్ సినిమా మిస్ ఫైర్ అవటానికి కారణం?**

ఆక్సిజన్ మంచి సినిమా..ఆలస్యంగా అప్పటికపుడు విడుదల చేయటం వల్ల తెలుగు ప్రేక్షకులకు కావాల్సినంత చేరువకాలేదు.. అయితే తెలుగు సినిమా అయినప్పటికీ విడుదల రోజు చెన్నై నుంచి దాదాపు 50 ఫోన్లు వచ్చాయి.. సినిమా బాగుందని ఆ తర్వాత తమిళ్‌లో డబ్‌చేసి విడుదల చేస్తే మంచి స్పందన వచ్చింది.. వాళ్లకి గోపీచంద్ గురించి, ఆయన ఇమేజ్ గురించి తెలీదు.. కథని కథలాగా చూశారు.. వాళ్లకి నచ్చింది.. తెలుగులోకూడ తర్వాత టివీలోల చూసి ఆక్సిజన్ సినిమా బాగుంది అంటూ ఎందరోఫోన్లు చేసి చెప్పారు.

**రూల్స్‌రంజన్‌కి కామెడీ జానర్‌ను ఎంచుకోవటాఇకి కారణం?**

ఆక్సిజనన సినిమానే కారణం... ఆసినిమాప్రివ్యూ వేసినపుడు మీడియా పర్సన్స్ అందులోఉన్న కామెడీ సన్నివేశాలకు నవ్వుకున్నారు. .కానీ సీరియస్ సన్నివేశాలను పట్టించుకోవటం లేదు.. ఎంటర్‌టైన్‌మెంట్ సెల్లింగ్ పాయింట్ అని అపుడే అర్థమైంది.. ప్రేక్షకులు కూడ వినోదమే కోరుకుంటున్నారు.. అందుకే ఇపుడు రూల్స్ రంజన్‌తోఅవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ చేశాను.. సినిమా ఆద్యంతం వినోదభరితంగా హాయిగా నవ్వుకునేలా ఉంటుంది.

**మీ నాన్నగారు సినిమా చూశారా?**

రఫ్ కట్ చూశారు.. అంతకంటే ముందే కిరణ్ ఫ్రెండ్స్, నా ఫ్రెండ్స్ అందరం కలిసి రష్ వెర్షన్ చూశాం.. రష్ వెర్షన్ అయినప్పటికీ ఫ్రెండ్స్ అంతా సినిమాచూస్తూ నవ్వుతూనే ఉన్నారు. అందరికీ సినిమా నచ్చింది..



# ‘భగవంత్ కేసరి’ ట్రైలర్ విశేషాలు

రిలీజ్ డేట్ దగ్గరపడుతున్న కొద్దీ గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ భగవంత్ కేసరి మేకర్స్ ప్రమోషన్స్‌తో జోరు పెంచారు. టీజర్ నుంచి పాటల వరకు సినిమా ప్రమోషన్ ఎలిమెంట్స్ మ్యాసివ్ బజ్ సృష్టించచాయి.. ఇపుడు సినిమా ట్రైలర్‌కు సమయం ఆసన్నమైంది.. అక్టోబర్ 8న ఈచిత్రం ట్రైలర్ విడుదల కానుంది.. ఈమేరకు పోస్టర్ ద్వారా మేకర్స్ తెలిపారు.. పోస్టర్‌లో బాలకృష్ణ చేతిలో కర్రతో కూర్చున్న విజువల్ కన్పించింది.. ఆయన ఇంటెన్స్‌లుక్‌గా చూస్తుండగా, ఆయన వెనుక పోలీసు అధికారులునిలబడి ఉన్నారు. మాస్, యాక్షన్ అంశాలతో పాటు, సినిమాలోహృదయానికి హత్తుకునే భావోద్వేగాలు కూడ ఉంటాయి. షైన్ స్క్రీన్స్ పతాకంపై ప్రతిష్టాత్మకంగా రూపొందుతుననన ఈచిత్రంలో బాలకృష్ణను మునుపెన్నడూ చూడని అవతార్‌లో చూపించేందుకు దర్శకుడు అనిల్ రావిపూడి చాలా జాగ్రత్తలు తీసుకున్నారు. సాహుగారపాటి, హరీష్ పెద్ది ఈచిత్రాన్ని రూపొందిస్తున్నారు. కాజల్‌అగర్వాల్ హీరోయిన్‌గా, శ్రీలీల కీలకపాత్రలో కన్పించనున్నారు. థమన్ సంగీతం అందిస్తున్నారు.దసరాకానుకగా అక్టోబర్ 19న ఈచిత్రం విడుదల కానుంది.

# సంక్రాంతికి ‘సైంధవ్’ రిలీజ్



విక్టరీ వెంకటేష్ ల్యాండ్ మార్క్ 75వ చిత్రం సైంధవ్... శైలేష్ కొలను దర్శక త్వంలో నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్‌పై వెంకట్ బోయనపల్లి నిర్మిస్తున్నారు. ఈచిత్రం సంక్రాంతికి ప్రేక్షకుల ముందకు రాబో తోంది.. యూనిక్ యాక్షన్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను విడుదల చేయటానికి పండుగ సీజన్ బెస్ట్‌చాయిస్ అయింది.. వచ్చే ఏడా ది జనవరి 13న పండుగకు ఒక రోజు ముందు సైంథవ్ రాబో తోంది.. ఈమేరకు తాజాగా పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులోవెంకటేష్ బేబీ సారాతో కన్పించారు. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రంలో నవా జుదీన్ సిద్ధిక్, ఆర్య, శ్రద్ధా శ్రీనాద్, రుహాని శర్మ, ఆండ్రియా జెరెమి యా, సారా, జయప్రకాష్‌రెడ్డి డిఫరెంట్ పోస్టర్లతోపరిచయం అయ్యారు. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది..

# ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ మూవీ

మేన్ ఆఫ్ మాసెస్ఎన్టీఆర్, ప్రపంచ వ్యాప్తంగా తిరుగులేని అభిమానాన్ని క్రేజ్‌ను సంపాదించుకున్న హీరోన.. ఆయన హీరోగా ప్రశాంత్‌నీల్ దర్శకత్వంలో సినిమాచేయబోతున్నారు..



ఈమూవీకి సంబంధించిన అధికారిక ప్రకటన విడుదలైంది.. ప్రస్తుతం ఎన్టీఆర్ దేవర మూవీ షూటింగ్ పనిలో బిజీగా ఉన్నారు.. శరవేగంగా చిత్రీకరణ జరుగుతోంది. ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో తెరకెక్కబోతున్న భారీ బడ్జెట్‌మూవీ ఇది.. ఏప్రిల్ 2024 నుంచి ప్రారంభం కానుంది.. ప్రముఖ నిర్మాణ సంస్థలు మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని రూపొందిం చనున్నాయి.

# ‘మ్యాడ్’ చిత్రం మ్యాడ్ బ్లాక్‌బస్టర్ అవుతుంది: దుల్కర్ సల్మాన్

ప్రముఖ నిర్మాత సూర్యదేవర రాధాకృష్ణ (చినబాబు) కుమార్తె హారిక సూర్యదేవర నిర్మాతగా పరిచయం అవుతున్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ మ్యాడ్.. సూర్యదేవర నాగవంశీ సమర్పిస్తున్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్‌పై సాయి సౌజన్య నిర్మాతగా వ్యవహరి స్తున్నారు.. ఈచిత్రంతో కళ్యాణ్ శంకర్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈ వినోదాత్మ చిత్రంలో సంగీత్ శోభన్, నార్నె నితిన్, శ్రీగౌరీ ప్రియారెడ్డి అవంతిక సనీల్‌కుమార్ , గోపికా ఉద్యాన్ ప్రధాన పాత్రలు పోషించారు.. ఈ సినిమా అక్టోబర్6న థియేటర్లలోవిడుదల కానుంది. .ఈనేపథ్యంలో




ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు.. దుల్కర్ సల్మాన్, సిద్ధు జొన్నగలడ్డ, శ్రీలీల, దర్శకుడు వెంకీ అట్లూరి, దర్శకుడు అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.. దుల్కర్ సల్మాన్ మాట్లాడుతూ, ఈచిత్రం ట్రైలర్ నిజంగానే మ్యాడ్‌గా, చాలా ఫన్నీగా ఉందన్నారు. నటీనటులు ఎవర కొత్తవాళ్లలాగా లేరన్నారు. చాలా బాగా చేశారన్నారు. బీమ్స్ సంగీతం బాగుందన్నారు.. ఈసినిమా మ్యాడ్ బ్లాక్ బస్టర్ అవుతుందని ఆశిస్తున్నానని తెలిపారు. సిద్ధు జొన్నలగడ్డ మాట్లాడుతూ, సితార సినిమా అంటే నా సినిమా లాంటిదన్నారు.. కళ్యాణ్‌నుచూస్తుంటే చాలా సంతోషంగా ఉందన్నారు.. నితిన్ రామ, సంగీత్, గౌరీ ,అవంతిక గోషిక, అందరూ సితార బ్యానర్‌నిర్మించిన సినిమాలో భాగం కావటం లక్కీ అన్నారు. శ్రీలీల మాట్లాడుతూ, ఈ వెంట్‌కు రావటం చాలా సంతోషంగా ఉందన్నారు. చిత్ర దర్శకుడు కళ్యాణ్ శంకర్ మాట్లాడుతూ,ముందుగా చినబాబుగారికి థాంక్స్ అన్నారు. ఒక చిన్న సినిమా ఐడియా చెబుదామా వద్దా అనే డౌట్‌తో మీ దగ్గరకు వచ్చానని, కానీ కథ వినగానే మీరు సినిమా చేయటానికి అంగీకరించినందుకు థాంక్స్ అన్నారు. వంశీ అన్న ఎపుడూ వెనకఉండి ప్రోత్సహిస్తూ ఉంటారన్నారు. మాతోపాటే హారికగారు నిర్మాతగా పరిచయం అవుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో దర్శకుడు అనుదీప్, వెంకీ అట్లూరి,సంగీత్ శోభన్, నార్నె నితిన్, రామ్ నితిన్ తదితరులు మాట్లాడారు.










# కృష్ణా జలాల వాటాలో తెలంగాణకు తీరని ద్రోహం

- కెసిఆర్ కుటుంబంపై అనేక అనుమానాలున్నాయ్
- బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్



గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్ తన కొడుకుని ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించే దమ్ముందా అంటూ బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్ సవాల్ విసిరారు. ఆయనను సిఎం అభ్యర్థిగా ప్రకటించిన మరుక్షణమే బిఆర్‌ఎస్ పార్టీ చీలిపోతుందని, మెడమీద తలకాయ ఉన్నోళ్లెవరూ ఆ పార్టీకి ఓటు వేయరన్నారు. గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు డా.కె.లక్ష్మణ్, మాజీ ఎమ్మెల్యేలు లక్ష్మినారాయణ, కొండేటి శ్రీధర్, ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శులు ప్రకాష్‌రెడ్డి, ఉమారాణి, అధికార ప్రతినిధులు ఎన్వీ సుభాష్, సంగప్ప, శ్రీధర్‌రెడ్డిలతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. పసుపు బోర్డు, సమ్మక్క సారలమ్మ, గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుతో పాటు తెలంగాణ ప్రజలు ఎదురు చూస్తున్న కృష్ణా ట్రిబ్యునల్‌కు విధివిధానాలు ఖరారు చేస్తూ కేంద్ర కేబినెట్ ఆమోదించడాన్ని స్వాగిస్తున్నామన్నారు. ప్రధానికి, కేంద్ర కేబినెట్‌కు దన్యావాదాలు తెలిపారు.

కృష్ణా జలాల వాటా, వివాదాలు, పరిష్కారం కాబోతుందని, ఎడారిగా మారిన దక్షిణ తెలంగాణ సస్యస్యామలం అయ్యే అవకాశం ఉందన్నారు. ఉమ్మడి ఏపిలో కృష్ణా నికర జలాల వాటా 1005 టిఎంసిలు, తెలంగాణాకు 575 టిఎంసిలు, ఏపి, తెలంగాణాకు సంబంధించి 2015లో జూన్ 18,19 తేదీలలో నీటి పంపకాలపై కేంద్రం సమావేశం ఏర్పాటు చేసినప్పుడు కెసిఆర్ నీటి పంపకాలపై నోరు మెదపలేదన్నారు. నాటి ఏపి సిఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన డబ్బుల మూటకు ఆశపడి 299 టిఎంసిల నీటికే అంగీకరిస్తూ సంతకాలు చేసి నప్రజల నోట్లో మట్టి కొట్టిన దుర్మార్గుడు అంటూ దూయబట్టారు.

మోడి ప్రభుత్వం జవాబుదారి ప్రభుత్వం అన్నారు. సిఎం లేఖలకు ఎప్పటికప్పుడు రిప్లై ఇచ్చినా ప్రజలకు ఆ విషయాన్ని దాచి తొమ్మిది సంవత్సరాలు ప్రజలను మోసం చేశాడన్నారు. కెసిఆర్ చేస్తున్న బదనాంను వివరిస్తూ మేం లేఖ రాస్తే 2020 అక్టోబరు 6 కేంద్రం ఏర్పాటు చేసిన రెండవ అపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేస్తే, సిఎం కెసిఆర్ హాజరు కాలేదన్నారు. తాము కెసిఆర్ పనితీరును తీరును ఎండగడుతుంటే ప్రజలకు వాస్తవాలు అర్థమైందన్నారు. యేడాది క్రితం పిటిషన్‌ను ఉపసంహరించుకున్నది నిజం కాదా అంటూ ప్రశ్నించారు. గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేసినా, పసుపు బోర్డు వేసినా కెసిఆర్ ఎందుకు స్పందించడం లేదన్నారు. పసుపు రైతులు బాగుపడటం మీకు ఇష్టం లేదా ? గిరిజన యూనివర్సిటీ రావడం నచ్చుడం లేదా అంటూ ప్రశ్నించారు.

# నేడు ఘట్‌కేసర్‌లో బిజెపి నేతల కీలక సమావేశం

### హాజరుకానున్న పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బిజెపి గెలుపే లక్ష్యంగా కీలక చర్యలు తీసుకుంటుంది. అందులో భాగంగానే గురువారం వేరువేరుగా 14 కమిటీలు ప్రకటించగా, మరోవైపు జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా ఘట్‌కేసర్‌లో శుక్రవారం కీలక సమావేశం నిర్వహించనున్నారు. దాదాపు 1000 సమావేశం ఏర్పాటు చేశారు. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ ఢీ కొట్టేందుకు ఈ కీలక సమావేశం నిర్వహించనున్నట్లు తెలిసిందే. ఇప్పటికే బిజెపి నేతలు పలు సర్వేలు నిర్వహించారు. ఈ సర్వేల ఆధారంగా ముందుకు పోతున్నారు. అందులో భాగంగానే సర్వేల ద్వారా అందించిన సమాచారం మేరకు కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్న ప్రాంతాలపై దృష్టి సారించి, ఆ ప్రాంతాలలో కాంగ్రెస్‌ను ఓడించడంతో పాటు బిఆర్‌ఎస్‌ను ధీటుగా ఎదుర్కొవాలని అధిష్టానం భావిస్తుంది. అందులో భాగంగానే ప్రధానమంత్రి నరేంద్రమోడి ఇప్పటికే రెండు బహిరంగ సభలలో పాల్గొనగా, మరో రెండు సభలకు ప్లాన్ చేస్తున్నారు. అంతేకాకుండా హోంమంత్రి అమిత్‌షా ఈనెల 10వ తేదిన రాష్ట్రానికి వస్తున్నారు. ఈ ఎన్నికలను ధీటుగా ఎదుర్కొనేందుకు, ఎన్నికల వ్యూహాలపై చర్చించేందుకు శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో జరిగిన పధాధికారుల సమావేశంలో చర్చించిన పలు అంశాలపై శుక్రవారం నిర్వహించే సమావేశంలో ఆమోద ముద్ర వేయనున్నారు. శుక్రవారం ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు ఘట్‌కేసర్‌లోని విబిఐటి కళాశాలలో కౌన్సిల్ సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి జాతీయ స్థాయి నేతలతో పాటు రాష్ట్రస్థాయి నేతలు సైతం హాజరు అవుతున్నారు. ఏదిఏమైనా రాష్ట్రంలో కాంగ్రెస్‌కు, బిఆర్‌ఎస్‌ను ఎదుర్కొనేందుకు బిజెపి నేతలు తీవ్ర స్థాయిలో కసరత్తును ప్రారంభించారు.

# ఎస్‌బిఐ చైర్మన్ దినేష్‌ఖారా పదవీకాలం పొడిగింపు

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త :** దేశీయ ప్రభుత్వ అతిపెద్ద స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చైర్మన్ దినేష్ ఖారా పదవీ కాలాన్ని పొడిగించినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ వారం చివరి నాటికి దినేష్ ఖారా పదవీ కాలం పూర్తవనుంది. తాజా పొడిగింపుతో వచ్చే ఏడాది అగస్టు నెల వరకూ ఆయన స్టేట్ బ్యాంక్ చైర్మన్‌గా కొనసాగనున్నారు. చైర్మన్ పదవీ విరమణ వయస్సు 63 ఏళ్లు కావడంతో దినేష్ ఖారాను 2024 వరకూ కొనసాగించేలా కేంద్రం నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించి త్వరలో అధికారిక ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉందని ఎస్‌బిఐ అధికారవర్గాలు వెల్లడిచాయి. మరోపక్క ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వం ఎస్‌బిఐ చైర్మన్ వయసు పరిమితిని మరో రెండేళ్లు పెంచి 65 ఏళ్లకు సవరించాలనే ప్రతిపాదన పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. ఇతర ప్రభుత్వ రంగ బ్యాంకుల మేనేజింగ్ డైరక్టర్ల పదవీ విరమణ వయసును 60 నుండి 62 ఏళ్లకు పొడిగించే అంశంపై కూడా పరిశీలిస్తున్నట్లు తెలియవచ్చింది.

# 2014 నుంచి బిజెపి, బిఆర్‌ఎస్ ఫెవికాల్ బంధం

- 2018 ఆగస్టులోనే కాంగ్రెస్‌పై ప్రగతిభవన్ వేదికగా కుట్రలు
- ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీల్చడానికి మోడీ పర్యటనలు
- అచ్చంపేట్ బిఆర్‌ఎస్ నేతల చేరికల సందర్భంగా రేవంత్ వ్యాఖ్యలు



**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** వాజపాయి స్మృతి వనం పేరుతో బిజెపి బిఆర్‌ఎస్ నాయకులు 2018 ఆగస్టులోనే కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ప్రగతి భవన్ వేదికగా కుట్రలు చేశారని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆరోపించారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో భారీగా చేరికలు గురువారం జూబ్లిహిల్స్‌లోని ఆయన పార్లమెంట్ కార్యాలయంలో జరిగాయి. కాంగ్రెస్‌లో మాజీ కార్పొరేటర్ బద్రీనాథ్ యాదవ్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించింది. అచ్చంపేట నియోజకవర్గంలో బిఆర్‌ఎస్‌కు షాక్ తగిలింది. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో జడ్పీటిసిలు ప్రతాప్‌రెడ్డి, మంత్రి యానాయక్, ఎంపిపి అరుణా నర్సింహారెడ్డి, వైస్ ఎంపిపి అమరావతి సిఎంరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీచైర్మన్ సిఎం రెడ్డి బిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి ఇతర నేతలు చేరిపోయారు. 2018లో ఆగస్టులో రాష్ట్రంలో అసెంబ్లీ రద్దు చేస్తారనే చర్చ జరుగుతున్న సమయంలో ఢిల్లీకి వెళ్ళి వచ్చిన కెసిఆర్ బిజెపి నాయకులు ఎవరు కూడా అపాయింట్‌మెంట్ అడగకున్నా తనకు తానుగా బిజెపి నేతలను మాత్రమే ప్రగతిభవన్‌కు పిలిపించుకున్నారని రేవంత్ ఆపాదించారు. మాజీ ప్రధానమంత్రి వాజపాయి స్మృతి వనం ఏర్పాటు కోసం స్థలం కావాలని కలిశామని బిజెపి నాయకులు అపుడు తెలిపారు. వాజపాయి స్మృతి వనం అడ్డుపెట్టుకొని ప్రగతిభవన్ వేదికగా కాంగ్రెస్‌ను దెబ్బతీసేందుకు కుట్రలు చేశారని ఇప్పటికి ఐదేళ్ళు అయినా స్మృతివనం గురించి ఎవరు పెదవి విప్పడంలేదని అన్నారు. 2018 ఎన్నికలు ముగిసిన వెంటనే హంగ్ వస్తే బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మన్ టిఆర్‌ఎస్‌కు మద్దతు ఇస్తామని తెలిపారని రేవంత్ ఆపాదించారు. గడచిన 9 ఏళ్ళలో మోదీ తీసుకున్న ప్రతి నిర్ణయాన్ని కెసిఆర్ మద్దతు ఇచ్చారని రేవంత్ గుర్తుచేశారు. 2016 మిషన్ భగీరథ ప్రారంభోత్సవంలో కెసిఆర్ మోదీని పొగడ్తలతో ముంచెత్తారని ఆరోపించారు. మోదీ ప్రభుత్వం అత్యంత ప్రగతిశీలమైనదని కెసిఆర్ వ్యాఖ్యానించారని ఆయనఅన్నారు. నోట్ల రద్దు అంశంలో దేశం గగ్గోలు పడుతుంటే కెసిఆర్ మాత్రమే మద్దతు ఇచ్చారని ఆయనఅన్నారు. తెలంగాణలో 2014 నుంచి బిజెపి బిఆర్‌ఎస్ కలిసి పనిచేస్తున్నాయని సందర్భం వచ్చినప్పుడల్లా ఇరు పార్టీలు ఒకరికి ఒకరు సహకరించుకుంటున్నాయని కాంగ్రెస్‌ను దెబ్బతీయడానికి అవకాశవాద రాజకీయాలు చేస్తున్నాయని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ గాలి వీస్తున్నది అందుకే ప్రభుత్వ ఓట్లు చీల్చే ప్రయత్నం జోరుగా సాగుతోంది ప్రజలు అప్రమత్తంగా విజ్ఞతతో నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు. ఎంఐఎం ఎటువైపు వుంటదో తేల్చుకోవాలని అన్నారు. ఇపుడు కూడా బిఆర్‌ఎస్9, బిజెపి 7, ఎంఐఎం 1 స్థానం చొప్పున లోక్‌సభ ఎన్నికల్లో పొత్తులు పెట్టుకొని ఎన్నికల బరిలో నిలబడుతుందని ఆయన అన్నారు. బిఆర్‌ఎస్ బిజెపి మధ్య ఎన్నికల పొత్తువుంది అని అన్నారు.

# సింగరేణి కార్మికులకు రూ.711 కోట్ల దసరా బోనస్

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త :** సింగరేణి కార్మికులకు దసరా సందర్భంగా లాభాల్లో వాటాగా 711.18 కోట్ల రూపాయల మేర బోనస్‌ను సంస్థ యాజమాన్యం ప్రకటించింది. ఈ మేరకు గురువారం సంస్థ ఎండి శ్రీధర్ ఒక ప్రకటనలో ఈ విషయాన్ని తెలిపారు. గత ఏడాది సింగరేణికి 2,222.46 కోట్ల రూపాయలు లాభం వచ్చిందన్నారు. ఆ ఏడాది 46,326 మంది ఉద్యోగులు పనిచేశారని పేర్కొన్నారు. సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నిర్ణయం మేరకు వీరికి లాభంలో 32 శాతం చొప్పున బోనసును ఈ నెల 16వ తేదీన చెల్లించనున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో సగటున ఒక్కో ఉద్యోగికి 1.52 లక్షల రూపాయల మేర బోనస్ అందనుందన్నారు.

# విశాఖ ఇండస్ట్రీస్‌కు క్రికెట్ అసోసియేషన్ డబ్బులు చెల్లించరాదు: విహెచ్ డిమాండ్



సమావేశంలో మాట్లాడుతున్న వి.హానుమంతరావు

**హైదరాబాద్(సైఫాబాద్), అక్టోబరు 5, ప్రభాతవార్త:** విశాఖ ఇండస్ట్రీస్‌కు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఒక్క రూపాయి కూడా చెల్లించవద్దని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో క్రీడల శాఖ మాజీ మంత్రి వి.హనుమంత రావు కోరారు. క్రికెట్ అసోసియేషన్‌లో దోపిడీని అరికట్టాలని ఆయన సిఎం కెసిఆర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం బషీర్‌బాగ్‌లోని ఫతే మైదాన్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివేక్ వెంకటస్వామి వ్యవహార శైలీపై ఆయన అగ్రహం వ్యక్తం చేశారు. దోపిడీ విషయంలో రాష్ట్రమంత్రి కెటిఆర్ కూడా జోక్యం చేసుకోవాలని కోరారు. విశాఖ కంపెనీ 4 కోట్లు ఇచ్చి 17 కోట్లు దోపిడీ చేసిందని, ఇంకా 53 కోట్లు ఇవ్వాలని కోర్టు నుంచి ఆర్డర్ తీసుకు వచ్చిందన్నారు, బిబిసిఐ ద్వారా వచ్చే ధనాన్ని తెలంగాణ యువతకు ఉపయోగపడే విధంగా ప్రతి జిల్లా కేంద్రాలలో క్రికెట్ స్టేడియాలు నిర్మించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో వివిధ క్లబ్‌ల కార్యదర్శులు శేషు నారాయణ, పంజాల జ్ఞానేశ్వర్‌గౌడ్, శ్రీకాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల వేగం పెంచిన బిజెపి

### 14 కమిటీలను ప్రకటించిన రాష్ట్ర నాయకత్వం

### మళ్లీ బండి సంజయ్‌కు కీలక బాధ్యతలు..

### పబ్లిక్ మీటింగ్ కమిటీ చైర్మన్‌గా సంజయ్

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** తెలంగాణలో వచ్చే ఎన్నికలే లక్ష్యంగా 14 కమిటీలను బిజెపి ఏర్పాటు చేసింది. ఈ కమిటీలకు చైర్మన్లు, కన్వీనర్లను నియమించింది. త్వరలో అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ రానుండడంతో బిజెపి వేగం పెంచింది. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా బండి సంజయ్‌ను తప్పించిన అనంతరం కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఆ తరువాత ఆయనకు జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించగా, తాజా పబ్లిక్ మీటింగ్ కమిటీ చైర్మన్ బాధ్యతలు అప్పగించారు. పార్టీలో మరింత జోష్ పెంచేందుకు బండి సంజయ్‌కు పబ్లిక్ మీటింగ్ బాధ్యతలు అప్పగించినట్లు తెలిసింది. అసెంబ్లీ ఎన్నికల మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్‌గా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు వివేక్ వెంకటస్వామిని నియమించింది. కన్వీనర్‌గా మహేశ్వర్‌రెడ్డి, కో కన్వీనర్‌గా విశ్వేశ్వర్‌రెడ్డి నియమించింది. టికెట్‌లకు సంబంధించిన కీలకమైన స్క్రీనింగ్ కమిటీకి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నియమించింది. పోరాటాల కమిటీ చైర్మన్ పర్సన్‌గా విజయశాంతిని నియమించగా, పబ్లిక్ మీటింగ్‌కు సంబంధించిన కమిటీ చైర్మన్‌గా బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కు అప్పగించాచరు. సోషల్ మీడియా బాధ్యతలను మాజీ ఎంపి అరవింద్‌కు అప్పగించారు.

**బిజెపి నియమించిన కమిటీలు**

| కమిటీ | చైర్మన్ | కన్వీనర్‌క్రోకన్వీనర్ |
|---|---|---|
| మ్యానిఫెస్టో | వివేక్ వెంకటస్వామి | మహేశ్వర్‌రెడ్డి/విశ్వేర్‌రెడ్డి |
| స్క్రీనింగ్ | రాజగోపాల్‌రెడ్డి | దుగ్యాల ప్రదీప్‌కుమార్ |
| పోరాటాల కమిటీ | విజయశాంతి | మనోహర్‌రెడ్డి |
| పబ్లిక్ మీటింగ్ | బండి సంజయ్ | ప్రేమేందర్‌రెడ్డి/వెంకటేశ్వర్లు |
| మీడియా | రఘునందన్‌రావు | రాంచందర్‌రావు/ప్రకాష్‌రెడ్డి |
| సోషల్ మీడియా | ధర్మపురి అరవింద్ | పోరెడ్డి కిషోర్‌రెడ్డి |
| చార్జ్‌షీట్ | మురళీదర్‌రావు | లక్ష్మీనారాయణ/ చింతల రాంచంద్రారెడ్డి/రామచంద్రుడు |
| సోషల్ ఔట్ రీచ్ | డా.కె.లక్ష్మణ్ | బూరనర్సయ్యగౌడ్ |
| ఇన్‌ఫ్లూయెన్స్ ఔట్‌రీచ్ | డికె అరుణ | పొంగులేటి సుధాకర్‌రెడ్డి |
| హెడ్‌క్వార్టర్ కో ఆర్డినేషన్ | ఇంద్రసేనారెడ్డి | బంగారుశృతి |
| క్యాంపెయిన్ ఇష్యూష్ | వెదిరే శ్రీరాం | ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్ |
| ఎస్సీ సైగ్మెంట్ల సమన్వయం | జితేందర్‌రెడ్డి, | విజయరామారావు |
| ఎస్టీ సెగ్మెంట్ల సమన్వయం | గరికటపాటి మోహన్‌రావు | సోయంబాపూరావు/రవీంద్రనాయక్ |

**అసంతృప్తులు చల్లారేనా?**

కాగా పలువురు నేతలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. అయితే ఈ కమిటీలను వారిని సంతృప్తి పరుస్తాయా? అన్నది ప్రస్తుతం చర్చనీయాశంగా మారింది. ఇటీవల జరిగిన ప్రధాని మోడి సభలలో కూడా పలువురు నేతలు కనిపించడం లేదు.. వారికి ఈ కమిటీలలో చోటు కల్పించారు. అయితే వీరు కమిటీ బాధ్యతలు స్వీకరిస్తారా? లేదా? అన్న అంశంపై ప్రస్తుతం చర్చ జరుగుతుంది. వారు బాధ్యతలు స్వీకరించకపోతే పరిస్థితి ఏమిటీ? అసలు వారు పార్టీలో ఉంటారా? లేదంటే మారుతారా? అన్న అంశాలు ప్రస్తుతం పార్టీలో చర్చ జరుగుతుంది. ప్రధాని సభలకు రాకపోవడం, వారికి కమిటీలలో బాధ్యతలు ఇవ్వడం ఏమిటని పలువురు సీనియర్ నేతలు మండిపడ్డారు. ఏదీఏమైనా అసంతృప్తులను దారి తెచ్చుకునే ఎట్లా అన్న అంశంపై ప్రస్తుత పార్టీలో చర్చ జరుగుతుంది.

# ఇక నుండి ఆన్‌లైన్‌లో సినిమా సెన్సార్

### విశాల్ ఆరోపణలతో కేంద్రం కీలక నిర్ణయం

### లంచం అడిగింది తమ సభ్యులు కాదన్న బోర్డు

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త :** సినిమా సెన్సార్‌కు సంబంధించిన విషయాలన్నీ ఇక నుండి ఆన్‌లైన్ చేస్తూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రమఖ నటుడు విశాల్ చేసిన ఆరోపణలపై కేంద్ర సమాచార, ప్రసార శాఖ బోర్డు గురువారం అత్యవసర సమావేశం ఏర్పాటు చేసింది. మార్క్ ఆంటోనీ సినిమా హిందీ వెర్షన్ సెన్సార్ విషయమై 6.5 లంచం ఇవ్వాల్సి వచ్చిందని తమిళ సార్టర్ హీరో విశాల్ ఆరోపణలతో ఈ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకుంది. సెన్సార్ బోర్డులో మళ్లీ ఇలాంటి పరిణామాలు పునరావృతం కాకుండా ఇక నుండి ఆన్‌లైన్‌లోనే సినిమాల సెన్సార్ ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు ప్రకటించింది. ఇందులో భాగంగా ఈ సినీప్రమాన్‌లో మేకర్స్ రిజస్టర్ చేసుకోవాలిన, ఈ ప్రక్రియలో కూడా ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ సెన్సార్ కోసం దరఖాస్తు చేసుకోవాని సూచించింది. ఏటా సుమారు 18 వేల చిత్రాలు సెన్సార్ సర్టిఫికెట్ కోసం కేంద్ర సెన్సార్ బోర్డుకు వస్తుంటాయని, అన్ని సినిమాలు చూడాలంటే సభ్యులకు సమయం పడుతుందని తెలిపింది. దీన్ని దృష్టిలో ఉంచుకుని నిర్మాతలు కూడా తమ సినిమాలకు ముందు సెన్సార్ ఇవ్వాలని కోరరాదని స్పష్టం చేసింది. అలాగే మార్క్ ఆంటోనీ సెన్సార్ విషయంలో విశాల్‌ను లంచం అడిగింది సెన్సార్ బోర్డు సభ్యులు కాదని కేంద్ర సెన్సార్ బోర్డు స్పష్టం చేసింది. ఇదంతా థర్డ్‌పార్టీ వారి నిర్వాకమని ప్రకటించింది. ఈ కేసు విషయంలో పూర్తి స్థాయి విచారణ జరిపి నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపింది.

# వైద్య ఉద్యోగులకు 15-20 శాతం డిఎ పెంచాలి

### మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ డిమాండ్

**హైదరాబాద్(సైఫాబాద్), అక్టోబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఉద్యోగులకు 5 శాతం పిఆర్‌సి పెంచడం సమంజసం కాదని, 15 నుంచి 20 శాతం వరకు పెంచాలని తెలంగాణ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.వీరేశంబాబు, ఎస్.జగన్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు గురువారం యూనియన్ కార్యాలయంలో యూనియన్ హైదరాబాద్ జిల్లా సమితి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న గత పిఆర్‌సిలో 3 సంవత్సరాల నుంచి నోషనల్ ఏరియర్స్‌లో నష్టపోయామని, డిఎంవిలో, డిహెచ్‌లో పదోన్నతులను కల్పించాలని, వైద్య విధాన పరిషత్‌ను రద్దు చేసి ప్రత్యేక డైరెక్టరేట్ మంజూరు చేయాలని కోరారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు ఆరోగ్యమ్మ, శాంతికుమారి, నారాయణమ్మ, శ్రీలత, లక్ష్మీపతి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

### జర్నలిస్టులపై జరిగిన దాడులకు నిరసనగా

# భాగ్యనగరంలో భారీగా ప్రదర్శన

**హైదరాబాద్ (సైఫాబాద్), అక్టోబరు 5, ప్రభాతవార్త:** ఢిల్లీలో న్యూస్ క్లిక్ పోర్టల్ కార్యాలయంపైన, జర్నలిస్టులపైన పోలీసులు జరిపిన దాడిని ఖండిస్తూ టియూడబ్ల్యూజే, హెచ్‌యుజె ఆధ్వర్యంలో ఆనేక మంది జర్నలిస్టులు, వివిధ ప్రజా సంఘాల నేతలు, మేధావులు, గురువారం నగరంలో భారీగా నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో ప్లకార్డులు చేబూని, మూతికి నల్ల రిబ్బన్‌లు ధరించి పాల్గొన్నారు. ఈ నిరసన ప్రదర్శన బషీర్‌బాగ్‌లోని ప్రెస్‌క్లబ్ నుంచి ప్రారంభమై లిబర్టి మీదగా ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఐజెయు జాతీయ అధ్యక్షుడు కె.శ్రీనివాస్‌రెడ్డి, ప్రముఖ పాత్రికేయులు కె.రామచంద్రమూర్తి, రామారావు, కె.శ్రీనివాస్, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ జడ్జి బి.చంద్రకుమార్, ప్రొఫెసర్ జి.హారగోపాల్, తెలంగాణ జన సమితి పార్టీ అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎం.కోదండరామ్, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఆకునూరి మురళీ, టియూడబ్ల్యూజె అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శేఖర్, విరాహత్‌అలీ తదితరులు పాల్గొన్నారు.




నిరసన ప్రదర్శన చేస్తున్న ప్రముఖ పాత్రికేయులు, ప్రజా సంఘాల నేతలు

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలను, అధికార పార్టీ భావజాలాన్ని విమర్శిస్తూ వార్తలు, కథనాలను రాసే వారిని లక్ష్యంగా పెట్టుకుని దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. పోర్టల్ సంస్థలో పనిచేస్తున్న జర్నలిస్టుల ఇళ్ళలోకి వెళ్ళి సోదాలు చేయడం, వేధించడం దారుణమన్నారు. పోర్టర్ సంస్థకు చైనా నుంచి పెట్టుబడులు వస్తున్నాయని ప్రభుత్వం ఈ విధంగా దాడులు చేయడం సమంజసం కాదని, పోర్టల్ సంస్థపై విషం కక్కడం న్యాయం కాదన్నారు. ఈ దాడులను సమైక్యంగా ప్రతిఘటించాలని వారు పిలుపునిచ్చారు. అసలు దేశంలో భావ స్వేచ్ఛా ప్రకటనకు, ప్రజాస్వామ్యం రోజురోజుకు దెబ్బతింటుందన్నదన్నారు. ఇందులో భాగంగానే న్యూస్‌క్లిక్ పోర్టల్‌లో పనిచేస్తున్న జర్నలిస్టులను ప్రశ్నించి కొందరిని అరెస్టు చేయడం దేశంలోని జర్నలిస్టులకు విస్మయం కలిగిస్తున్నదన్నారు. స్వేచ్ఛాను కాపాడుకునేందుకు ఐక్యంగా అందరం ఉద్యమిద్దామన్నారు. ఈ నిరసన ప్రదర్శనలో వివిధ సంఘాల నేతలు ఎన్.వేణుగోపాల్, ఎన్.నరేందర్‌రెడ్డి, మాజీద్, వి.సంధ్య, సజయ, పశ్యపద్మ తదితరులు పాల్గొన్నారు.

# వదినపై లైంగిక వేధింపులు

### తమ్ముడిని నరికిచంపిన అన్న!

**హైదరాబాద్ (ఫిల్మ్‌నగర్), అక్టోబరు 5, ప్రభాతవార్త:** భార్యను వేధిస్తున్నాడని అనుమానంతో తమ్ముని దారణంగా హత్య చేసిన సంఘటన ఫిలింనగర్ పోలీస్ స్టేషన్ జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఫిలింనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బసవతారకం నగరంలో నివాసముంటున్న షబ్బీర్ అహ్మాద్ (40), సజ్జిద్ (38)లు అన్నదమ్ములు. సజ్జిద్ అహ్మాద్‌కు మూడు సంవత్సరాల క్రితం భార్య చనిపోయింది. చెడు అలవాట్లకు బానిస అయిన సజ్జిద్ గత కొంతకాలంగా సొంత వదినను లైంగిక వేధింపులకు గురి చేస్తున్నాడు. మరిది ప్రవర్తన నచ్చని ఆమె భర్త షబ్బీర్‌కు వేధింపుల విషయం తెలిపింది. భార్యను లైంగిక వేధింపులకు గురి చేస్తున్న తమ్ముని చెడు ప్రవర్తనను సహించలేని షబ్బీర్ ఆగ్రహానికి గురై తమ్ముడు సజ్జిద్‌ను ఎలాగైనా కడతేర్చాలని నిర్ణయించుకున్నాడు. అన్నదమ్ముల పుట్టినరోజు ఒకేరోజు కావడంతో, దానిని అదునుగా చేసుకొని తమ్మునికి మద్యం తాగించి గురువారం తెల్లవారుజామున రెండు గంటలకు బసవతారక నగరంలోని తన ఇంట్లోనే కూరగాయల కత్తితో దారుణంగా నరికి హత్యచేసి పోలీసులకి స్వయంగా ఫోన్‌చేసి హత్య విషయాన్ని చెప్పాడు. ఫిలింనగర్ పోలీసులు సంఘటన స్థలానికి హుటాహుటిన వచ్చి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# భారీగా స్థూలఆదాయం ఆర్జించిన ద.మ.రైల్వే

### ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రథమార్థంలో రూ.9,570 కోట్లు నమోదు

### అత్యుత్తమ పనితీరు కనబరుస్తున్న ద.మ.రైల్వే జిఎం అరుణ్‌కుమార్ జైన్

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త :** ద.మ.రైల్వే గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యుత్తమ స్థూల ఆదాయాన్ని ఆర్జించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.9570 కోట్ల ఆదాయంతో రికార్డు సృష్టించింది. ద.మ.రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ఆధ్వర్యంలో గురువారం 75వ జోనల్ రైల్వే వినియోగదారులు సంప్రదింపుల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ద.మ.రైల్వే వివిధ విభాగాలలో అత్యుత్తమ పనితీరు ప్రదర్శిస్తున్నదనీ, భారతీయ రైల్వేలలో అత్యుత్తమ పనితీరు కనబరుస్తున్న జోన్లలో ఒకటిగా నిలిచిందన్నారు. ప్రయాణికులు, సరుకు రవాణా రంగాలలో వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా నిరంతరం సేవలు అందిస్తున్నదని పేర్కొన్నారు. దీని ఫలితంగా గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యుత్తమ స్థూల ఆదాయాన్ని రూ.9570 కోట్లుగా నమోదు చేసిందని వివరించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రవాణా రంగంలో మొదటి అర్థ భాగంలో 66.75 మిలియన్ టన్నుల సరుకు రవాణా జరిగిందనీ, ప్రయాణికుల రంగంలో 135 మిలియన్ల రవాణా అవసరాలను తీర్చిందన్నారు. ఇంతేకాకుండా 9 నెలల స్వల్ప వ్యవధిలో తెలంగాణ, ఏపీ, కర్నాటక, తమిళనాడు రాష్ట్రాలను కలుపుతూ 4 జతల వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రవేశపెట్టడం పట్ల జీఎం హర్షం వ్యక్తం చేశారు. ఈ రైళ్లన్నీ 100 శాతం ఆక్యుపెన్సీతో నడుస్తున్నాయనీ, అదే విధంగా ప్రసిద్ధి ఎంఎంటిఎస్ సేవలను సికింద్రాబాద్ మేడ్చల్, ఫలక్‌నుమా ఉమ్దానగర్‌లో నూతన సెక్షన్‌లకు వివరించినట్లు వెల్లడించారు. అలాగే, జోన్‌లో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపిన జీఎం ఇందులో భాగంగా గత ఏడాది జోన్ తన రైలు నెట్‌వర్క్ పరిధిలో గతంలో ఏ ఆర్థిక సంవత్సరంలో లేని విధంగా ట్రాక్ కి.మీ.లను నిర్మించి అత్యధిక విద్యుద్దీకరణను నమోదు చేసిందని వెల్లడించారు. జోన్‌లో రైల్ మదద్ ఫిర్యాదుల పరిష్కరణ విభాగం ప్రయాణికుల ఫిర్యాదులను త్వరితగతిన, సులువైన మార్గంలో పరిష్కరించడంలో సహాయ పడుతుందని ఈ సందర్భంగా అరుణ్‌కుమార్ జైన్ వెల్లడించారు.

# అజహారుద్దీన్‌పై అనర్హత వేటు

### హెచ్‌సిఏ ఎన్నికల్లో పోటీ చేయకుండా కమిటీ నిర్ణయం

**హైదరాబాద్,అక్టోబరు 5,ప్రభాతవార్త:** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఏ) ఎన్నికల్లో పోటీ చేయకుండా మహ్మద్ అజరుద్దీన్‌పై అనర్హత వేటుపడింది. జస్టిస్ లావు నాగేశ్వర్ రావు కమిటీ ఈనిర్ణయం తీసుకుంది.. గతంలో ఏకకాలంలో హెచ్‌సిఏ, డెక్కన్ బ్లూస్ కన్లబ్ అధ్యక్షుడిగా అజహారుద్దీన్ వ్యవరహించారు. హెచ్‌సిఏ అధ్యక్షుడిగా ఉండి నిబంధనలు ఉల్లంఘించినందుకు కమిటీ ఈఅనర్హత వేటు వేసింది. ఈమేరకు హెచ్‌సిఏ ఓటరు జాబితా నుంచి అజహారుద్దీన్ పేరును తొలగిస్తూ నిర్ణయం తీసుకుంది. కాగాఅజహారుద్దీన్ ,ఇతర కార్యవర్గ సభ్యుల మధ్య విభేదాల నేపథ్యంలో హెచ్‌సిఏకు సంబంధించి పలు కేసులు కోర్టుల్లో ఉన్న విషయం తెలిసిందే. దీనిపై పలుమార్లు



విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు .ఈగందరగోళాన్ని తొలగించేందుకు ఎన్నికలు నిర్వహించడమే సరైన మార్గమమని అభిప్రాయం వ్యక్తం చేసింది. ఈనేపథ్యంలోనే నోటిఫికేషన్ జారీ చేసినట్లు సమాచారం. గతేడాది ఆగస్టు 22న హెచ్‌సిఏ పర్యవేక్షణ కోసం జస్టిస్ కక్రూ నేతృత్వంలో కమిటీని సుప్రీంకోర్టు ఏర్పాటు చేయగా ..ఆకమిటీ సభ్యుల్లోనూ విభేదాలు తలెత్తాయి. దీంతో ఆకమిటీని రద్దు చేసిన సుప్రీంకోర్టు ..హెచ్‌సిఏ రోజువారీ కార్యకలాపాల నిర్వాహణ, ఎన్నికల పర్యవేక్షణ బాధ్యతలను ..మాజీ న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వర్‌రావుకు అప్పగించింది.

**అక్టోబర్ 20న ఎన్నికలు ..**

కాగా హెచ్‌సిఏ ఎన్నికలకు గత నెల 30న నోటిఫికేషన్ విడుదదలైంది. హెచ్‌సిఏ ఎన్నికల అధికారి విఎస్ సంపత్ నోటిఫికేషన్ జారీ చేశారు. హెచ్ సిఏ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, కార్యదర్శి,సహాయ కార్యదర్శి,కోశాధికారి,ఈసీ పోస్టులకు అక్టోబర్ 11 నుంచి 13వరకు నామినేషన్ల స్వీకరించనున్నారు. 14న నామినేషన్లను పరిశీలన, 16వ తేదీలోపు నామినేషన్ల ఉపసంహారణకు అవకాశం కల్పించారు. 20న పోలింగ్ నిర్వహించి అదేరోజు సాయంత్రం ఫలితాలు వెల్లడించనున్నారు.

ఆట



# వరల్డ్‌కప్‌లో బోణీ కొట్టిన న్యూజిలాండ్

### డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్‌పై అదిరిపోయే విక్టరీ

### 9 వికెట్ల తేడాతో ఘనవిజయం..

### సెంచరీలతో అదరగొట్టిన డెవాన్ కాన్వే, రచిన్ రవీంద్ర

**అహ్మదాబాద్:** వన్డేప్రపంచకప్ ప్రారంభ మ్యాచ్‌లో న్యూజిలాండ్ దుమ్మురేపింది. ఢిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్‌పై అదిరిపోయే విక్టరీ సొంతం చేసుకుంది. అహ్మదాబాద్ వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో న్యూజిలాండ్ 9వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. 283 పరుగుల లక్ష్యాన్ని కేవలం ఒక్కవికెట్ మాత్రమే కోల్పోయి 36.2 ఓవర్లలోనే లక్ష్యం ఛేదించింది. ఓపెనర్ డెవాన్ కాన్వే భారీ సెంచరీ చేశాడు. 121 బాల్స్‌లో 19ఫోర్లు 3సిక్సర్లతో 152 పరుగులు సాదించాడు. మరో ఓపెనర్ విల్ యంగ్ డకౌన్ అయినా ..రచిన్ రవీంద్ర కూడా సెంచరీతో తనసత్తా చాటడంతో న్యూజిలాండ్ స్కోర్ వేగంగా పరుగుల తీసింది. రచిన్ రవీంద్ర 96బాల్స్‌లో 11ఫోర్లు ,5సిక్సర్లతో 123 పరుగులు చేశారు. ఇంగ్లండ్ బౌలర్లు దారుణంగా విఫలమయ్యారు. శామ్ కరణ్ ఒక్కడే వికెట్ సాధించాడు. క్రిస్ వోక్స్, మార్క్‌వుడ్ ధారాళంగా పరుగులు సమర్పించుకున్నారు. అంతకుముందు టాస్‌గెలిచిన న్యూజిలాండ్ ఫీల్డింగ్ ఎంచుకుంది. దీంతో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ నిర్ణీత 50ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 282 పరుగులు చేసింది. జో రూట్ పరిణితి చెందిన ఇన్నింగ్స్ ఆడాడు. 86 బాల్స్‌లో 4ఫోర్లు, ఒక సిక్సర్‌తో 77 పరుగులు చేశాడు. అయితే మిగతావాళ్లంతా నిలకడగా ఆడలేకపోయారు. న్యూజిలాండ్ బౌలర్లు సమిష్టిగా రాణించారు. మ్యాట్ హెన్రీ 3వికెట్లు, మిచెల్ శాంట్నర్ 2వికెట్లతో ఇంగ్లండ్ పరుగులు ప్రవాహాన్ని అడ్డుకున్నాడు.

# ఆసియా క్రీడల్లో అదరగొట్టిన భారత్ ఆర్చర్లు

### స్వర్ణ పతకం సాధించిన మహిళలు, పురుషుల జట్లు

### స్క్వాష్ మిక్స్‌డ్ డబుల్స్‌లో దీపిక పల్లికట్ జంటకు పసిడి

### పురుషుల సింగిల్స్‌లో సౌరభ్ ఘోషల్‌కు రజతం

**హాంగ్‌జౌ:** ఆసియా క్రీడలోన్ల భారత అర్చర్లు అదరగొడుతున్నారు. గురువారం ఉదయం జరిగిన మహిళల కాంపౌండ్ అర్చరీ టీం విభాగంలో భారత అర్చర్లు జ్యోతి వెన్నం, అదితి స్వామి, పర్నీత్ కౌర్ బృందం స్వర్ణ పతకం గెలుచుకోగా.. ఇదే విభాగానికి చెందిన పురుషుల టీమ్ కూడా పసిడి పతకం సాధించింది. ప్రవీణ్ బజాస్ ,అభిషేక్ వర్మ ప్రథమేస్ సమాధాన్, జావ్‌కర్ బృందం దక్షిణ కొరియా జట్టుని 235-230 తేడాతో ఓడించడంతో భారత్ ఖాతాలో 21స్వర్ణ పతకం చేరింది. అంతకుముందు జరిగిన సెమీస్‌లో భారత బృందం చైనీస్ తైపీ జట్టుపై 234-224 తేడాతో గెలుపొంది ఫైనల్‌కు చేరింది. సీనియర్ స్క్వాష్ ప్లేయర్ సైరబ్ ఘోషల్ పురుషుల సింగిల్స్‌లో రజత పతకం సాధించాడు. 37ఏళ్ల సౌరబ్ ,తర్వాత పట్టుతప్పి వరుసగా మూడు గేముల్లో ఓటమిపాలై రజతంతో సరిపెట్టుకున్నాడు. స్క్వాష్ మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్స్‌లో హరిందర్‌పాల్,దీపిక పల్లికల్ జంట మలేషియాపై 11-10, 11-10, తేడాతో గెలిచి పసిడి పతకాన్ని అందుకుంది.

**రెజ్లింగ్‌లో వరో కాంస్యం..**

రెజ్లింగ్‌లో భారత్ మరోకాంస్య పతకం చేరింది. మహిళల 53కిలోల విభాగంలో 19 ఏళ్ల అంతిమ్ పాంగల్



సంచలన విజయం సాధించింది. ఒలింపిక్ మెడలిస్ట్ అయిన బ్యాట్ -ఓచిర్ బోలోర్టుయా (మంగోలియా )ను 3-1 తేడాతో ఉడిచింది. ఈ ఆసియా క్రీడలోన్ల మహిళల రెజ్లింగ్‌లో భారత్‌కి ఇదే తొలిపతకం కావడం విశేషం. మరో కాంస్య పతక పోరులో భారత్‌కు నిరాశే ఎదురైంది. మహిళల 50కేజీల విభాగంలో పుజా గెహ్లాట్ 2-9 తేడాతో అక్టెంగే కెయునిమ్జేవా (ఉబ్జెకిస్తాన్ )చేతిలో ఓటమిపాలైంది. పురుషుల రెజ్లింగ్ కాంస్య పతక పోరులో నవీన్ కూడా పరాజయం పాలయ్యాడు. గ్రీకో రోమన్ (జీఆర్ 130 కేజీలు) విభాగంలో కిమ్ మిన్‌సోక్ (దక్షిణకొరియా )చేతిలో 1-5 తేడాతో ఓటమి చవిచూశాడు.

**సెమీస్‌లో భారత్,పాక్**

భారత మహిళల హాకీ జట్టు సెమీస్‌లో చైనా చేతిలో ఓటమి పాలైంది. భారత్ 0-4 తేడాతో ఘోర పరాజం చవిచూసింది. ఇక మనజట్టు అక్టోబర్ 7న జరిగే కాంస్య పతక పోరులో జపాన్ లేదా దక్షిణ కొరియాతో తలపడనుంది. మరోవైపు పురుషుల కబడ్డీ జట్టు జైత్రయాత్ర కొనసాగుతుంది. గ్రూప్‌దశలోని నాలుగు మ్యాచ్‌లలో విజయం సాధించి సెమీస్‌కు దూసుకెళ్ళింది. జపాన్‌తో జరిగిన చివరి మ్యాచ్‌లో భారత్ 56-30 తేడాతో విజయం సాధించింది. శుక్రవారం సెమీఫైనల్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో తలపడనుంది.

# ప్రపంచకప్ వన్డే మ్యాచ్‌లకు పటిష్ట భద్రత : సిపి డిఎస్ చౌహాన్



ఉప్పల్ స్టేడియంలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న సిపి డిఎస్ చౌహాన్, ఇతర అధికారులు

**హైదరాబాద్ (ఉప్పల్), అక్టోబరు 5 ప్రభాతవార్త:** ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరిగే ఐసిసి ప్రపంచకప్ -2023 క్రికెట్ మ్యాచ్‌లకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు రాచకొండ సిపి డిఎస్ చౌహాన్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఉప్పల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపి చౌహాన్ మాట్లాడుతూ ఉప్పల్ స్టేడియంలో ఈనెల6వ తేది నుంచి పదో తేది వరకు క్రికెట్ క్రీడలు జరుగుతున్నాయని, స్టేడియంలో సుమారు 39వేల కెపాసిటి ఉందని తెలిపారు. అందుకు అనుగుణంగా 1200 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మ్యాచ్‌లు సజావుగా జరిగేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని, ప్రేక్షకుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. స్థానిక పోలీసులతోపాటు, ట్రాఫిక్, టిఎస్ఎస్‌పి, ఎఆర్ ఫోర్స్, ఎస్‌ఓటి, సిసిఎస్, షీటీమ్, మౌంటెండ్ పోలీసులు బందోబస్తులో ఉంటారని తెలిపారు. వీరితో పాటు ఫైర్‌సేఫ్టీ, ఇతర అధికారులు కూడా ఉంటారని తెలిపారు. స్టేడియం చుట్టూ ప్రక్కల వాహన తనిఖీ కేంద్రాలు ఉంటాయని, పార్కింగ్ స్థలాల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కమాండ్ కంట్రోల్ నుంచి నిఘా ఉంటుందని, స్టేడియంలో ప్రతి ఒక్కరిని గమనిస్తామని తెలిపారు.బిడి టీమ్‌ల సహాయంతో గస్తీ ఉంటుందని, తణక్షమే స్పందించేందుకు కమ్యూనికేషన్ సదుపాయం ఉందన్నారు. స్టేడియం ఎంట్రీ పాయింట్‌ల వద్ద ప్రత్యేకంగా తనిఖీలు చేస్తామని, అసాంఘిక శక్తుల కదలికలు గమనిస్తామని తెలిపారు.ఈవ్ టీజింగ్‌కు పాల్పడే వారిపై నిఘా ఉంచుతామని, మధ్యాహ్నం 12 గంటల నుంచే ప్రేక్షకులకు స్టేడియంలోకి అనుమతిస్తామని తెలిపారు. క్రికెట్ స్టేడియంలోకి ల్యాప్‌టాప్‌లు, బ్యానర్లు, వాటర్ బాటిల్స్, కెమెరాలు, సిగరేట్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు,అగ్గిపెట్టెలు, లైటర్లు, పదునైన వస్తువులు, ప్లాస్టిక్ వస్తువులు, బైనాక్యులర్లు, నాణేలు, పెన్నులు, బ్యాటరీలు, హెల్మెట్లు పరిమళ ద్రవ్యాలు, తినుబండరాలు అనుమతి లేదని తెలిపారు. సెల్‌ఫోన్‌లు మాత్రమే అనుమతి ఇస్తామని, ప్రేక్షకులు పోలీసుల సూచనలు పాటించాలని కోరారు. స్టేడియంలో ఉచితంగా మంచినీరు అందిస్తారని, తినుబండరాలు అధిక రేట్లకు విక్రయించకుండా నిఘా పెట్టినట్లు తెలిపారు. విక్రయదారులు కూడా ఎక్కడపడితే అక్కడ తిరుగకుండా తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉప్పల్ క్రికెట్ స్టేడియంలో మ్యాచ్ జరిగే రోజుల్లో భారీ వాహనాలను దారి వాహనాలను దారి మళ్లిస్తామని సిపి చౌహాన్ తెలిపారు. మ్యాచ్ జరిగే రోజుల్లో సాయంత్రం ఆరు గంటల నుంచి రాత్రి వరకు భారీ వాహానాలను దారి మళ్లిస్తామని తెలిపారు. ఉప్పల్‌కు వచ్చే అన్ని రహదారుల ప్రయాణికులు ఈనెల 6 నుంచి పదో తేది వరకు పోలీసులు సూచనలు పాటించాలని కోరారు.

# న్యూజైసా టెక్నాలజీస్ లిస్టింగ్ ర్యాలీ

**ముంబై, అక్టోబరు 5:** న్యూజైసా టెక్నాలజీస్ ఐపిఒ గురువారం మార్కెట్లో అడుగు పెట్టింది. ఇష్యూ ధర కంటే 51శాతం అధిక ప్రీమియం రేటు రూ.71 వద్ద లిస్టింగ్ జరిగింది. కంపెనీ ఐపిఒ కోసం షేర్ ప్రైస్ బ్యాండ్ రూ.44-47గా నిర్ణయించిన సంగతి విదితమే. కంపెనీ ఐపిఒ కోసం లాట్ పరిమాణం 3వేలు ఈక్విటీ షేర్లను విక్రయించింది. రిటైల్ ఇన్వెస్టర్ల కోసం కంపెనీ ఐపిఒను సెప్టెంబరు 25 నుంచి సెప్టెంబరు 27 వరకు గతంలో తెరచి ఉంచింది. విశేష్ హండా, ముకుంద్ రాఘవేంద్ర కంపెనీకి ప్రమోటర్లుగా ఉన్నారు. సెప్టెంబరు 16, 2023 నాటికి ప్రమోటర్లు సమిష్టిగా 1,78,56,000 ఈక్విటీ షేర్లను కలిగి ఉన్నారు. ఇది కంపెనీ పోస్ట్-ఇష్యూ సబ్‌స్క్రైబ్డ్, బ్రాండింగ్ వంటి వ్యాపార అవసరాలతో పాటు కార్పొరేట్ ఖర్చులు, వర్కింగ్ కేపిటల్ అవసరాల కోసం



వినియోగించాలని నిర్ణయించింది. 2020లో ప్రారంభించబడిన కంపెనీ రిఫర్బిష్డ్ ఎలక్ట్రానిక్ పరికరాల విక్రయ వ్యాపారాన్ని నిర్వహిస్తోంది. ఈ కంపెనీ ల్యాప్‌టాప్‌లు, డెస్క్‌టాప్‌లు, పెరిఫెరల్స్ వంటి ఉపయోగించిన గాడ్జెట్‌లను సేకరించి, వాటిని పునరుద్ధరించి, తుది వినియోగ కస్టమర్ల వ్యాపారాలు లేదా రిటైల్‌కు నేరుగా విక్రయిస్తుంది. ఐటి ఉత్పత్తుల ప్రత్యక్ష విక్రయాలలో నిమగ్నమై ఉంది. న్యూజైసా టెక్నాలజీస్ ఇ-కామర్స్, ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా విద్యార్థులు, గృహ వినియోగదారులు, ఎస్ఎంఇలు, పని చేసే నిపుణులతో కూడిన పాన్ ఇండియా కస్టమర్ బేస్‌ను కలిగి ఉంది.

# తొమ్మిదేళ్ల గరిష్టానికి సేవల రంగం వృద్ధి

**న్యూఢిల్లీ, అక్టోబరు 5:** ఈ యేడాది సెప్టెంబర్‌లో భారత సేవల రంగ కార్యకలాపాలు పుంజుకున్నాయి. కొత్త వ్యాపారంలో సానుకూల డిమాండ్, ఉత్పత్తి కారణంగా సేవల రంగ వృద్ధి గత నెలలో





61 పాయింట్లతో తొమ్మిదేళ్ల గరిష్టానికి చేరాయి. గురువారం విడుదలైన గణాంకాల ప్రకారం, అంతకుముందు ఆగస్టులో ఎస్అండ్‌పి గ్లోబల్ ఇండియా సర్వీసెస్ పిఎంఐ సూచి 60.1 పాయింట్లుగా ఉన్న విషయం విదితమే. గతేడాది సెప్టెంబర్‌లో సేవల పిఎంఐ 56.7 పాయింట్లు నమోదైంది. ద్రవ్యోల్బణ ఒత్తిడి పెరిగినప్పటికీ, సేవల రంగంలో కార్యకలాపాలు మెరుగ్గా కొనసాగుతున్నాయి. డిమాండ్ బలంగా కొనసాగడం, కొత్త వ్యాపారం 13 యేళ్లలోనే అత్యంత మెరుగ్గా ఉండడంతో భారత సేవా రంగం పెరిగింది. దేశీయంగానే కాకుండా విదేశీ డిమాండ్ సానుకూలంగా ఉందని ఎస్అండ్‌పి గ్లోబల్ ఎకనమిక్స్ అసోసియేట్ డైరెక్టర్ పొలియానా డి లిమా అన్నారు. రానున్న సంవత్సరాల్లో సేవా రంగ వ్యాపారం ఆశాజనకంగా ఉంది. వ్యాపారం మెరుగుపడడం ద్వారా ఉద్యోగాల కల్పన నిలకడగా ఉంటుందని డి లిమా పేర్కొన్నారు.

# ఏఐ ఎతిహాడ్ పేమెంట్స్‌తో ఎన్‌పిసిఐ డీల్!

**న్యూఢిల్లీ, అక్టోబరు 5:** నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ (ఎన్‌పిసిఐ) అనుబంధ సంస్థ అయిన ఎన్‌పిసిఐఇంటర్నేషనల్ పేమెంట్స్, ఏఐఎతిహాడ్ పేమెంట్స్ తో ఒప్పందం చేసుకోనుంది. కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ ఆధ్వర్యంలోని బృందం ఈ నెల 5,6 తేదీల్లో అబుదాబిలో పర్యటించనుంది. ఈ సందర్భంగా ఈ ఒప్పందంపై ఇరువైపులా సంతకాలు చేయనున్నారు. ఈ ఒప్పందంతో సీమాంతర చెల్లింపులకు వీలు కలుగనుంది. పెట్టుబడులకు సంబంధించిన భారత్- యుఎఇ 11వ అత్యున్నత స్థాయి టాస్క్‌ఫోర్స్ సమావేశానికి మంత్రి పీయూష్ గోయల్ సహాధ్యక్షత వహించనున్నారు. అబుదాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ ఎండి షేక్ హమీద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ కూడా సహాధ్యక్షత వహిస్తారు. ముబ దాలా ఎండి, సిఇఒ ఖల్డూన్ అల్ ముబారక్‌తో మంత్రి గోయల్ ద్వైపాక్షిక చర్చలు నిర్వహించనున్నారు. యుఎఇ ఇండియా బిజినెస్ కౌన్సిల్, ఇరు దేశాలకు చెందిన వ్యాపార వేత్తల తోనూ సమావేశం కానున్నారు. ఇరు దేశాల్లో మరో దేశం పెట్టుబడులకు సంబంధించి ఎదురయ్యే సవాళ్లు, ఇతర అంశాలపై రెండు దేశాలు చర్చించనున్నట్లు కేంద్ర వాణిజ్య శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. ఇప్పటి వరకు జాయింట్ టాస్క్‌ఫోర్స్ రూపంలో సాధించిన మంత్రి పీయూష్ గోయల్ ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపింది. ద్వైపాక్షిక వాణిజ్యం ప్రోత్సాహానికి వీలుగా రెండు దేశాల మధ్య 2013లో జాయింట్ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు కావడం విశేషం.





# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు


**ముంబై, అక్టోబరు 5:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుస నష్టాలకు బ్రేక్ పడింది. గురువారం లాభాల్లో ముగిసాయి. సెన్సెక్స్ చివరికి 406 పాయింట్లు పుంజుకొని 65,632 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 108 పాయింట్లు పెరిగి 19,544 పాయింట్ల వద్ద నిలిచింది. రెండు రోజుల నష్టాల పరంపరను అధిగమించిన నిఫ్టీ 19,550పైన స్థిరపడింది. ఆటో, బ్యాంకు, ఐటి కేపిటల్ గూడ్స్ లాభపడగా, ఫార్మా, పవర్, పిఎస్‌యు బ్యాంకింగ్ షేర్లలో అమ్మకాలు కనిపించాయి. నిఫ్టీలో బజాజ్ ఆటో, లార్సెన్ అండ్ టూబ్రో, టైటాన్ కంపెనీ, మహీంద్రా అండ్ మహీంద్రా, టిసిఎస్ వంటి షేర్లు లాప్ గెయినర్స్‌గా నిలిచాయి. పవర్ గ్రిడ్ కార్పొరేషన్, హిండాల్కో, సిప్లా,



ఎన్‌టిపిసి, నెస్లే ఇండియా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. బిఎస్‌ఇ మిడ్‌క్యాప్ ఇండెక్స్ ఫ్లాట్‌గా ముగియడంతో, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.6శాతం పెరిగింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.25 వద్ద నిలిచింది.

# ఎల్ఐసికి రూ.84 కోట్ల పెనాల్టీ

**న్యూఢిల్లీ, అక్టోబరు 5:** ఎల్ఐసి లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఇండియా ద్వారా కోట్లాది మంది బీమా పాలసీలను పొందుతుంటారు. ప్రజల కోసం ఈ ఎల్ఐసి కంపెనీ రకరకాల పాలసీలను రూపొందిస్తోంది. ఈ నేపథ్యంలో ఆదాయపు పన్ను శాఖ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసి)కి షాకిచ్చింది. పన్నుకు సంబంధించిన నోటీసులు జారీచేసింది. ఇది మూడు అసెస్‌మెంట్ సంవత్సరాలలో లైఫ్ ఇనూరెన్స్ కార్పొరేషన్ చెల్లించని పన్ను మొత్తం గత వారం ఐటి నోటీసు అమల్లోకి వచ్చింది. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ ఎల్ఐసి కోర్టును ఆశ్రయించాలని నిర్ణయించింది. ఎల్ఐసి రెగ్యులేటరీ ఫైలింగ్‌లో ఈ విషయాన్ని వెల్లడించింది. 2012-13, 2018-19, అలాగే 2019-20 అసెస్‌మెంట్ సంవత్సరాలలో పన్ను చెల్లించనందుకు లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఇండియా (ఎల్ఐసి)కి జరిమానా విధించబడింది. 2012-13 అసెస్‌మెంట్ సంవత్సరానికి, అంటే 2011-12 ఆర్థిక సంవత్సరంలో రూ.12.61 కోట్ల జరిమానా విధించారు.



2018-19 అసెస్‌మెంట్ సంవత్సరానికి రూ.3382 కోట్లు, 2019-20 ఆర్థిక సంవత్సరానికి రూ.37.58 కోట్ల జరిమానా విధించబడింది. ఐటి చట్టం 1961లోని సెక్షన్ 271(1)(సి), 270 ఏ నిబంధనలను ఎల్ఐసి ఉల్లంఘించిందని, జరిమానా విధించినట్లు సెప్టెంబరు 29న దాఖలు చేసిన నోటీసులో ఆదాయపు పన్ను శాఖ పేర్కొంది.

# లండన్ ఆధారిత రెస్టారెంట్ చైన్‌తో రిలయన్స్ జత

**ముంబై, అక్టోబరు 5:** దేశంలో ఈస్తటిక్ కేఫ్‌లు, స్వదేశీ కాఫీ చెయిన్‌లకు డిమాండ్ పెరుగుతున్న వేళ, రిలయన్స్ (బ్రాండ్స్) ఇప్పుడు భారతదేశానికి లండన్ ఆధారిత రెస్టారెంట్ చైన్‌తో జతకట్టింది. 'మోస్ట్ ఇన్స్టాగ్రామబుల్ కేఫ్స్' తీసుకొచ్చేందుకు భారీ కసరత్తును మొదలు పెట్టింది. రిలయన్స్ బ్రాండ్ లండన్‌కు చెందిన ఇఎల్‌అండ్ఎన్ కేఫ్ చైన్‌ను ఇండియాలో ప్రారంభించాలని నిర్ణయించినట్లు ఈ యేడాది జరిగిన త్రైమాసిక సమావేశంలో వెల్లడించింది. ఇఎల్‌అండ్ఎన్ కేఫ్స్ యునైటెడ్ కింగ్‌డమ్‌లో ఉన్న ప్రత్యేకమైన ఆహార పానీయాల రిటైల్ బ్రాండ్ ఇప్పటికే ఇది ప్రపంచవ్యాప్తంగా ఫ్రాన్స్, ఇటలీ, లండన్, సౌదీ అరేబియా, ఖతార్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వంటి దేశాల్లో తన మార్కెట్‌ను విస్తరించింది. ప్రపంచవ్యాప్తంగా 27కిపైగా సంస్థలను కలిగి ఉంది. ఇఎల్‌అండ్ఎన్ ఫ్రెంచ్, అరేబియన్-నేపథ్య ఇంటీరియర్స్, యూత్-సెంట్రిక్ వాతావరణంతో అత్యంత సుందరమైన, సౌందర్య కేఫ్‌లను కలిగి ఉన్న బ్రాండ్‌గా గుర్తింపును కలిగి ఉంది. దీనికి ముందు రిలయన్స్ రిటైల్ ప్రముఖ యుకే శాండ్‌విచ్‌అండ్ కాఫీ చైన్ ప్రెట్ ఎ మాంగర్‌తో జతకట్టింది. దేశంలో తొలి అవుట్‌లెట్‌ను ముంబైలో ప్రారంభించింది. అంబానీల కొత్త కాఫీ చెయిన్ టాటా గ్రూప్‌కు చెందిన స్టార్‌బక్స్‌కు గట్టి పోటీనిస్తుంది. 2024 తొలి నెలల్లో ముఖేష్ అంబానీ దేశంలో మొదటి ఇఎల్‌అండ్ఎన్ కేఫ్ ప్రారంభం కావొచ్చని తెలుస్తోంది.





# వాణిజ్యం

## జిందాల్ చేతికి ఎంజి మోటార్స్

**ముంబై, అక్టోబరు 5:** దేశీయ కంపెనీలు ప్రస్తుతం ఆటో రంగంలో సంచలనాలకు తెరతీస్తున్నాయి. ప్రపంచ స్థాయి కంపెనీలను చేజిక్కించుకుంటూ ముందుకు సాగుతున్నాయి. తాజాగా జెఎస్ డబ్ల్యూ గ్రూప్ చైర్మన్ సజ్జన్ జిందాల్, షాంఘైకి చెందిన సేక్ మోటార్ కార్ప్ మధ్య నెలల తరబడి చర్చలు ముగిశాయి. ఈ క్రమంలో ఎండి మోటార్ ఇండియాను నడిపేందుకు ఒక మహా కూటమి కోసం నిబంధనలను ఖరారు చేసుకున్నాయి. దీపావళి నాటికి దీనిపై అధికారికంగా కంపెనీ వర్గాలు ప్రకటన చేసే అవకాశం ఉంది. కాగా ఈ డీల్ కారణంగా ఎంజి మోటార్ ఇండియా విలువ ఒక బిలియన్ డాలర్లకు చేరుకోవచ్చని తెలుస్తోంది. కొత్తగా ఏర్పడిన కూటమి జనవరి 2024 నాటికి ఎలక్ట్రిక్ కార్లను విడుదల చేస్తుంది. ఈ ఒప్పందం అనేక దశల్లో అమలు చేయబడుతుందని, దీని ముగింపులో ఎంజి మోటార్ చైనా కంపెనీగా నిలిచిపోతుందని పేర్కొంది. మొదటిదశలో జిందాల్ కంపెనీ 32-35శాతం వాటాలను కలిగి ఉండనుంది. అలాగే మెజారిటీ 51 శాతం వాటాలను సేక్ హోల్డ్ చేస్తుంది. మిగిలిన వాటాలను భారతీయ ఆర్థిక సంస్థ కలిగి ఉండనుందని తెలిసింది. ఇదే క్రమంలో ఎంజి భారతీయ డీలర్లు, స్థానిక ఉద్యోగులు 6-7శాతం కలిగి ఉండనున్నారు. దీనికి అనుగుణంగా ఎంజి మోటార్ ఇండియా తన ఐపిఒను ఆఫర్ ఫర్ సేల్ రూపంలో ప్రారంభించనుంది. దీనిలో సేక్ తన స్టాక్‌ను విక్రయించి చైనా యాజమాన్యాన్ని 38-40శాతానికి తగ్గించింది.

## డీజిల్‌పై రూ.20 పెంచిన షెల్

**న్యూఢిల్లీ, అక్టోబరు 5:** షెల్ ఇండియా డీజిల్ ధరలను కేవలం వారు వ్యవధిలో లీటరుకు రూ.20 పెంచింది. అయితే ఆధిపత్య ప్రభుత్వ రంగ ఇంధన రిటైలర్లు వరుసగా 18వ నెలలో రేట్లను ఫ్రీజ్ చేశారు. అంతర్జాతీయ చమురు ధరలు బ్యారెల్‌కు యుఎస్‌డి 90కి చేరుకోవడంతో, ప్రపంచంలో రెండో అతిపెద్ద చమురు, గ్యాస్‌కంపెనీ యొక్క భారతదేశ యూనిట్ గత వారం ఇంధన ధరలను లీటరుకు రూ.4 చొప్పున ప్రతిరోజూ పెంచడం ప్రారంభించిందని కంపెనీ డీలర్లు, పరిశ్రమ వర్గాలు తెలిపాయి. ఫలితంగా షెల్ ఇండియా, దీని 346 పెట్రోల్ పంపులు ఎక్కువగా దక్షిణ మరియు పశ్చిమ రాష్ట్రాల్లో మాత్రమే ఉన్నాయి. ప్రస్తుతం ముంబైలో లీటరు డీజిల్‌ను రూ.130, చెన్నైలో రూ.129గా విక్రయిస్తోంది. షెల్ బంకుల్లో పెట్రోల్ లీటరు రూ.117-118గా ఉంది. అదేవిధంగా ముంబైలోని ప్రభుత్వ రంగ కంపెనీ పెట్రోల్ పంపులలో లీటరు పెట్రోల్ ధర రూ.106.31, చెన్నైలో రూ.102.63లుగా ఉంది. పిఎస్‌యూ పంపుల్లో డీజిల్ ధర ముంబైలో రూ.94.27గా ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.